ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
బుధవారం 16, అక్టోబర్ 2024 16 పేజీలు





10వ పేజీలో...

## దొరల పాలన పోయింది.. ప్రజాపాలనలో ఉన్నాం

రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి




2వ పేజీలో...

## సీఎంఆర్ ధాన్యం దోపిడీలో పెద్ద తలకాయలదే..
# కీలకపాత్ర

రూ.3లక్షల క్వింటాళ్ల సిఎంఆర్‌ధాన్యాన్ని దోపిడీ చేసిన సంఘటనలో ఉన్నతాధికారులదే కీలకపాత్రగా తెలుస్తోంది. పేదలకు పంపిణీ చేయాల్సిన సిఎంఆర్ బియ్యాన్ని బహిరంగ మార్కెట్‌లో విక్రయించి వంద కోట్లు దండుకున్నప్పటికీ ఉన్నతాధికారులు ఆ మిల్లులపై నిఘాపెట్టి కనీస చర్యలు తీసుకోకపోవడం పట్ల సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. జిల్లా చరిత్రలోనే ఇంత భారీ కుంభ కోణం ఎప్పుడు మునుపెన్నడు జరగలేదు. మిల్లర్లు మిల్లు పట్టిన బియ్యాన్ని పౌరసరఫరాల శాఖకు, ఎఫ్‌సిఐకి అందజేయాలి. ఆ బియ్యాన్ని రేషన్ దుకాణాల ద్వారా ప్రభుత్వం పేదలకు పంపిణీ చేస్తుంది. పేదలకు చేరవల్సిన బియ్యాన్ని మిల్లర్లు, బహిరంగంగానే అమ్ముకొని ఆ మొత్తాలను తమ జేబులు నింపుకోవడం వెనుక కొందరు రాజకీయ నేతల ప్రమేయం ఉన్నట్లు తెలుస్తోంది.

ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త:

### జిల్లాలో అప్రతిష్ట పాలైన పౌరసరఫరాలశాఖ
### ధాన్యం బుక్కిన మిల్లర్లతో చెట్టపట్టాల్

### సిఎంఆర్ కుంభకోణంలో జెసి, డిఎం సివిల్ సప్లయ్‌లపై చర్యలు..?



సిఎంఆర్ ధాన్యం కుంభకోణంలో ఖమ్మం జాయింట్ కలెక్టర్ ఎన్. మధుసూదన్‌నాయక్‌ను ప్రభుత్వం సెలవుపై పంపడంతోపాటు, డీఎం సివిల్ సప్లయ్ శ్రీలతను సస్పెండ్ చేయనున్నట్లు సమాచారం.



2లో..

ప్రధానంగా 2.5లక్షల క్వింటాళ్ల ధాన్యాన్ని అమ్ముకున్న కొణిజర్ల మండలంలోని లాలాపురంకు చెందిన ఎస్ఏఆర్ యజమాని రాజకీయ నాయకులతో అంటగాకుతూ తిరిగేవాడు. అధికారంలో ఏ పార్టీ ఉంటే వాళ్ల ఫ్లెక్సీల కట్టడంతో పాటు తనకు నేతలతో సంబంధం ఉందని బహిరంగంగానే చెప్పుకొనేది. అంతే కాకుండా ఉత్తమ పారిశ్రామిక వేత్త, ప్రముఖ పారిశ్రామిక వేత్తల పేరుతో ఆవార్డును ఇప్పించుకొని వాటి మాటున సిఎంఆర్ ధాన్యాన్ని విక్రయించుకోవడం పట్ల రాజకీయ నాయకుల్లో సైతం ఈ కుంభకోణం



2వ పేజీలో...

## ఖమ్మం నగరాన్ని ఆదర్శవంతంగా..
# తీర్చిదిద్దాలి

మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

నిపుణుల కమిటీ సూచనల ప్రకారం రిటైనింగ్ వాల్ డిజైన్

పేదలకు పునరావాసం కల్పించిన తర్వాత ఆక్రమణల తొలగింపు

ఖమ్మం సారథీనగర్‌లో పర్యటించి స్టార్మ్‌వాటర్ డ్రైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల

ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త:

రాష్ట్రంలోని ఇతర నగరాలకు పట్టణాలకు మన ఖమ్మం నగరం ఆదర్శంగా ఉండే విధంగా తీర్చిదిద్దాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళిశాఖా మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. మంగళవారం మంత్రి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని

## తరలిపోతున్న..
# సన్నబియ్యం

బహిరంగ మార్కెట్‌లో అమ్మేస్తున్న వైనం

ఎంఎల్‌సీ గోడౌన్ నుంచి బ్లాక్ మార్కెట్‌కు సన్నబియ్యం

హమాలీల ద్వారా దందా నడుపుతున్న గోడౌన్ ఇంచార్జి

చూసీచూడనట్లుగా వ్యవహరిస్తున్న ఉన్నతాధికారి

అడ్డూఅదుపు లేకుండా రెచ్చిపోతున్న అధికారి

కొత్తగూడెం, ప్రభాతవార్త

"ప్రభుత్వ వసతి గృహాలు, ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీలకు ప్రభుత్వం సన్నబియ్యం సరఫరా చేస్తోంది. అయితే గోడౌన్లకు వచ్చిన బియ్యం మొత్తం స్టాక్‌ను ఆ గోడౌన్ పరిధిలో ఉన్న హాస్టళ్లకు, రేషన్ షాపుల పరిధిలోని పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలకు పంపిస్తుంటారు. అయితే ప్రభుత్వం నుంచి వచ్చిన సన్నబియ్యం విద్యార్థులకు అందకుండానే వారి నోటికాడ కూడును లాక్కొని ఓ అధికారి దందా నడుపుతున్నారు. వచ్చిన బియ్యంలో తన చేతివాటం ప్రదర్శిస్తున్నారు.



6వ పేజీలో...

# సిఎంఆర్ ధాన్యం దోపిడిలో పెద్దతలకాయలదే కీలకపాత్ర

(మొదటి పేజీ తరువాయి..)

ఆశ్చర్యానికి గురిచేస్తుంది. రాష్ట్రంలోనే ఇంత పెద్ద మొత్తంలో సిఎంఆర్ ధాన్యాన్ని పేదలకు అందాల్సి ఉండగా ధాన్యాన్ని బుక్కి తమ జెబుల్లో నింపుకున్న సంఘటన మరెక్కడ జరగలేదు.

**- ఉన్నతాధికారులదే ప్రధాన పాత్ర -**

సిఎంఆర్ ధాన్యం దోపిడి సంఘటనలో ఉన్నతాధికారుల హస్తం ఉన్నట్లు తెలుస్తోంది. 2023 రబీ సీజన్‌లో జిల్లాలో ఎస్ఏఆర్ రైస్ మిల్లు రూ. 41కోట్ల ధాన్యం బకాయి ఉండగా, ఖరీఫ్‌లో సైతం అదే మిల్లుకు మరో తిరిగి మళ్ళీ రూ. 40కోట్ల ధాన్యాన్ని ఇవ్వడం వెనకాల ప్రధాన అధికారుల పాత్ర ఉన్నట్లు తెలుస్తోంది. ప్రధానంగా ధాన్యాన్ని జిల్లా సివిల్ సప్లయి అధికారి ఆ మిల్లుల సామర్థ్యాన్ని బట్టి పారదర్శకంగా కేటాయిస్తారు. కానీ ఎస్ఏఆర్ రైస్ మిల్లుకు కేటాయింపుల స్థాయికి మించి 2.5శాతం అధికంగా ఇచ్చారు. దీంతో ఉన్నతాధికారుల పాత్ర ఏమేరకు ఉందో అర్థం అవుతుంది. 2003 రబీ బియ్యం రికవరి సమయంలో ఖరీఫ్ ధాన్యం కేటాయింపు సమయంలో డిఎస్‌వో డిఎంగా ఒకే అధికారి పనిచేశారు. ఆ సమయంలోనే అక్రమార్కులకు పాల్పడ్డ మిల్లర్లు ఆ అధికారి కనుసైగలతో ఈ అక్రమాలకు పాల్పడ్డట్లు తెలుస్తోంది. 2023 రబీలో తీసుకున్న ధాన్యాన్ని సరిఫడా బియ్యం ఇవ్వకుండా ఉన్న మిల్లులకే తిరిగి మళ్లీ కేటాయింపులు చేయడమనేది జరగకూడదు. అలా చేయడంతో అధికారుల పాత్ర ఏ మేరకు ఉందో అర్థమవుతోంది. జిల్లాలోని ఎస్ఏఆర్ మిల్లుతో పాటు ఖమ్మం రూరల్ మండలంలోని మంగళగూడెం వద్ద ఉన్న శ్రీ సత్యనారాయణ రైస్ మిల్, నేలకొండపల్లి మండలంలోని రాయగూడెం గ్రామంలో గల రైస్ మిల్లుతో పాటు మరికొన్ని మిల్లులకు రబీలో ఇచ్చిన ధాన్యానికి సరిఫడా బియ్యం ఇవ్వకపోయినప్పటికి కేటాయింపులు చేశారు. ఈ వంద కోట్ల కుంభకోణంలో కీలకపాత్ర పోషించిన ఒకరిద్దరు ఉన్నతాధికారులకు భారీ స్థాయిలో ముడుపులు అందినట్లు తెలుస్తోంది. జిల్లాలో సివిల్ సప్లయి శాఖకు ప్రత్యేకమైన నెట్‌వర్క్ ఉంది. మిల్లులకు ధాన్యం కేటాయించినప్పటి నుంచి మిల్లింగ్ అనంతరం బియ్యాన్ని గోడౌన్స్‌లో స్టాక్ పెట్టి వాటిని పర్యవేక్షించి తిరిగి ప్రభుత్వంకు అప్పగించే వరకు డిప్యూటీ తహశీల్దార్ స్థాయి అధికార హోదాలో అధికారులు ఉంటారు. అలాగే బియ్యం, ధాన్యం కూడా ఎప్పటికప్పుడు పర్యవేక్షించేందుకు క్రిందిస్థాయి ఉద్యోగులు కూడా ఉన్నారు. ఇంత మంది కళ్లు కప్పి వందకోట్ల ధాన్యాన్ని బహిరంగ మార్కెట్‌లో అమ్ముకోవటం చూస్తే అధికారుల చేతివాటం ఏ మేరకు ఉందో అర్థమవుతోంది. ఈ సంఘటన నుంచి బయట పడేందుకు ఉన్నతాధికారులు క్రింది స్థాయి ఉద్యోగులను బలిపశువులు చేసే ప్రయత్నాలు కూడా చేస్తున్నట్లు తెలుస్తోంది.

**- రెవెన్యూ రికవరి యాక్ట్ క్రింద రికవరి చేయాలి- బొమ్మ రాజేశ్వరరావు జిల్లా రైస్ మిల్ అధ్యక్షులు**

జిల్లా చరిత్రలో ఎన్నడు లేని విధంగా సిఎంఆర్ ధాన్యాన్ని బుక్కిన మిల్లర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని రెవెన్యూ రికవరి యాక్ట్ క్రింద వారి ఆస్తులను జప్తుచేయాలని రైస్ మిల్లర్ల సంఘం జిల్లా అధ్యక్షులు బొమ్మ రాజేశ్వరరావు డిమాండ్ చేశారు. అక్రమాలకు పాల్పడ్డ రైస్ మిల్లర్ల వ్యవహారాన్ని తన సంఘం గమనించి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి నప్పటికి వారు మిన్నకుండి పోయారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మిల్లర్ల సామర్థ్యాన్ని బట్టి ధాన్యాన్ని కేటాయింపులు చేయాలని అడ్డగోలుగా ఇష్టానుసారంగా కేటాయింపులు చేయరాదని తాము సివిల్ సప్లయి శాఖాధికారులకు లేఖలు ఇచ్చినట్లు ఆయన వివరించారు. ప్రభుత్వం ఈ ధాన్యాన్ని సేకరించి పేదలకు సబ్సిడి ద్వారా పంపిణీ చేస్తుందని అలాంటి ప్రభుత్వానికి అండగా ఉండాల్సింది పోయి అక్రమాలకు పాల్పడడం సరైంది కాదని దీనిపై ఉన్నత స్థాయి విచారణ జరిపి అధికారులపై, ఆయా మిల్లుల యజమానులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# సిఎంఆర్ కుంభకోణంలో జెసి, డిఎంలపై చర్యలు ?

(మొదటి పేజీ తరువాయి..)

అలాగే పౌర సరఫరాలశాఖకు చెందిన జిల్లా మేనేజర్ గంపా శ్రీలతపై సస్పెన్షన్ వేటు పడే అవకాశం ఉంది. మధుసూదన్ జాయింట్ కలెక్టర్‌గా ఉండి జిల్లాలో జరుగుతున్న సిఎంఆర్ ధాన్యం కుంభకోణాన్ని సకాలంలో స్పందించి అరికట్టలేకపోయారని ప్రభుత్వం సీరియస్‌గా ఉన్నట్లు తెలుస్తోంది. అలాగే రబీ ధాన్యం బకాయి ఉన్నప్పటికి అదే మిల్లులకు ధాన్యాన్ని కేటాయింపు చేసిన ప్రస్తుతం ఆశాఖకు డిఎంగా ఉన్న శ్రీలతను సస్పెన్షన్ వేటు వేయనున్నట్లు తెలిసింది. రెవెన్యూశాఖకు చెందిన శ్రీలత డిప్యూటేషన్‌పై 2023 జులై నెలలో సివిల్ సప్లయి శాఖలో డిఎంగా చేరారు.. అటు తర్వాత ఆ శాఖ జిల్లా సివిల్ సప్లయి అధికారి (డిఎస్‌వో) సెలవుపై వెళ్లడంతో ఆ పోస్టు కూడా ఈమె అదనపు బాధ్యతలు నిర్వహించారు. ఆ సమయంలోనే ధాన్యం కేటాయింపులో అక్రమాలు జరిగినట్లు తెలుస్తోంది.

# నమస్కారం బాగున్నారా...!! నేను మీ జిల్లా కలెక్టర్...!!

**ఇబ్బందులు ఏమైనా ఉన్నాయా**

**ఆటో డ్రైవర్లకు ఇన్సూరెన్స్ కల్పించేందుకు ప్రణాళిక రూపొందిస్తాం**

**సమస్యలు ఉంటే నేరుగా తనను కలెక్టరేట్‌లో వచ్చి కలవాలి**

**నగరంలోని ఫుట్‌వేర్‌షాప్, ఆటో స్టాండ్ వద్ద ఆగి వివరాలు, సమస్యలు అడిగి తెలుసుకున్న జిల్లా కలెక్టర్**

**ఖమ్మం, అక్టోబర్ 15, ప్రభాతవార్త:**

నమస్కారం బాగున్నారా, నేను మీ జిల్లా కలెక్టర్‌ని, ఎలా నడుస్తున్నది వ్యాపారం, ఇక్కడి నుండి ఎక్కడి వరకు ఆటో నడుపుతారంటూ జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ ఆటో డ్రైవర్లు, ఫుట్‌వేర్ యజమాని వద్దకు వెళ్లి వారితో మాట్లాడి వివరాలు సేకరించారు. ఖమ్మం బస్టాండ్‌కు ఆనుకొని, షాదీఖాన వెళ్లే రోడ్డులో ఉన్న ఫుట్‌వేర్ షాప్‌లోకి కలెక్టర్ మంగళవారం ఆకస్మికంగా వెళ్లి వ్యాపారం ఎలా నడుస్తున్నది, రోజువారి సంపాదన, కుటుంబపోషణ, పిల్లల చదువు నేపథ్యం మొదలగు వివరాలను షాప్ యజమాని సయ్యద్ బిలాల్ పాషాతో మాట్లాడి తెలుసుకున్నారు. వ్యాపార నిమిత్తం చెప్పుల



స్టాక్ ఎక్కడి నుండి తెస్తారు, దానికి పెట్టుబడి ఎలా వస్తుంది అనే వివరాలను అడిగి తెలుసుకున్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వ్యాపారాలు చేసే వారి కోసం ప్రవేశపెట్టిన పథకాల ద్వారా అలాగే ముద్ర పథకం ద్వారా తక్కువ వడ్డీతో పెట్టుబడి కోసం రుణాలు పొందవచ్చుని, దీనిని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. తర్వాత బస్టాండ్ సిగ్నల్ ప్రాంతం మూలమీద ఆగి ఉన్న ఆటోస్టాండ్ వద్దకు వెళ్లి ఆటోడ్రైవర్‌లతో మాట్లాడారు. ఆటోడ్రైవర్‌లు రోజుకు ఎంత సంపాదిస్తున్నారు. కుటుంబ పోషణకు సరిపోతున్నాయా ఆటో సొంతదా, కిరాయికి తెచ్చుకున్నారా వంటి వివరాలు తెలుసుకున్నారు.

జిల్లా కలెక్టర్‌గా మీరే మా వద్దకే వచ్చి మాకు ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడగడం చాలా సంతోషంగా ఉందని ఆటో డ్రైవర్లు తెలిపి, నగరంలోని 3వేల వరకు ఆటోలు ఉంటాయని, ఆటో కార్మికులకు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని, ఆటో అడ్డాలు పెంచాలని, వసతులు కల్పించాలని ఈ సందర్భంగా ఆటోడ్రైవర్ ప్రసాద్ జిల్లా కలెక్టర్‌ను కోరారు. మ్మం జిల్లాలో పనిచేసే మున్సిపల్ కార్మికులు, పంచాయితీ వర్కర్లకు ఇటీవల ఇన్సూరెన్స్ కల్పించామని, ఆటోడ్రైవర్‌లు ప్రతి సంవత్సరం ఆర్‌టిఓ దగ్గర రెన్యువల్ చేసే సమయంలో కొంత మొత్తం చెల్లించడానికి ముందుకు వస్తే ఆటోడ్రైవర్లకు కూడా ఇన్సూరెన్స్ కల్పించేందుకు ప్రణాళిక రూపొందిస్తామని, దీనిపై త్వరలో జిల్లా స్థాయి ఆటోల సంఘం అధ్యక్షులు కార్యదర్శులతో చర్చిస్తామని కలెక్టర్ తెలిపారు. ఆటో అడ్డాల దగ్గర త్రాగునీటి సౌకర్యం కల్పిస్తామని కలెక్టర్ అన్నారు. ఆటో డ్రైవర్ల పిల్లల చదువుల గురించి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆటో డ్రైవర్‌లు మా పిల్లలు ప్రభుత్వ పాఠశాలల్లో గురుకులాల్లో చదువుతున్నారని తెలుపగా, గురుకులాల్లో, ప్రభుత్వ బడులలో పిల్లలు ఎలా చదువుతున్నారు, టీచర్లు జవాబుదారీ తనంతో ఉన్నారా, పేరెంట్ టీచర్స్ మీటింగ్‌లకు హాజరవుతున్నారా వంటి వివరాలు కలెక్టర్ ఆరా తీశారు. పేరెంట్ టీచర్స్ మీటింగ్‌లకు రెగ్యులర్‌గా హాజరుకావాలని, ప్రభుత్వ బడులలో ఏదైనా లోపాలు ఉంటేనే వెంటనే తెలియజేయాలని వాటిని సవరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. పిల్లల చదువులపై శ్రద్ధ పెట్టాలని కలెక్టర్ సూచించారు. జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో వైద్యం ఎలా అందుతుంది, ఆటోడ్రైవర్లు వెళ్లినప్పుడు అవసరమైన మందులు ఇచ్చారా వంటి వివరాలను కలెక్టర్ తెలుసుకున్నారు. ఆటో డ్రైవర్‌లకు ఏదైనా ఇబ్బందులు ఉంటే తనను కలెక్టరేట్‌కు వచ్చి కలవాలని, సమస్యల పరిష్కారానికి వీలైనంతవరకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ హామీ ఇచ్చారు.

# ఖమ్మం నగరాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలి

(మొదటి పేజీ తరువాయి..)

46వ డివిజన్ సారధినగర్‌లో పర్యటించి టియుఎఫ్ఐడిసి నిధులు ఒక కోటి రూపాయల అంచనా వ్యయంతో చేపట్టిన స్మార్ట్ వాటర్ డ్రైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ సెప్టెంబర్ నెలలో అకస్మాత్తుగా భారీ వరదలు వచ్చినప్పటికి ప్రాణనష్టం అధికంగా జరగకుండా ప్రజల్లో ఉంటూ సేవలు అందించిన ప్రజాప్రతినిధులకు ప్రభుత్వ సిబ్బందికి ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. మున్నేరు వరద, చెరువుల నుంచి వచ్చే వరద పట్టణాన్ని ముంచే పరిస్థితి మరోసారి రాకుండా రిటైనింగ్ వాల్ నిర్మాణానికి వరద ఎటునుంచి వచ్చి ఎలా వెళ్లాలో డిజైన్ చేసేందుకు నిపుణుల కమిటీని నియమించమని ముఖ్యమంత్రిని కోరడం జరిగిందని భవిష్యత్తులో ఎటువంటి తప్పులు జరగకుండా పకడ్బందీగా వరద నివారణ చర్యలు ప్రభుత్వం చేపడుతుందని మంత్రి అన్నారు. ప్రస్తుతం నిర్మించే మురుగునీటి కాలువల డిజైన్ సైతం పక్కాగా ఉండాలని, మురికి కాలువ నిర్మాణం చివరి వరకు వెళ్లే విధంగా చూడాలని, వీటి నిర్మాణం వల్ల భవిష్యత్తులో ఎటువంటి సమస్యలు రావద్దని మంత్రి ఇంజనీర్లకు సూచించారు. నాలాలు, నీటి ప్రవాహాలలో ఉన్న ఆక్రమణలను తొలగించే సమయంలో మానవతా దృక్పదంతో ఉండాలని మంత్రి తెలిపారు. ఆక్రమణలలో ఉన్న పేదలు ఇండ్లు, ఇళ్ల స్థలాలు మరో చోట అందించి, వారిని తరలించిన తర్వాత ఆక్రమణలను తొలగించాలని మంత్రి తెలిపారు. ఆక్రమణలు తొలగించిన తర్వాతనే నిర్మాణ పనులు ప్రారంభించాలని ఆయా డివిజన్లలో కార్పొరేటర్లు పేద ప్రజలతో చర్చించి వారికి మెరుగైన పునరావాసం కల్పించి, వచ్చే వర్షాకాలం నాటికి కాలువ నిర్మాణ పనులు పూర్తయ్యే విధంగా చూడాలని మంత్రి అన్నారు. ఖమ్మంలో వరద నివారణ చర్యలకు ప్రభుత్వం వందల కోట్లు ఖర్చు చేస్తుందని, వీటిని సరిగ్గా వినియోగించుకోవాలని మురికి కాలువ నిర్మాణాలు నాణ్యాతతో పూర్తి చేయాలన్నారు. ప్రభుత్వం చేపట్టిన మురికి కాలువల నిర్మాణాలు పనులు పూర్తి చేసుకోవడం వల్ల ప్రజల ఆరోగ్యం మెరుగుపడుతుందని తెలిపారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే మన ఆరోగ్యం బాగుంటుందని ఈ అంశాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరు సహకరించాలని మంత్రి కోరారు. నగరంలో పారిశుద్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రజలు తడి, పొడి చెత్త వేర్వేరు చేసి మున్సిపల్ సిబ్బందికి అప్పగించాలని చెత్తను కాల్వలో వేయవద్దని మంత్రి ప్రజలకు సూచించారు. ఖమ్మం పట్టణానికి అవసరమైన నిధులు ముఖ్యమంత్రిని అడిగి తీసుకొని వస్తానని, నగరాన్ని పరిశుభ్రమైన, ఆరోగ్యవంతమైన ఖమ్మంగా తీర్చిదిద్దాలని ఖమ్మం నగరంలో మంచి చదువు, వైద్యం, రోడ్లు అందుబాటులోకి రావాలని, ప్రజలంతా ఎటువంటి భేదాలు లేకుండా ఐక్యమత్యంతో ఉండాలని, రాష్ట్రంలోని ఇతర నగరాలకు ఖమ్మం ఆదర్శంగా నిలవాలని, ఇందుకు మనమంతా కృషి చేయాలని మంత్రి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, నగర మేయర్ పునుకొల్లు నీరజ, నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య, 46వ డివిజన్ కార్పొరేటర్ కన్నం వైష్ణవి, కార్పొరేటర్ కమర్తపు మురళి, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన భవనాలను ప్రారంభించిన మంత్రి పొంగులేటి

**బూర్గంపహాడ్ ప్రభాతవార్త:**



తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ హౌసింగ్ సమాచార పౌర సరఫరాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి బూర్గంపహాడ్ మండల పర్యటనలో భాగంగా తాళ్ల గొమ్మూరులో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా రూ. 20లక్షల నిధులతో నిర్మించిన నూతన గ్రామపంచాయతీ భవనాన్ని మంగళవారం ఆయన ప్రారంభించారు. అనంతరం ఐటిసి సీఎస్ఆర్ ద్వారా సుమారు రూ. 12లక్షల వ్యయంతో నిర్మించిన అంగన్వాడీ భవనాన్ని ప్రారంభించారు. ఆయనతోపాటు జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, భద్రాచలం శాసనసభ్యులు తెల్ల వెంకటరావు, ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య, అశ్వారావుపేట శాసనసభ్యులు జారె ఆదినారాయణ, డిసిసిబి చైర్మన్ కొత్వాల శ్రీనివాస్, మాజీ డిసిసిబి డైరెక్టర్ తుళ్లూరు బ్రహ్మయ్య, మాజీ జెడ్పిటీసీ బట్ట విజయ గాంధీ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దుగ్గంపూడి కృష్ణారెడ్డి, మైనార్టీ సెల్ జిల్లా కన్వీనర్ మహిముద్ ఖాన్, మండల ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి, ఎంపీడీవో జమలారెడ్డి, ఐటీసీ జనరల్ మేనేజర్ శ్యామ్ కిరణ్, అడ్మినిస్ట్రేటివ్ అధికారి చెంగల్ రావు, పాల్గొన్నారు.

# సన్న వడ్లకు కష్టకాలం

## ప్రభుత్వ నిర్ణయం పై రైతులలో నెలకొన్న భయాందోళనలు

## వ్యవసాయ సిబ్బందికి గువిబండ మారినా కొత్త విధానం





*కారేపల్లి, అక్టోబర్ 15, ప్రభాతవార్త :*

ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా రైతులు సన్న రకం వరి ధాన్యం కొనుగోలు విధానంపై ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో అనేక మంది రైతులలో భయాందోళనలు నెలకొన్నాయి. ఈ విధానం అమలులో వ్యవసాయ సిబ్బందికి గుదిబండగా మానున్నది. సింగరేణి మండలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు సోమవారం ప్రారంభించడంతో రైతులలో పలు సందేహాలు నెలకొన్నాయి. సింగరేణిశి మండల వ్యాప్తంగా సుమారు 10వేల ఎకరాలలో వంరి పంటను రైతులు సాగు చేశారు. అయితే వ్యవసాయ రంగంలో అధునాతన సాంకేతిక అందుబాటులోకి వస్తున్న వాటి పటన్ల రైతుల్లో అవగాహన కల్పించటంలోనే తగిన వేగం అందుకోలేక ప్రభుత్వ యంత్రాంగం ఆపసోపాలు పడుతోందది. ప్రభుత్వ ఫలితాలు అందించటంలో వెనుకబడుతోంది. రాష్ట్రంలో తొలిసారి ధాన్యం నెలకొన్నాయి. కొన్ని ప్రాంతాల్లో నేలల స్వభావం వాతావరణం తదితర అంశాల వల్ల ధాన్యం గింజ సైజులో కొద్దిగా మార్పులు వచ్చే అవకాశాలు ఉన్నాయనని అటువంటి రకాలను సన్నధాన్యంగా గుర్తించకపోతే నష్టపోతామన్న సందేహాలు రైతుల నుంచి వ్యక్తమవుతున్నాయి. బియ్యం గింజల కొలతల ప్రక్రియ వల్ల వ్యవసాయ శాఖ, మార్కెటింగ్ శాఖ పౌరసరఫరాల శాఖలకు చెందిన వాటిలో వాటిలో ఏవి ఇంతవరకూ రైతుల్లో సరైన అవగాహన కల్పించలేకపోయాయి. రాష్ట్ర వ్యవసాయరంగం చరిత్రలో ఇప్పటి వరకూ ధాన్యానికి కనీస మద్దతు ధరలు వాటటి గ్రేడ్లను బట్టి నిర్ణయిసూనత వచ్చారు. విగ్రేడ్ కామన్ గ్రేడ్ రకాలుగానే ధాన్యాన్ని ప్రభుత్వం సేకరిసూనత వస్తోంది. ఏ గ్రేడ్ రకానికి కామన్ గ్రేడ్ కంటే రూ. 20ల మేరకు అధికంగా ధర చెల్లించేవాడు. ఇక సన్నరకం ధాన్యం అయినా, దొడ్డు రకం ధాన్యం అధికంగా ప్రైవేట్ వ్యాపారులే కాస్తో కూస్తో అధికంగా ధర చెల్లింది. కొనుగోలు చేస్తుండటంలో ఈ రకం ధాన్యం కూడా ధాన్యం సేకరణ కేంద్రాలకు తర్వగానే వచ్చేది. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాడ సన్నరకాల వరి సాగును ప్రోత్సహిస్తూ కాలక నిర్ణయం తీసుకుంది. సన్న రకాలు పండించే రైతులకు క్వింటాలకు రూ. 500లు బోనస్ ప్రకటించింది. కేంద్ర ప్రభుత్వం క్వింటాలుకు ఏ గ్రేడ్ ధాన్యానికిరూ. 2320లకు దొడ్డు ధాన్యానికి రూ. 2300లు ధరను ప్రకటించింది. కొనుగోలు కేంద్రాల్లో కూడా ఇదే ధరలతో కేంద్ర ప్రభుత్వం ధాన్యాన్ని సేకరిస్తుంది. అయితే రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా బీపీటీ ఆర్ఎస్ఆర్ 15048, హెచ్ఎందిసోనా జై శ్రీరాం తదితర 3వేల పరిరకాలను సన్నరకం ధాన్యాలుగా గుర్తించి మేరకు ఈ రకాలకు మాత్రమే క్వింటాలకు రూ. 500లు బోనస్ ప్రకటించింది. చిన్న చిన్న వస్తువుల కొలతలు నిర్ధారించే కాలిపర్స్ సాయంతో సన్నధాన్యం గుర్తింపు ప్రక్రియను చేపట్టనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. గ్రెయిన్ కాలిపర్స్ ద్వారా ఈ కొలతలను నిర్వహించనున్నారు. రైతులు బస్తాలో తెచ్చిన ధాన్యం నుంచి పరీక్ష నిమిత్తం 10గింజలను తీసుకుంటారు. ఈ గింజలపాటు తీసిన తర్వాత బియ్యం గింజలను గ్రెయిన్ కాలిఫర్స్ సాయంతో కొలత వేస్తారు. గింజ పొడవు 6మిల్లీ మీటరు మించరాదు. అదే విధంగా గింజ వెడల్పు సె.మి. మించకుండా ఉంటే వాటిని సన్నరకంగా పరిగణిస్తారు. బియ్యం గింజ పొడవు, వెడల్పు నిష్పత్తి 2.5కంటే ఎక్కువ ఉంటే వాటికి ప్రాధాన్యత ఇస్తారు. బియ్యంలో తేమ కూడా 17శాతం లోపే ఉంచాలి. ఈ పరీక్షలకు నిలిచిన ధాన్యం మాత్రమే సన్నరకంగా ఎంపిక చేసి వాటికి మాత్రమే క్వింటాలకు రూ. 500లు బోనస్ కలిపి మొత్తం రూ. 2820ప్రభుత్వం ఆ రైతుకు చెందిన బ్యాంకు ఖాతాకే నిధులు ఆమె చేస్తుంది. తొలిసారి సన్న రకం ధాన్యం సేకరణను ప్రభుత్వం ప్రత్యేకంగా చేపడుతుండటంతో ఏదైనా సమస్యలు ఉత్పన్నమైతే వాటిని వెంటనే పరిష్కరించేందుకు ప్రభుత్వం ముందు జాగ్రత్త చర్యలు చేపట్టింది. మండల స్థాయిలో కమిటీలను నియమించింది. తహశీల్దార్, ఎంపీడీవో, ఎస్ఐ, ఏడీవో, ఐకెపి, ఏపిఎంవో, పీఏసీఎస్ అసిస్టెంట్, రిజిష్ట్రర్, మెప్మా సీతువోలను ఈ కమిటీల్లో సభ్యులుగా నియమించింది. ఈ కమిటీలను ఇప్పటికీ ప్రాథమిక స్థాయిలో అవగాహన కార్యక్రమాలు కూడా నిర్వహించారు. వ్యవసాయ శాఖ సిబ్బంది క్షేత్రస్థాయిలో రైతల పంట పొలాలు పరిశీలించింది. రైతు పేరు, ఆదార్ నెంబర్, పొలం సర్వే నెంబర్ సాగు చేసిన పంట పంటలో విత్తన రకం విస్తీర్ణం తదితర అంశాలను ఈ క్రాప్ పోర్టల్ ద్వారా నమోదు చేశారు. రైతులు తాము పండించిన పంటను విక్రయించేందకు కొనుగోలు కేంద్రాలకు, వ్యవసాయ మారేట్లకు తీసుకుని వెళితే ముందుగా వ్యవసాయ శాఖాధికారుల ద్వారా ఈ క్రాప్ ధృవీకరణ పత్రం తీసుకోవాలి. అందులో ఆ రైతు పంటకు సంబంధించిన అన్ని వివరాలు పొందుపరిచి ఉంటాయి. ప్రభుత్వం ఖరీఫ్ ధాన్యంలో రూ. 91లక్షల మెట్రిక్ టన్నుల మేరకు కొనుగోలు కేంద్రాలకు వస్తుందని అంచనా వేసింది. అందులో రూ. 10లక్షల టన్నులు సన్నరకం ధాన్యమే వస్తుందని అంచనా వేసి ఆ మేరకు కొనుగోలు ప్రణాళికలను సిద్ధం చేసిందది. ధాన్యం నుంచి గింజలను తీసి కాంపిల్ కింద బియ్యం గింజలను కొలిచే క్రమంలో ఈ క్రాప్ ధృవీకరణ పత్రం కూడా ప్రామాణికంగా మారనుంది. రైతులు తాము పండించిన ధాన్యం శాంపిళ్ళ పరీక్షలో తేడాలు వస్తే ఒకటికి నాలుగు సార్లు ధాన్యం గింజలను పరీక్షకు పెట్టి ఈ క్రాస్ పత్రాన్నిన్ని కూడా ఆధారంగా చూపాలని అధికారులు సూచిస్తున్నారు. ఈ విషయమై వ్యవసాయ అధికారులు రైతులకు సరైనా అవగాహన కల్పించకపోతే ధాన్యం కొనుగోలు కేంద్రాల వదనద తీవ్ర సమస్యలు ఎదుర్కొవాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది




## క్రిబ్‌కో ఎరువుల కంపెనీ ఆధ్వర్యంలో ఎరువుల డీలర్లతో సమావేశం

*తల్లాడ, అక్టోబర్ 15, ప్రభాతవార్త*



క్రిబ్‌కో యూరియా కంపెనీ ఆధ్వర్యంలో సత్తుపల్లి, మధిర డివిజన్ పరిధిలోని ఎరువుల డీలర్లకు తల్లాడ రైతు వేదికలో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎరువుల దుకాణదారులు లైసెన్స్ రెన్యువల్ వివరాలను, సంబంధిత పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించారు. క్రిబ్‌కో ఎరువుల వివరాలను తప్పకుండా నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏడిఓ శ్రీనివాసరెడ్డి, ఏఓ యండి. తాజుద్దీన్, కంపెనీ సీనియర్ మేనేజర్ మునిరెడ్డి, మేనేజర్ వి. నాగరాజు తదితరులు పాల్గొన్నారు.


### డెట్స్ రికవరి ట్రిబ్యునల్ హైదరాబాద్-1

3వ అంతస్తు, త్రివేణి కాంప్లెక్స్, హోటల్ ప్యాలెస్ హైట్స్ బిల్డింగ్, అబిడ్స్, హైదరాబాద్.

Case No.0A/233/2024

డెట్స్ రికవరీ ట్రిబ్యునల్ (ప్రొసీజర్) రూల్స్, 1993లోని రూల్ 5 యొక్క సబ్-రూల్ (2ఎ)తో చదవబడుతూ, చట్టంలోని సెక్షన్19లోని సబ్-సెక్షన్ (4) క్రింద సమన్లు బిట్వీన్........

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
బ్యాంకింగ్ కంపెనీల కింద (అండర్‌టేకింగ్‌ల స్వాధీనం మరియు బదిలీ) చట్టం, 1970 మరియు దాని ప్రధాన కార్యాలయం నెం.239, విధాన్ భవన్ మార్గ్‌లో, నారిమన్ పాయింట్, ముంబై - 400021
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఖమ్మం బ్రాంచి కార్యాలయం వద్ద UBI (E-AB) కలెక్టరేట్ శాఖ, ఖమ్మం, తెలంగాణ - 507001. అధీకృత అధికారి యస్.సోలమన్ రాజు తండ్రి : యస్.యస్.రాజు, వయస్సు సుమారు: 36సంవత్సరాలు, మెయిల్ ఐడి: ubin0814172@unionbankofindia.bank ....... అప్లికెంట్

మరియు

1) మెస్సర్స్ శ్రీ వాత్సవ్ వెర్మి ప్రొడక్ట్స్,
ప్రొప్రైటర్ : శ్రీ భైరవి శ్రీనివాసరావు, ఆఫీస్ : ఇ.నెం.4-2-50/1,శ్రీనివాసనగర్, ఖమ్మం - 507001 మరియు యూనిట్: ప్లాట్ నెం.64-2/1, బి.సి. కాలనీ, కోయచలక గ్రా॥, రఘునాధపాలెం మం॥, ఖమ్మం జిల్లా - తెలంగాణ
2) శ్రీ భైరవి శ్రీనివాసరావు, తండ్రి : వెంకటరావు, వయస్సు 48 సంవత్సరాలు, వృత్తి: వ్యాపారం, ఇ.నెం.4-2-50/1,శ్రీనివాసనగర్, ఖమ్మం - 507001 మరియు యూనిట్: ప్లాట్ నెం.64-2/1, బి.సి. కాలనీ, కోయచలక గ్రా॥, రఘునాధపాలెం మం॥, ఖమ్మం జిల్లా - తెలంగాణ ....ప్రతివాదులు

వార్తాపత్రిక ప్రచురణ ద్వారా సమన్లు/ ప్రత్యామ్నాయసేవలు రిజిస్ట్రార్, సమక్షమున తేది:27-09-2024న

Case No. OA/233/2024తో లిస్టెడ్ అయినది

బ్యాంకును మరియు ఆర్థిక సంస్థల చట్టం, 1993లోని బకాయిలు వసూలు కొరకు సెక్షన్ 19లోని సబ్-సెక్షన్ (4)ను అనుసరించి రూ.27,73,707.20 బకాయిల వసూలు కొరకు మీకు వ్యతిరేకముగా పైన తెలిపిన ఒ.ఎ.తో దాఖలు అయినందున సదరు చట్టంలోని సెక్షన్ 19(4) క్రింద సదరు ధరఖాస్తుపై ప్రచురణ ద్వారా గౌ॥ ట్రిబ్యునల్-1, వారి మీకు సమన్లు / నోటీసు జారీచేస్తూ ప్రతివాదులైన మీకు క్రింది వాటిని సూచించడమైనది.

1) మీకు సమన్లు జారీచేసిన 30 రోజులలోగా, ఎందుకు ఉపశమనము జారీచేయవలెనో కారణం తెలుపవలెను.
2) ఒరిజినల్ ధరఖాస్తులోని క్ర.సం. 3ఎ క్రింద ధరఖాస్తు ద్వారా పొందుపరిచిన ఇతరత్రా ఆస్తి మరియు ఆస్తుల వివరములను వెల్లడించవలెను.
3) ఆస్తులను అటాచ్ కొరకు ధరఖాస్తుపై వెల్లడించి మరియు పెండింగ్‌లోగల వాదనలపై ఒరిజినల్ ధరఖాస్తు యొక్క క్ర.సం. 3ఎ క్రింద ఆస్తులను వెల్లడించి మరియు ఇతరత్ర ఆస్తులు లేదా సెక్యూర్డ్ ఆస్తులను అమ్ముట లేదా లావాదేవీలు జరుపుటకై మిమ్ములను నిషేధించినారు.
4) ట్రిబ్యునల్ వారి ముందస్తు ఆమోదము లేకుండా ఒరిజినల్ ధరఖాస్తులోని క్ర.నం. 3ఎ క్రింద వెల్లండించిన లేదా పొందుపరచిన ఆస్తులను మరియు సెక్యూరిటి ఇంటరెస్ట్ కల్పించిన మరియు / లేదా ఇతర ఆస్తులపై సాధారణ వ్యాపార విధానంలో మినహాయించి. ఆస్తులపై అమ్మకము, లీజు వంటి బదిలీలను నిలిపివేసినారు.
5) సెక్యూర్డ్ ఆస్తులను అమ్మకంద్వారా సేల్స్ ప్రొసీడ్స్‌పై వచిన వాటిని మీ ఖాతాలో జమచేయవలెను మరియు బ్యాంక్ లేదా ఆర్థిక సంస్థలకు సెక్యూరిటీ ఇంటరెస్ట్ కల్పించిన ఆస్తులతో నిర్వహిస్తున్న ఖాతాలను సెల్ ప్రొసీడ్స్‌పై మరియు సాధారణ వ్యాపార విధానంలో ఆస్తులపై గల వాటిని జమచేయవలెను.

కావున రిజిస్ట్రార్, డెట్స్ ట్రిబ్యునల్ రికవరి-1, వారి సమక్షమునకు తేది : 04-11-2024 ఉ॥ 10.30 గం.లకు హాజరై, ఒక వ్రాతపూర్వక స్టేట్‌మెంట్‌ను దాఖలు చేసి ధరఖాస్తుదారుకు పొందుపరచవలసిందిగా కోరుతూ, విఫలమైనచో మీ గౌర్హాజరు సమయములో ధరఖాస్తుపై వాదనలువిని నిర్ణయించెదరు.

తేది:27-09-2024న ఈట్రిబ్యునల్ సీలు వేసి నా ద్వారా జారీచేయడమైనది.

సమన్లు జారీచేయు అధికృత అధికారి సంతకము.

### డెట్స్ రికవరి ట్రిబ్యునల్ హైదరాబాద్-1

3వ అంతస్తు, త్రివేణి కాంప్లెక్స్, హోటల్ ప్యాలెస్ హైట్స్ బిల్డింగ్, అబిడ్స్, హైదరాబాద్.

Case No.0A/231/2024

డెట్స్ రికవరీ ట్రిబ్యునల్ (ప్రొసీజర్) రూల్స్, 1993లోని రూల్ 5 యొక్క సబ్-రూల్ (2ఎ)తో చదవబడుతూ, చట్టంలోని సెక్షన్19లోని సబ్-సెక్షన్ (4) క్రింద సమన్లు బిట్వీన్.......

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
బ్యాంకింగ్ కంపెనీల కింద (అండర్‌టేకింగ్‌ల స్వాధీనం మరియు బదిలీ) చట్టం, 1970 మరియు దాని ప్రధాన కార్యాలయం నెం.239, విధాన్ భవన్ మార్గ్‌లో, నారిమన్ పాయింట్, ముంబై - 400021
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఖమ్మం బ్రాంచి కార్యాలయం వద్ద UBI (E-AB) కలెక్టరేట్ శాఖ, ఖమ్మం, తెలంగాణ - 507001. అధీకృత అధికారి యస్.సోలమన్ రాజు తండ్రి : యస్.యస్.రాజు, వయస్సు సుమారు: 36సంవత్సరాలు, మెయిల్ ఐడి: ubin0814172@unionbankofindia.bank ....... అప్లికెంట్

మరియు

1) మెస్సర్స్ యస్.వి. మోడ్రన్ బిన్నీ రైస్ మిల్,
ప్రొప్రైటర్ : శ్రీ నామాల ఉపేంద్ర, ఆఫీస్ : ఇ.నెం.8-3-197/1, జమ్మిబండ, నిజాంపేట్, ఖమ్మం-507001. మరియు యూనిట్: చెరువు మాధారం, నేలకొండపల్లి, ఖమ్మం జిల్లా, తెలంగాణ.
2) శ్రీనామాల ఉపేంద్ర, తండ్రి : కనకయ్య, వయస్సు 36 సంవత్సరాలు, వృత్తి: వ్యాపారం, ఇ.నెం.8-3-197/1, జమ్మిబండ, నిజాంపేట్, ఖమ్మం-507001. మరియు యూనిట్: చెరువు మాధారం, నేలకొండపల్లి, ఖమ్మం జిల్లా, తెలంగాణ ....ప్రతివాదులు

వార్తాపత్రిక ప్రచురణ ద్వారా సమన్లు/ ప్రత్యామ్నాయసేవలు రిజిస్ట్రార్, సమక్షమున తేది:27-09-2024న

Case No. OA/231/2024తో లిస్టెడ్ అయినది

బ్యాంకును మరియు ఆర్థిక సంస్థల చట్టం, 1993లోని బకాయిలు వసూలు కొరకు సెక్షన్ 19లోని సబ్-సెక్షన్ (4)ను అనుసరించి రూ.22,09,092.92 బకాయిల వసూలు కొరకు మీకు వ్యతిరేకముగా పైన తెలిపిన ఒ.ఎ.తో దాఖలు అయినందున సదరు చట్టంలోని సెక్షన్ 19(4) క్రింద సదరు ధరఖాస్తుపై ప్రచురణ ద్వారా గౌ॥ ట్రిబ్యునల్-1, వారి మీకు సమన్లు / నోటీసు జారీచేస్తూ ప్రతివాదులైన మీకు క్రింది వాటిని సూచించడమైనది.

1) మీకు సమన్లు జారీచేసిన 30 రోజులలోగా, ఎందుకు ఉపశమనము జారీచేయవలెనో కారణం తెలుపవలెను.
2) ఒరిజినల్ ధరఖాస్తులోని క్ర.సం. 3ఎ క్రింద ధరఖాస్తు ద్వారా పొందుపరిచిన ఇతరత్రా ఆస్తి మరియు ఆస్తుల వివరములను వెల్లడించవలెను.
3) ఆస్తులను అటాచ్ కొరకు ధరఖాస్తుపై వెల్లడించి మరియు పెండింగ్‌లోగల వాదనలపై ఒరిజినల్ ధరఖాస్తు యొక్క క్ర.సం. 3ఎ క్రింద ఆస్తులను వెల్లడించి మరియు ఇతరత్ర ఆస్తులు లేదా సెక్యూర్డ్ ఆస్తులను అమ్ముట లేదా లావాదేవీలు జరుపుటకై మిమ్ములను నిషేధించినారు.
4) ట్రిబ్యునల్ వారి ముందస్తు ఆమోదము లేకుండా ఒరిజినల్ ధరఖాస్తులోని క్ర.నం. 3ఎ క్రింద వెల్లండించిన లేదా పొందుపరచిన ఆస్తులను మరియు సెక్యూరిటి ఇంటరెస్ట్ కల్పించిన మరియు / లేదా ఇతర ఆస్తులపై సాధారణ వ్యాపార విధానంలో మినహాయించి. ఆస్తులపై అమ్మకము, లీజు వంటి బదిలీలను నిలిపివేసినారు.
5) సెక్యూర్డ్ ఆస్తులను అమ్మకంద్వారా సేల్స్ ప్రొసీడ్స్‌పై వచిన వాటిని మీ ఖాతాలో జమచేయవలెను మరియు బ్యాంక్ లేదా ఆర్థిక సంస్థలకు సెక్యూరిటీ ఇంటరెస్ట్ కల్పించిన ఆస్తులతో నిర్వహిస్తున్న ఖాతాలను సెల్ ప్రొసీడ్స్‌పై మరియు సాధారణ వ్యాపార విధానంలో ఆస్తులపై గల వాటిని జమచేయవలెను.

కావున రిజిస్ట్రార్, డెట్స్ ట్రిబ్యునల్ రికవరి-1, వారి సమక్షమునకు తేది : 04-11-2024 ఉ॥ 10.30 గం.లకు హాజరై, ఒక వ్రాతపూర్వక స్టేట్‌మెంట్‌ను దాఖలు చేసి ధరఖాస్తుదారుకు పొందుపరచవలసిందిగా కోరుతూ, విఫలమైనచో మీ గౌర్హాజరు సమయములో ధరఖాస్తుపై వాదనలువిని నిర్ణయించెదరు.

తేది:27-04-2024న ఈట్రిబ్యునల్ సీలు వేసి నా ద్వారా జారీచేయడమైనది.

సమన్లు జారీచేయు అధికృత అధికారి సంతకము.


## టియుసిఐలో ఐఎఫ్‌టియూ విలీన సభ పోస్టర్ ఆవిష్కరణ



*తల్లాడ, అక్టోబర్ 15, ప్రభాతవార్త*

హైద్రాబాద్‌లో ఈ నెల 20వ తేదీన నిర్వహించే టియుసిఐలో ఐఎఫ్‌టియు వీలిన సభను జయప్రదం చేయాలని మంగళవారం తల్లాడ బ్రాంచి కమిటి ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఐఎఫ్‌టియూ ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు డి. శ్రీనివాసరావు మాట్లాడుతూ దేశంలో కార్మిక వర్గంపై ప్రభుత్వాలు యాజమాన్యం దోపిడి జరుగుతుందని, కార్మిక వ్యతిరేక విధానాలు తీవ్రంగా ముందుకు వస్తున్నాయని, ఆర్థిక దోపికి కాకుండా మతోన్మాదం దృక్పదంతో పాసిజం నినాదాలతో మోడి ప్రభుత్వం ముందుకు వస్తుందని, కార్మిక ఐక్యతకు సమిష్టి ఉద్యమానికి ఈ విలీన సభ ఎంతగానో ఉపయోగపడుతుం దన్నారు. కార్మిక లోకం అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు షేక్ లాల్‌మియా, రాఘవ, కృష్ణ, నరసారావు, పుల్లారావు, సైదా, వెంకటేశ్వర్లు, బాలాజీ, జగన్‌రెడ్డి, పిచ్చయ్య, నాగులు, శ్రీను, అప్పయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎంబిబిఎస్‌లో సీటు సాధించిన విద్యార్థినిని అభినందించిన బిజెపి నాయకులు



*తల్లాడ, అక్టోబర్ 15, ప్రభాతవార్త*

తల్లాడలో నిరుపేద కుటుంబానికి చెందిన తమ్మిశెట్టి కృష్ణ,స్వప్న దంపతుల కుమార్తె అక్షర శ్రీవల్లి ఎంబీబీఎస్‌లో సీటు సాధించడం పట్ల బిజేపి ఖమ్మం పార్లమెంటరీ ఇంఛార్జి నంబూరి తాండ్ర వినోదరావు, తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ సుదర్శన్ ప్రసాద్ తదతరులు సన్మానించారు. 2024 నీట్ పరీక్షల్లో ఎంబీబీఎస్‌కు ఎంపిక కావడం పట్ల వారు శ్రీవల్లీని, కుటుంబ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో నంబూరి రామలింగేశ్వరరావు, ఆపతి వెంకట రామారావు, చల్లా నాగులు, గాదె కృష్ణారావు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.




# మహిళలు ఆత్మగౌరవంతో జీవించాలి

**-శాసనసభ్యులు డా.తెల్లం వెంకట్రావు**



భద్రాచలంకల్చరల్, (ప్రభాతవార్త) : ప్రతి మహిళ ఆత్మగౌరవంతో జీవించాలని రాష్ట్ర ప్రభుత్వాలు మహిళల కోసం తీసుకొస్తున్న పథకాలను అందిపుచ్చుకోవాలని భద్రాచలం శాసనసభ్యుడు డా.తెల్లం వెంకట్రావు కోరారు. మల్లవరం పట్టణంలోని ఏఎంసీ కాలనీలో దిశా ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 100 మంది పేద మహిళలకు ఉచితంగా చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ .. దిశ ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ జాతీయ చైర్మన్ బీ.వీ.రాజు, జాతీయ ఉపాధ్యక్షురాలు కళ్యాణిల ఆదేశానుసారం అనేక బహుమక సేవా కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమని అన్నారు. పట్టణంలో ఒంటరి మహిళలు వెనుకబడిన మహిళలకు కావాల్సిన ఇంద్ర మహిళలు పెన్షన్లు దిశ కమిటీ సభ్యులు తమ దృష్టికి తీసుకువస్తే వెంటనే మంజూరు చేపిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అనంతరం జిల్లా అధ్యక్షురాలు పూజల లక్ష్మీ మాట్లాడుతూ .. దిశ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా అనేక బహుమక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, అందులో భాగంగా ప్రతి సంవత్సరం దసరాకు బతుకమ్మ ఉత్సవాన్ని నిర్వహించి పేద మహిళలకు చీరలు పంపిణీ చేయడం ఆనవాయితీగా వస్తుందని స్పష్టం చేశారు. భవిష్యత్తులో దిశా ఆధ్వర్యంలో మరిన్ని కార్యక్రమాలు నిర్వహించేందుకు సిద్ధమవుతున్నామని అన్నారు. మండల అధ్యక్షురాలు స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

## వరిలో తెగుళ్లపై శాస్త్రవేత్తలు పరిశీలన

దుమ్ముగూడెం, (ప్రభాతవార్త) :



దుమ్ముగూడెం మండలంలోని వరిపంటలో వివిధ తెగుళ్లు ఉధృతిపై వ్యవసాయ శాస్త్రవేత్తలు మంగళవారం పర్యటించి పరిశీలించారు. కొత్తగూడెం జిల్లా కేయూకే ప్రోగ్రాం కో.ఆర్డినేటర్ లక్ష్మీనారాయణమ్మ ఆధ్వర్యంలో శాస్త్రవేత్తలు ఆర్.శ్రీనివాసరావు, బీ.శివ, సహాయ వ్యవసాయ సంచాలకులు బి.సుధాకర్‌రావు, దుమ్ముగూడెం మండలంలోని రేగుబల్లి, చిన్ననల్లబెల్లి, పెద్దనల్లబెల్లి గ్రామాల్లో పర్యటించి వరి పొలాల్లో బాక్టీరియా, ఎండు ఆకు తెగులు ఉధృతిని గమనించారు. ఆకు తెగులు వచ్చినట్లు అయితే ఆకు చివరి నుంచి గోదుమ రంగు వర్ణంతో మచ్చలు ఏర్పడి, క్రమేపీ ఆకు ఎండిపోతుందని, దీని నివారణ కొరకు రైతులు నత్రజని ఎరువులు వాడకం నిలిపివేయాలని, స్థలంలో నిల్వ ఉన్న నీటిని తీసివేయాలని, బాక్టీరియా నివారణకు సంబంధిత మందులైన ప్లాంటా మైసిన్, కాపర్, క్లోరైడ్, నీటిలో పిచికారి చేయాలని లేదా ఎగ్రిమైసిన్ నీటిలో కలిపి వారం రోజుల వ్యవధిలో రెండు సార్లు మందులు మార్చి పిచికారి చేయాలని రైతులకు, అధికారులకు సూచించారు. దుబ్బకూడా బాగా తడిసే విధంగా మందులను పిచికారి చేయాలని, కింద గట్టి పడే దశలో ఉన్న వరిపొలాల్లో ఈ తెగుళ్ళు గమనించినట్లు అయితే రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని వారు అవగాహన కల్పించారు. అలాగే మండలంలోని పలు గ్రామాల్లో పత్తి, మిర్చి, పంటలను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులకు తగు సూచనలు, సలహాలను అందించారు. ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం వ్యవసాయాధికారి కే.నవీన్‌కుమార్, ఏఈవోలు ఆసీనా, బాలాజీ, వినీలా, పలువురు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పొంగిన అభిమానం

**-పొంగులేటికి ఘన స్వాగతం**

**పలికిన బంజర్ కాంగ్రెస్ శ్రేణులు**

బూర్గంపహాడ్ (ప్రభాతవార్త):



మంగళవారం మండల పరిధిలోని సారపాక పట్టణం తాళ్ల గోమ్మూరు పంచాయతీలోని నూతన పంచాయతీ కార్యాలయం, నూతన అంగన్వాడీ పాఠశాలను ప్రారంభించనున్న నేపథ్యంలో మండలానికి రావడంతో ముందుగా మోరంపల్లి బంజర సర్కిల్ వద్ద పొంగులేటి అభిమానులు, కాంగ్రెస్ శ్రేణులు భారీ ఎత్తులో చేరుకొని ఆయనకు ఘన స్వాగతం పలికారు. పూలదండల, శాలువాలతో ఘనంగా సత్కారం చేశారు. మాజీ జెడ్పిటీసీ బట్ట విజయ గాంధీని ప్రత్యేకంగా పలకరించి కరచాలనం చేశారు. అభిమానులు పెద్ద ఎత్తున రావడంతో ఒక్కసారిగా బంజర బస్టాండ్ సెంటర్ జై పొంగులేటి అంటూ నినాదాలు మిన్నంటాయి. పొంగులేటి రాకతో కాంగ్రెస్ శ్రేణులు సంబరాలతో సర్కిల్ జనసంద్రమైంది. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ కైపు లక్ష్మీనారాయణ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, అభిమానులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రొఫెసర్ జీ.ఎన్.సాయిబాబాకు మావోయిస్టు పార్టీ సంతాపం

చర్ల, (ప్రభాతవార్త) :

శనివారం రాత్రి నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుది శ్వాస విడిచిన పౌర హక్కుల నేత, ప్రజాస్వామిక వాది, రచయిత, మేధావి ప్రొఫెసర్ జీ.ఎన్.సాయిబాబాకు భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) తెలంగాణ రాష్ట్ర ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తుందని ఆ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి జగన్ పేరిట పత్రికలకు లేఖను విడుదల చేశారు. పౌర హక్కులను పరిరక్షించడానికి ప్రజల తరుపున గొంతెత్తిన సాయిబాబాను బ్రాహ్మణీయ హిందుత్వ ఫాసిస్టు పథకం ప్రకారం హత్య చేసిందని ఆ లేఖలో ఆరోపించారు. ఢిల్లీ ప్రొఫెసర్‌గా కొనసాగుతూ మలి దశ ఉద్యమానికి మార్గ నిర్దేశం చేశాడని, 1997 డిశంబర్‌లో ఏపీఆర్ఎఫ్ ఆధ్వర్యంలో ప్రజాస్వామిక తెలంగాణ కొరకు రెండు రోజుల సదస్సుకు నాయకత్వం వహించారని, ప్రజల ప్రాథమిక హక్కుల పరిరక్షణకై పోరాడారని పేర్కొన్నారు. ఆదివాసీలకు జరుగుతున్న అన్యాయాలపై, దేశంలో పాశవికంగా కొనసాగుతున్న రాజ్యహింసను ప్రపంచ వ్యాప్తంగా ప్రచారం చేశాడని, ప్రజాస్వామిక బద్ధంగా ప్రశ్నించడం, ప్రశ్నించే శక్తులను తయారు చేయడం నేరంగా భావించిన రాజ్యం కుట్ర భరితంగా, మానవ హక్కులను ఉల్లంఘిస్తూ సాయిబాబా కంప్యూటర్‌లో చొరబడిమావోయిస్టు సాహిత్యాన్ని చూపించి మావోయిస్టులతో సంబంధాలు కలిగి ఉన్నాడని నిందారోపణ చేసి రాజ్యాంగ విరుద్ధ చట్టాలను అక్రమంగా మోపారని, నిర్దోషిని, 90 శాతం అంగవైకల్యంతో కదలలేని స్థితిలో వీల్‌చైర్‌లో ఉంచి ఒకరి సహాయం లేకుండా ఏ పనిచేసుకోలేని అతనిని పది సంవత్సరాలుగా ఒంటరి అండా సెల్‌లో నిర్బంధించారని ఆరోపించారు. తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ జైలులో ఎలాంటి వైద్యసౌకర్యాలు అందకుండా చేశారని ,చివరి దశలో నిర్దోషిగా నిరూపించబడి విడుదల చేయాలని మహారాష్ట్ర హై కోర్టు తీర్పుఇచ్చినప్పటికి ఈ తీర్పును సవాల్ చేస్తూ హిందుత్వ శక్తులైన ఎన్ఐఏ తన విడుదలను అడ్డుకుందని, జైలులో దుర్భర పరిస్థితులను కల్పించి ఆరోగ్యం క్షీణించేలా చేశారని, మరణానికి బ్రాహ్మణీయ హిందుత్వ ఫాసిస్టు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, న్యాయ వ్యవస్థలే పూర్తి బాధ్యత వహించాలని ఆ లేఖలో డిమాండ్ చేశారు. ఎటువంటి బెదిరింపులకు, శిక్షలకు లొంగకుండా మొక్కవోని ధైర్యంతో రాజ్యాన్ని ప్రశ్నించి నిస్వార్థంగా ప్రజల పక్షాన నిలబడిన సాయిబాబాకు మరొక్కసారి మావోయిస్టు రాష్ట్ర కమిటీ తలవంచి వినమ్రంగా జోహార్లు అర్పిస్తుందని పేర్కొన్నారు.

## మాజీ రాష్ట్రపతి అబ్దుల్‌కలాంకు ఘననివాళి

భద్రాచలంటౌన్, (ప్రభాతవార్త) :

మాజీ రాష్ట్రపతి, భారతరత్న అబ్దుల్‌కలాం 93వ జయంతి వేడుకలను పట్టణంలోని గ్రంధాలయంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. గ్రంధ పాలకుడు జానీ అధ్యక్షతన సంఘ సేవకుడు బిర్రు సుధాకర్ అబ్దుల్‌కలాం చిత్రపటానికి పూలమాల వేసి ఘననివాళులు అర్పించారు. అబ్దుల్‌కలాం సమాజానికి చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో ప్రకాష్, సురేంద్ర, పాఠకులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.



## దాతల సహకారం అభినందనీయం

**-వారిని సన్మానించుకోవడం శుభపరిణామం**

**-భద్రాద్రి దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవి**

భద్రాచలంటౌన్, (ప్రభాతవార్త) :



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానానికి వివిధ రూపాలలో తమ సహాయ సహకారాలను అందిస్తున్న దాతల సేవలు అభినందనీయమని దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవి ఉద్ఘాటించారు. మంగళవారం సీఆర్వో కార్యాలయం వెనుక గల జానకి సదనంలో పలువురు దాతలకు సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రమాదేవి మాట్లాడుతూ ... భద్రాచలం దేవస్థానానికి అనేక సంవత్సరాలుగా దేవస్థానం శ్రీసీతారామచంద్రులపై ఉన్న మక్కువతో, భక్తితో, విశ్వాసంతో పలు విరాళాలు సమర్పిస్తూ వస్తున్నారని అన్నారు. ఉదాహరణకు భద్రాద్రి రాముల వారికి బంగారు పూతతో కలిసిన వాహనాలను సమర్పించడం, భద్రాచలంలో అధిక ఉష్ణోగ్రతలు ఉంటాయనే భావనతో దేవస్థానం చుట్టూరు రేకుల షెడ్డులను నిర్మించడం, వాటర్ ప్లాంట్‌లను ఏర్పాటు చేసి వివిధ చోట్ల మంచినీటి సదుపాయాన్ని కల్పించడం, అన్నదానానికి విరాళాలు అందజేయడం, కూరగాయలను సమర్పించడం వంటి కార్యక్రమాలు చేపట్టి భద్రాద్రి రాముడి కృపకు పాత్రులయ్యారని తెలిపారు. ఈ తరుణంలో దాతలందరికి ఒక రోజును కేటాయించి ప్రత్యేక వేదికను ఏర్పాటు చేసి సన్మానించుకోవడం శుభపరిణామమని అన్నారు. అనంతరం దాతలను శ్రీస్వామి వారి పట్టు శాలువాతో సన్మానించి, శేషవస్త్రాలను, మహాలడ్డూ ప్రసాదం, శ్రీసీతారామచంద్రుల మెమోంటోలను అందజేశారు. వేదపండితులు వేదాశీర్వచనం అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన సహాయ కార్యనిర్వహణాధికారి భవాని రామకృష్ణ, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వేగేశ్న రవీంద్రరాజు, స్థానాచార్యులు స్థలశాయి, పలువురు అధికారులు, అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి

**-ఒకరికి తీవ్రగాయాలు**

చర్ల (ప్రభాతవార్త):

చర్ల మండలంలోని సుబ్బంపేట పంచాయతీ పరిధిలోని చర్ల వెంకటాపురం ప్రధాన రహదారిపై మంగళవారం సాయంత్రం జరిగిన రోడ్ ప్రమాదంలో ఇద్దరు విద్యార్థులు మృతిచెందగా మరో విద్యార్థికి తీవ్రగాయాలయ్యాయి. చర్లలోని ఓ ప్రైవేట్ పాఠశాలలో పదవి తరగతి చదువుకున్న విద్యార్థులు సాయంత్రం వేళ ద్విచక్ర వాహనంపై సుబ్బంపేట వెళ్తుండగా అదే సమయంలో వెంకటాపురం నుండి వస్తున్న లారీ ఢీ కొనడంతో చింతలపూడి రేవంత్ సాయి, ఎంబడి మురళీకృష్ణ అక్కడికక్కడే మృతి చెందగా ఎస్.కే.యాకూబ్‌కు తీవ్రగాయాలయ్యాయి. గాయపడిన యువకుడిని హుటాహుటిన భద్రాచలం తరలించారు. ఈ ఘటన విషయాన్ని తెలుసుకున్న సీఐ రాజువర్మ, ఎస్ఐ నర్సిరెడ్డిలు సంఘటనా ప్రదేశానికి వెళ్లి ప్రమాదానికి గల కారణాలపై వివరాలు అడిగి తెలుసుకొని ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి - మరొకరి పరిస్థితి విషమం



*పాల్వంచ క్రైం, అక్టోబర్ 15 - ప్రభాతవార్త*

జాతీయ ప్రధాన రహదారిపై డివైడర్‌ను బైక్ ఢీ కొట్టిన ఘటనలో ఒకరు మృతి చెందగా, మరొకరి పరిస్థితి విషమంగా ఉంది. ఇందుకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి... పాల్వంచ ఇందిరాకాలనీ వద్ద భద్రాచలం జాతీయ రహదారిపై బైక్‌పై వెళ్తున్న ఇద్దరు డివైడర్‌ను ఢీ కొట్టడంతో ఒకరు అక్కడికక్కడే మృతి చెందారు. మరొకరు పరిస్థితి విషమంగా మారింది. వెంటనే వారిని ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

## బస్సు ఢీ కొని వ్యక్తి మృతి

*పాల్వంచ క్రైం, అక్టోబర్ 15 - ప్రభాతవార్త*



పాల్వంచ ఇందిరాకాలనీ జరిగిన రోడ్డు ప్రమాదంలోవ వ్యక్తి మృతి చెందిన ఘటన మంగళవారం చోటు చేసుకుంది. ఇందిరాకాలనీ సెంటర్‌లో ఆర్టీసీ బస్సు ఢీ కొట్టడంతో వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు వివరాలు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు., మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

## నవోదయ కోచింగ్ సెంటర్‌ను సద్వినియోగం చేసుకోండి

*సారపాక, ప్రభాతవార్త :*



జవహార్ నవోదయ విద్యాలయాల్లో 2025 -2026 విద్యా సంవత్సరానికి గాను 9,10వ తరగతుల ప్రవేశానికై జరిగే పరీక్ష కోసం అక్టోబర్ 30 2024 వరకు ధరఖాస్తు తేదీని పొడిగించడం జరిగిందని బ్రిలియంట్ విద్యాసంస్థల అధినేత బీఎన్ఆర్ తెలియజేశారు. కావున బ్రిలియంట్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కోచింగ్ సెంటర్‌ను 8,10వ చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని మంగళవారం ఒక ప్రకటన ద్వారా కోరారు. వివరాలకు ఫోన్ నెంబర్ 9866283566,8142652005 లను సంప్రదించాలని తెలియజేశారు.

### మంత్రి పొంగులేటికి టీఎన్‌టీయూసీ, మిత్రపక్షాల వినతి



*సారపాక, ప్రభాతవార్త :*

వివిధ అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాల సందర్భంగా మంగళవారం బూర్గంపహాడ్ మండలం తాళ్ళగొమ్మూరుకు విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికు టీఎన్‌టీయూసీ, మిత్రపక్షాల నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా టీఎన్‌టీయూసీ అధ్యక్షుడు కనకమేడల హరిప్రసాద్ మాట్లాడుతూ .. అనేకమంది కాంట్రాక్ట్ కార్మికులకు ఉపయోగదాయకమైన ఈఎస్ఐ ఆసుపత్రి సదుపాయాల కొరకు, అన్ని సదుపాయాలతో కూడిన ఈఎస్ఐ మల్టీ స్పెషాలిటీ హస్పిటల్, డాక్టర్‌లు, మందులు, అంబులెన్స్ అందుబాటులోకి తీసుకుని వచ్చేందుకు మంత్రి కృషి చేయాలని ఆ వినతిపత్రంలో కోరినట్లు వివరించారు. కార్యక్రమంలో టీఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోటు రంగారావు, బూర్గంపహాడ్ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు తాళ్ళూరి జగదీశ్వరరావు, టీడీపీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## త్రివేణిలో ఏపీజే అబ్దుల్‌కలాం 93వ జయంతి



*లక్ష్మీదేవిపల్లి, అక్టోబర్ 15 - ప్రభాతవార్త*

స్థానిక త్రివేణి పాఠశాల ప్రాంగణంలో భారతదేశపు మిస్సైల్ మ్యాన్ 11వ భారత రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్‌కలాం 93వ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేశారు. అతని జీవనశైలిని ఆదర్శంగా తీసుకొని విద్యార్థిని, విద్యార్థులు, విద్యార్థి దశ నుంచే అలవర్చుకొని ఉన్నత శిఖరాలను అదిరోహించాలని త్రివేణి డైరెక్టర్ గొల్లపూడి జగదీష్ ఉద్బోదించారు. ఈ కార్యక్రమంలో సీఆర్‌వో మురళీకృష్ణ, ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌సింగ్, వైవీ సురేష్, వైస్ ప్రిన్సిపాల్ సౌజన్య, ఫాతిమా పాల్గొన్నారు.

## కల్లోజిని పరామర్శించిన టీయూడబ్ల్యూజే నేతలు



*లక్ష్మీదేవిపల్లి, అక్టోబర్ 15 - ప్రభాతవార్త*

టీయూడబ్ల్యూజే హెచ్ 143 యూనియన్ జిల్లా అధ్యక్షుడు కల్లోజి శ్రీనివాస్ తల్లి కల్లోజి జయమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఆమె మరణవార్త తెలుసుకున్న యూనియన్ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు ఆకుతోట ఆదినారాయణ, రాష్ట్ర నాయకుడు బొల్లం శ్రీనివాస్‌లు హేమచంద్రాపురంలోని ఆయన ఇంటికి వెళ్లి పరామర్శించారు. జయమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూనియన్ కార్యదర్శి మహ్మద్ షఫీ, టెంజు అధ్యక్షుడు వట్టికొండ రవి, హెచ్‌ఎంటీవీ కృష్ణంరాజు, మన తెలంగాణ స్టాఫర్ క్రాంతికుమార్, దిశ శివశంకర్, సాక్షి సంపత్, సూర్య సీమకుర్తి రామకృష్ణ, వార్తా సురేష్, భద్రాద్రి న్యూస్ సైదులు, ప్రజాజ్యోతి అశోక్, కెరటం శ్యాం, జనంసాక్షి పురుషోత్తం, చింతల చిరంజీవి, అఫ్జల్ పఠాన్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా శక్తి కాంగ్రెస్‌తోనే సాధ్యపడుతుంది



*- కాంగ్రెస్ మహిళా జిల్లా అధ్యక్షురాలు తోట దేవీప్రసన్న*

*కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 15 - ప్రభాతవార్త*

మహిళా శక్తి కాంగ్రెస్‌తోనే సాధ్యపడుతుందని కాంగ్రెస్ పార్టీ మహిళా అద్యక్షురాలు తోట దేవీప్రసన్న అన్నారు. మహిళా కాంగ్రెస్ సర్వసభ్య సమావేశం మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో జరిగింది. గత నెల రోజులుగా జరుగుతున్నటువంటి మెంబర్షిప్ డ్రైవ్ జిల్లాలో అద్భుతంగా కొనసాగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా మహిళా అధ్యక్షురాలు తోట దేవీప్రసన్న మాట్లాడుతూ... మహిళా కాంగ్రెస్ సభ్యత్వ ప్రచారం, ఎలా, ఎందుకు అనే సందేహం చాలా మందిలో కలుగుతుందని, దాన్ని నివృత్తి చేయాల్సిన బాద్యత మన పైనే ఉంటదని మహిళా శక్తి గణనీయంగా పెంచడం కోసం ప్రతీ ఒక్కరూ మహిళా కాంగ్రెస్‌లో సభ్యులుగా చేరడం వల్ల ప్రజల సమస్యల పరిష్కార దిశగా పోరాటం చేయడం కోసం, మహిళా సమస్యలను అడిగి తెలుసుకొని వారి పరిష్కార దిశగా అడుగులు వేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో శ్రీలక్ష్మి, అనిత, రాజేవ్వరి, సావిత్రి తదితరులు పాల్గొన్నారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

## ఏరియా ఉద్యోగుల సమస్యలపై జీఎంతో చర్చించిన జనక్ ప్రసాద్



*రుద్రంపూర్, అక్టోబర్ 15 - ప్రభాతవార్త*

ఏరియా జీఎం శాలెంరాజు ఉద్యోగుల సమస్యలపై తెలంగాణ రాష్ట్ర మినిమం వేజెస్ అడ్వైజరీ బోర్డు చైర్మన్, ఐఎన్‌టీయూసీ సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్, ఐఎన్‌టీయూసీ నాయకులు కలిసి చర్చించారు. ఏరియా ఉద్యోగులు పలు సమస్యల గురించి ఐఎన్‌టీయూసీ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ వివరించారు. పిట్ కార్యదర్శి సాగర్ బృందం జనక్ ప్రసాద్‌కు స్వాగతం పలికారు. అనంతరం జిల్లా కార్యాలయం ప్రాంగణంలో ఉన్న అమ్మవారిని దర్శించుకున్నారు. వీకే 7 అనుమతుల విషయం, సత్తుపల్లి ఉద్యోగుల పలు సమస్యలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో నరసింహారెడ్డి, త్యాగరాజన్, వికాస్ యాదవ్, ఆల్బర్ట్, నాగభూషణం, సీతారామరాజు, గౌస్, రాజేశ్వరరావు, సాగర్, లక్ష్మణ్ రాజు, సత్యనారాయణ, బోలె అరవింద్, కుమార్, ప్రసాద్, ఉమర్‌లు పాల్గొన్నారు.

## క్రీడా ప్రాంగణాల్లో వసతులు ఏర్పాటు చేయాలి - క్రీడాశాఖ చైర్మన్ శివసేనారెడ్డిని



## సన్మానించిన కొత్వాల

*పాల్వంచ టౌన్, అక్టోబర్ 15 - ప్రభాతవార్త*

క్రీడా ప్రాంగణాల్లో అన్ని విధాలా సౌకర్యాలు ఏర్పాటు చేయాలని డీసీఎంఎస్ చైర్మన్, రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు క్రీడా శాఖ చైర్మన్‌ను కోరారు. తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి కొత్తగూడెం నియోజకవర్గం పర్యటన సందర్భంగా సీఎం కప్ క్రీడా జ్యోతి ర్యాలీలో చైర్మన్, అధికారులతో పాటు కొత్వాల పాల్గొన్నారు. పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని శ్రీనివాసకాలనీ వద్ద క్రీడా ప్రాంగణంను క్రీడా చైర్మన్ సందర్శించారు. టెన్నిస్ కోర్టును, ఆర్చరీ కోర్టును పరిశీలించారు. ఈ సందర్భంగా కొత్వాల చైర్మన్‌ను సన్మానించారు. పాల్వంచలో స్విమ్మింగ్ పూల్, ఇండోర్ స్టేడియం, వాకింగ్ ట్రాక్, 400 మీటర్ల రన్నింగ్ ట్రాక్ ఏర్పాటు చేయాలని కోరారు., ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ స్పోర్ట్స్ ఆఫీసర్ పరంధామరెడ్డి, వెంకటేశ్వర్లు, యుగంధర్‌రెడ్డి, చీకటి కార్తీక్, కబీర్, అన్నం వెంకటేశ్వర్లు, మహిధర్, కొండం వెంకన్న పాల్గొన్నారు.

# తరలిపోతున్న సన్నబియ్యం...




**పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మిదేవిపల్లి, చంద్రుగొండ**

**- బహిరంగ మార్కెట్‌లో అమ్మేస్తున్న వైనం**
**- ఎంఎల్‌సీ గోడౌన్ నుంచి బ్లాక్ మార్కెట్‌కు సన్నబియ్యం**
**- హమాలీల ద్వారా దందా నడుపుతున్న గోడౌన్ ఇంచార్జి**
**- చూసీచూడనట్లుగా వ్యవహరిస్తున్న ఉన్నతాధికారి**
**- అడ్డూఅదుపు లేకుండా రెచ్చిపోతున్న అధికారి**

కొత్తగూడెం, అక్టోబర్ 15 - ప్రభాతవార్త

"ప్రభుత్వ వసతి గృహాలు, ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీలకు ప్రభుత్వం సన్నబియ్యం సరఫరా చేస్తోంది. అయితే గోడౌన్లకు వచ్చిన బియ్యం మొత్తం స్టాక్‌ను ఆ గోడౌన్ పరిధిలో ఉన్న హాస్టళ్లకు, రేషన్ షాపుల పరిధిలోని పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలకు పంపిస్తుంటారు. అయితే ప్రభుత్వం నుంచి వచ్చిన సన్నబియ్యం విద్యార్థులకు అందకుండానే వారి నోటికాడ కూడును లాక్కొని ఓ అధికారి దందా నడుపుతున్నారు. వచ్చిన బియ్యంలో తన చేతివాటం ప్రదర్శిస్తున్నారు. ఏం మతలబు చేస్తున్నారో ఏమో కాని సన్నబియ్యం మొత్తం దర్జాగా బహిరంగ మార్కెట్‌లో అమ్మేస్తున్నారు., గోడౌన్ ఇంచార్జి దగ్గరుండి మరి కొంతమంది హమాలీలకు అమ్మి వారి ద్వారా బయట మార్కెట్‌లో బస్తాను రూ.1500 నుంచి రూ.1600కు విక్రయిస్తున్నట్లు తెలుస్తోంది. అయితే ఈ దందా మొత్తం ఎన్నో రోజుల నుంచి కొనసాగుతున్నా కానీ అధికారులు కూడా ఎవరు పట్టించుకోవడం లేదు. అధికారులకు ఫిర్యాదు చేస్తే వారే స్వయంగా సదరు ఇంచార్జికి ఫోన్ చేసి నీ మీద కంప్లైంట్ వచ్చింది.. జాగ్రత్తగా చూసుకో, రేపు మీ గోడౌన్‌కు విచారణకు వస్తాం.. స్టాక్ అంతా కరెక్టుగా ఉండేలా చూసుకో అంటూ ముందస్తుగానే సమాచారం ఇచ్చి మరీ విచారణకు వెళ్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.





**- తరలిపోతున్న సన్నబియ్యం...**

"ఇంటి దొంగను ఈశ్వరుడైనా పట్టుకోలేడు... కంచే చేను మెస్తే ఎవరికీ తెలియదు.." అనే సామెతలను మనోడు నిజం చేస్తున్నాడు. ఎందుకంటే చాలా వరకు వసతి గృహాల్లో ఉండే పిల్లలు నిరుపేద, మధ్య తరగతి కుటుంబాలకు చెందినవారే ఉంటారు. తమ తల్లిదండ్రులు, తమ కుటుంబ పరిస్థితులను చూసి దూర ప్రాంతాల నుంచి వసతి గృహాల్లో ఉంటూ విద్యనభ్యసిస్తున్న వారే ఉంటారు. అయితే వారికి మూడు పూటలా సన్నబియ్యంతో పెట్టాలనే ఉద్దేశంతో ప్రభుత్వం గోడౌన్‌లకు సన్నబియ్యం సరఫరా చేస్తుంటే మధ్యలో పందికొక్కుల్లా కొంతమంది అధికారులు తినేస్తున్నారు. అసలు ఎవరికీ అనుమానం రాకుండానే బస్తాల్లో ఉన్న బియ్యం బస్తాల్లోనే మాయం చేసేస్తున్నారు. దీనికి కర్తా కర్మ, క్రియ మొత్తం గోడౌన్‌కు ఇంచార్జిగా వ్యవహరిస్తున్న అధికారే అంటూ పలువురు ఆరోపిస్తున్నారు. ఇదంతా అందరికీ తెలిసే జరుగుతున్నా ఎవరూ కూడా పట్టించుకోవడం లేదు. అయినా ఉన్నతాధికారి కనుసన్నల్లోనే, ఆ అధికారి అండదండలు పుష్కలంగా ఉంటే ఎవరు మాత్రం ఏం చేస్తారు. గుడిలో లింగాన్నే మింగేసే రకం వీళ్లంతా అంటూ పలువురు వారి తీరుపై దుమ్మెత్తి పోస్తున్నారు.

**- బహిరంగ మార్కెట్‌లో అమ్మేస్తున్న వైనం**

జిల్లా కేంద్రం సమీపంలోని లక్ష్మీదేవిపల్లి మండల కేంద్రమైన పాలకేంద్రంలో ఉన్న ఎంఎల్‌సీ గోడౌన్‌లో ఈ దందా జోరుగా సాగుతోంది. జాతీయ రహదారి పక్కనే ఉన్న ఈ గోడౌన్‌లో దర్జాగా ఈ దందా కొనసాగుతున్నా కానీ ఎవరూ కూడా పట్టించుకోకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. గోడౌన్ ఇంచార్జిగా ఉన్న అధికారి బస్తా బియ్యం రూ.800కు హమాలీలకు అమ్మితే, కొంత మంది హమాలీలు ఆ బియ్యాన్ని బయట మార్కెట్‌లో రూ.1500 నుంచి రూ.1600కు అమ్ముతున్నట్లు తెలుస్తోంది. గోడౌన్ ఇంచార్జి దగ్గరుండి బియ్యం విక్రయిస్తున్నాడని, సార్ చెప్పడం వల్లనే తాము అమ్ముతున్నట్లు హమాలీలు చెప్డం కొసమెరుపు. అయితే సన్నం బియ్యం మొత్తం తరలిపోతుంటే ఇక హాస్టళ్లకు, పాఠశాలలకు స్టాక్ ఎలా పంపిస్తున్నారని పలువురు ప్రశ్నిస్తున్నారు. సన్నబియ్యంలో దొడ్డుబియ్యం కలిపి ఏదో గోల్‌మాల్ చేసి పంపిస్తున్నారా, లేక అనుకున్న స్టాక్ కంటే తక్కువ పంపించి వాటితోనే సరిపెట్టుకొమ్మని చెప్తున్నారని అంటు ప్రజలు నిలదీస్తున్నారు. ఒకవేళ అధికారులు రైడింగ్ చేసి బియ్యం పట్టుకున్నా కాని వెంటనే వదిలేస్తార వారే బాహాటంగా చెప్పుకుంటున్నారు. రేషన్ డీలర్ ప్రజల వద్ద నుంచి బియ్యం కొంటున్నారని ఒక వేళ జిల్లా అధికారికి ఫిర్యాదు చేస్తే డైరెక్ట్‌గా రేషన్ డీలర్‌కే సదరు అధికారి ఫోన్ చేసి నీ మీద కంప్లైంట్ ఇచ్చారు, ఈ నంబర్ నుంచి మాకు ఫోన్ వచ్చింది అంటూ ఎవరైతే ఫిర్యాదు చేస్తారో వారి నంబర్‌ను ఇచ్చి మరీ డీలర్‌తో ఫోన్ చేయిస్తున్నట్లు తెలుస్తోంది. డైరెక్టుగా ఇలా జరుగుతోంది అంటూ అధికారికి ఫోన్ చేస్తే వారంతా ఒక్కటే కాబట్టి ఒకరికొకరు ఫోన్లు చేసుకొని ఇలాంటి విషయాలు బయటికి రాకుండా ఏదో ఒకటి చేయండి అంటూ చెప్పుకుంటున్నట్లు పలువురు చర్చించుకుంటున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి సన్నబియ్యం తరలి పోకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

ఈ విషయమై గోడౌన్ ఇంచార్జి రవిని వివరణ కోరగా... గోడౌన్‌కు కిందపడిపోయిన బియ్యాన్ని హమాలీలకు ఇవ్వడం జరిగిందని చెప్పడం కొసమెరుపు.

**- విచారణ చేస్తాం : డీఎస్‌వో వివరణ...**

గోడౌన్ నుంచి బియ్యం మాయమవుతున్న విషయంపై విచారణ చేస్తాం. బుధవారం తానే స్వయంగా గోడౌన్‌ను సందర్శించి స్టాక్ రిజిస్టర్, బయటికి పంపిస్తున్న బియ్యం రిజిస్టర్, ఏదైనా గోల్‌మాల్ జరుగుతుందా లేదా అనే విషయాలను క్షుణ్ణంగా పరిశీలించి అవినీతి అక్రమాలు జరిగితే చర్యలు తీసుకుంటాం.

## సనాతన ధర్మాన్ని కాపాడాలని వృద్ధుడు స్కూటర్ యాత్ర

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



భారతదేశ సనాతన ధర్మాన్ని కాపాడాలని, భగవద్గీత సంస్కృతం భాషలపై ప్రచారం చేయడానికి హైద్రాబాద్‌కు చెందిన 76 యేండ్ల వయస్సు కలిగిన నారాయణం వెంకట్‌రెడ్డి దేశం మొత్తం స్కూటర్‌పై తిరిగేందుకు భీష్మించాడు. ఈ నెల 13వ తేదీన హైద్రాబాద్‌లో ఎంపీ రఘునందన్‌రావు జెండాను ఊపి స్కూటర్ యాత్రను ప్రారంభించగా, మంగళవారం భద్రాచలం చేరుకుని శ్రీసీతారామచంద్రస్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వెంకట్‌రెడ్డి ప్రభాతవార్తతో మాట్లాడుతూ ... దేశం మొత్తం 500ల రోజులలో లక్ష కిలోమీటర్లు తిరగాలని సంకల్పం పెట్టుకున్నట్లు, భద్రాద్రి రాముల వారి దర్శనం అనంతరం విజయనగరం, విశాఖపట్నం, తిరుమల తిరుపతి, తమిళనాడు, కర్ణాటక, మహారాష్ట్ర, జమ్మూకాశ్మీర్ వంటి రాష్ట్రాలన్ని తిరుగుతూ ప్రముఖ ఆలయాలను దర్శించుకుంటానని తెలిపారు. అదేవిధంగా తమ బృందంచే ప్రస్తుతం హైద్రాబాద్‌లో ఆన్‌లైన్ ద్వారా 500ల మంది విద్యార్థులకు సంస్కృతం నేర్పుతున్నట్లు తెలిపారు.

## కిసాన్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్ష హోదా నుంచి తొలగింపు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

భద్రాద్రికొత్తగూడెం జిల్లా కిసాన్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడిగా పనిచేస్తున్న దుమ్ముగూడెం మండలం సీతారాంపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు దర్శి సాంబశివరావును పదవి నుంచి తొలిస్తున్నట్లు కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ఏలూరు కోటేశ్వరరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉపాధ్యక్షుడిగా పనిచేసిన దర్శి సాంబశివరావుపై వ్యతిరేకంగా అనేక ఫిర్యాదులు వచ్చాయని, పార్టీ నాయకులకు వ్యతిరేకంగా, పార్టీకు వ్యతిరేకంగా పనిచేస్తున్నట్లు నియోజకవర్గంలోను, జిల్లా పార్టీ కార్యకర్తల్లోను అంతరాయం కల్పిస్తున్నట్లు వెల్లడైందని, వెంటనే దర్శి సాంబశివరావు పదవిని రద్దు చేసి పదవి నుంచి తొలగించినట్లు ఆయన ప్రకటించారు.

## తాలిపేరు చివరి భూములకు సాగునీరు అందించాలి

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

తాలిపేరు ప్రథమ ఎడమ కాలువ ద్వారా దుమ్ముగూడెం మండలంలోని వైట్ నాగారం గ్రామంలో ఆయకట్టు చివరి భూములకు సాగునీరు అందించేలా చర్యలు చేపట్టాలని సీపీయం పార్టీ మండల కార్యదర్శి కారం పుల్లయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వైట్ నాగారం సీపీయం పార్టీ 9వ శాఖ మహాసభ వేల్పుల చెలమయ్య అధ్యక్షతన మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా కారం పుల్లయ్య పాల్గొని మాట్లాడుతూ .. గ్రామంలో సాగునీటితో పాటు మంచినీటి సమస్య తీవ్రంగా ఉందని ప్రభుత్వ సంబంధిత అధికారులు చర్యలు చేపట్టి సాగు, త్రాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే అంజిపాక గ్రామ 9వ శాఖ మహాసభ కొర్సా చిలకమ్మ అధ్యక్షతన జరిగింది. ఈ సభలో మండల కార్యదర్శి కారం పుల్లయ్య పాల్గొని మాట్లాడుతూ .. పోడు భూములకు పట్టాలు పొందిన గిరిజన రైతాంగానికి త్రిఫేజ్ విద్యుత్ సౌకర్యం కల్పించాలని, సున్నంబట్టి నుంచి కొత్తపల్లి వరకు ప్రగళ్ళపల్లి లిఫ్ట్ ఇరిగేషన్‌ను అభివృద్ధి చేసి సాగునీరు అందించాలని ఆయన డిమాండ్ చేశారు. సీపీయం పార్టీ పూర్వవైభవానికి కార్యకర్తలంతా సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉబ్బా చిన్నారావు, కాక కామయ్య, ముర్రం వెంకటేశ్వర్లు, సోయం మాయమ్మ, బాబురావు, సింగయ్య, కనకమ్మ, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.



## వెంకటేశ్వర్లుకు ఘన నివాళులు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం మండల సీనియర్ రిపోర్టర్ పూదోట సూరిబాబు సోదరుడు అయిన సూదోట వెంకటేశ్వర్లు (63) మంగళవారం అనారోగ్యంతో మృతిచెందారు. మృతదేహాన్ని దుమ్ముగూడెం తహసిల్దార్ మామిడి అశోక్‌కుమార్, మాజీ జడ్పీటీసీ తెల్లం సీతమ్మలు, చిన్నబండిరేవు గ్రామంలో వెంకటేశ్వర్లు మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. మృతుని కుటుంబానికి సానుభూతిని, సంతాపాన్ని తెలిపారు. నివాళులు అర్పించిన వారిలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు, పలువురు జర్నలిస్టులు, తదితరులు పాల్గొన్నారు.

## దళిత హిందూ సంఘ రాష్ట్ర నాయకుడు వెంకటరాజు మృతి

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దళిత హిందూ వెల్ఫేర్ సొసైటీ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు, బీజేపీ నాయకుడు, రేగుబల్లి గ్రామానికి చెందిన జెట్టి వెంకటరాజు (65) అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం రాత్రి మృతిచెందాడు. మృతుడు వెంకట్‌రాజు కొంతకాలంగా కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతూ చికిత్సలు పొందుతున్నారు. ఈ క్రమంలో అతని ఆరోగ్య పరిస్థితి విషమించడంతో మృతిచెందాడు. అతని మృతిపట్ల పలువురు దుమ్ముగూడెం మండల వివిధ పార్టీలకు చెందిన రాజకీయ నాయకులు, మాజీ ప్రజాప్రతినిదులు సంతాపాన్ని, సానుభూతిని వ్యక్తం చేశారు. అలాగే బీజేపీ పార్టీ నాయకులు రేగుబల్లి గ్రామంలోనే జెట్టి వెంకట్‌రాజు మృతదేహాన్ని సందర్శించి వారి కుటుంబానికి సానుభూతిని, సంతాపాన్ని తెలిపారు.




మధిర, బోనకల్, చింతకాని, ఎర్రుపాలెం, ముదిగొండ

# అక్రమ ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు

## - డిప్యూటీ సీఎం ఆదేశాలతో ప్రకటనలు చేసిన పోలీసులు

*మధిర అక్టోబర్ 15, ప్రభాతవార్త :*

ఇసుక అక్రమ రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని మధిర సర్కిల్ పరిధిలోని ఎస్‌హెచ్‌వోలు మంగళవారం పత్రిక ప్రకటనలు విడుదల చేశారు. మధిర సర్కిల్లోని మధిర టౌన్ మధిర రూరల్ ,బోనకల్, ఎర్రుపాలెం పోలీస్ స్టేషన్ల పరిధిలో నిబంధనలు ఉల్లంగిస్తూ, అందుబాటులో ఉన్న వైరా కట్టలేరు, మున్నేరు నదుల నుండి అర్ధరాత్రి, పగలు ఎటువంటి అనుమతులు లేకుండా కొనసాగుతున్న ఇసుక దందాపై ఎట్టకేలకు పోలీసులు కొరడా జుళిపిస్తామంటూ ప్రకటనలు చేయడం పట్ల మాఫియాగా మారిన అక్రమార్కులకు ప్రత్యక్షంగా హెచ్చరికలు జారీ చేసినట్లయింది. గతంలోనూ, ప్రత్యేకించి వర్షాకాలంలో కొత్తగా వచ్చి చేరిన ఇసుకను గడిచిన రెండు నెలల కాలంగా పర్యవేక్షణ అధికార యంత్రాంగం కళ్ళు గప్పి వందల కొద్ది ట్రిప్పులు బహిరంగంగానే తరలించకపోవుతున్న పరిస్థితులపై ప్రభాతవార్త కథనాలకు స్పందించిన సీఐమధు కట్టడికి కొంత చర్యలు చేపట్టడం జరిగింది.అయినప్పటికీ రాజకీయ జోక్యంతో పాటు ఆరితేరిన మాఫియా వ్యవహారాలతో ఇసుకను అక్రమంగా అమ్ముకోవడమే జీవనంగా మార్చుకున్న కొంతమంది ఈ వ్యవహారాను పట్టించేకోకుండా తమ పని తాము చేసుకోవడం అధికారులన మభ్యపెట్టే ప్రయత్నాలు చేస్తుండడం జరుగుతూనే ఉంది. అయితే ప్రభాతవార్త కథనాలను దృష్టిలో పెట్టుకున్న డిప్యూటీ సీఎం మధిర శాసనసభ్యులు మల్లు భట్టి విక్రమార్క దసరా పండుగ సందర్భంగా మధిరలో మూడు రోజులపాటు పలు అంశాలపై వివిధ శాఖల అధికారులతో సమావేశాలు నిర్వహించారు. ఈ క్రమంలో అక్రమ ఇసుక అంశంపై మధిర నియోజకవర్గ పరిధిలోని మధిర , ఎర్రుపాలెం, బోనకల్లు, చింతకాని, ముదిగొండ మండలాల ఎస్‌హెచ్‌వోలను తన కార్యాలయానికి పిలిపించి అక్రమ ఇసుక అంశంపై దృష్టి సారించాలని, ప్రభుత్వ ఆదాయానికి గండి పడే విధంగా జరుగుతున్న ఈ వ్యవహారంపై చర్యలు తీసుకోవాలని ఆదేశాలు ఇవ్వడం జరిగినట్లు సమాచారం. దీంతోపాటు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న అభివృద్ధి పథకాలు ఇందిరమ్మ గృహ నిర్మాణాలు ఇతర కార్యక్రమాలకు అవసరమైన మేరకు ఇసుకను అందుబాటులో ఉంచుకోవాల్సిన అవసరాన్ని రెవిన్యూ మైనింగ్ అధికారులకు పరోక్షంగా పోలీసు అధికారులకు వివరించిన ఆయన నియోజకవర్గ పరిధిలో అందుబాటులో ఉన్న వనరులను దుర్వినియోగం చేసే పరిస్థితులను చక్కదిద్దేందుకు చర్యలు తీసుకోవాలని సున్నితంగా హెచ్చరించినట్లు సమాచారం. దీంతో ఆలస్యంగా సమాలోచనలు చేసిన అధికార యంత్రాంగం ఆ దిశగా నియంత్రణ చర్యలకు అడుగులేస్తుండగా, పోలీస్ శాఖ పత్రిక ప్రకటనలు విడుదల చేయడం గమనార్హం. అయితే ఇప్పటికీ అనుమతించిన కొన్ని రేవుల్లో కూపన్ల పేరుతో తమ తెలివితేటలను ఉపయోగిస్తూ ఒక్క కూపన్‌తో నాలుగు ట్రిప్పులు ఇసుకను తరలించుకునే విధంగా వ్యవహారాను చక్కదిద్దుకోవడం జరుగుతుందని తెలుస్తుంది.మధిర నియోజకవర్గంలో త్వరలో చేపట్టనున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు ఇందిరమ్మ ఇండ్లు అంతర్గత రహదారుల నిర్మాణాల కోసం ఉపయోగపడే విధంగా డిప్యూటీ సీఎం ఇచ్చిన ఆదేశాలను అధికారులు ప్రకటనలకే పరిమితం చేస్తారా లేక నియంత్రణ చర్యలపై దృష్టి సారిస్తారా అనేది వేచి చూడాల్సిందే.

## రాజకీయాలకతీతంగా ఇందిరమ్మ కమిటీలు ఏర్పాటు చేయాలి

*ఎర్రుపాలెం, అక్టోబర్ 15, ప్రభాతవార్త:*

గ్రామాల్లో రాజకీయాలకతీతంగా ఇందిరమ్మ కమిటీలను ఏర్పాటుచేయాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భీమవరం గ్రామంలో మంగళవారం జరిగిన ఆపార్టీ సమావేశంలో మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు అనేక వాగ్ధానాలను ప్రకటించిందని, ఏఒక్క వాగ్ధానాన్ని అమలుపర్చలేక చతికల పడిందని ఎద్దేవా చేశారు. గత ప్రభుత్వ పాలనలో పదేళ్ల నుంచి ఇళ్ల కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారని, ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో ఎటువంటి రాజకీయ జోక్యం లేకుండా పేద ప్రజలకు నిష్పక్షపాతంగా ఇళ్లు మంజూరు చేయాలని కోరారు. రైతు రుణమాఫీకి అనేక షరతులు విధించి రైతులకు రుణమాఫీ అందించలేదని, రైతులకు పెట్టుబడి సాయం కింద వర్షాకాలం పంటలకు ఇవ్వాల్సిన రైతు భరోసా ఇవ్వలేకపోయిందని ఆరోపించారు. పార్టీ నాయకులు గ్రామాల్లో ఉన్న సమస్యల పరిష్కారం కోసం ప్రణాళికలు తయారుచేసుకొని పోరాటాలు ఉధృతం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బండి రమేష్, చింతలచెర్వు కోటేశ్వరరావు, దివ్వెల వీరయ్య, గొల్లపూడి కోటేశ్వరరావు, నల్లమోతు హన్మంతరావు, ఆంగోతు వెంకటేశ్వర్లు, సగ్గుర్తి సంజీవరావు, పెసరమల్లి ఇమెలమ్మ, జార్జి, టెన్నీసన్, షేక్.నాగూల్‌మీరా, రామిశెట్టి సురేష్, షేక్.లాల, తిరుపతిరావు పాల్గొన్నారు.

## డ్రైనేజీ నిర్మాణానికి నిధులు మంజూరుకు కృషి చేసిన పొట్ల

*కొణిజర్ల,అక్టోబర్ 15,, ప్రభాతవార్త :*

మండలంలోని తీగల బంజర గ్రామానికి చెందిన సీనియర్ భారత రాష్ట్ర సమితి పార్టీ జిల్లా నేత పొట్ల శ్రీనివాసరావు సతీమణి మాజీ జడ్పీటీసీ సభ్యురాలు పోటన్ల కవితలు ఇచ్చిన మాటను మంగళవారం నిలుపుకొని డ్రైనేజీ పనులను ప్రారంభించారు. గత రంజాన్ మాసం సందర్బంగా మజీద్ వద్దకు వెళ్ళినటువంటి పొట్ల దంపతులకు ముస్లీం సోదరులు తమ మసీదు ముందు డ్రైనేజీ లేక ఇబ్బందులు పడుతున్నామని వారి దృష్టికి తీసుకెళ్లారు. గతంలో ఇచ్చిన హామీ మేరకు వారు మంగళవారం జడ్పీటీసీ ప్రత్యేక నిధులు కేటాయించే విధంగా కృషి చేసి డ్రైనేజజీ పనులు ప్రారంభించారు. ఇటువంటి నిబద్ధత గల మాట మీద నిలబడే నాయకులు మాలాంటి గ్రామంలో ఉండటం చాలా ఆదృష్టంగా భావిస్తున్నామని, ఇంకా గొప్ప స్ధాయికి వెళ్ళాలని ఆయురారోగ్యాలతో ఉండాలని ముస్లీం సోదరులు ఆకాంక్షించారు. తమ మసీదు ముందు ఇచ్చిన మాట ప్రకారం నిధులు మంజూరు చేసే విధంగా కృషి చేసి పనులు ప్రారంభించడం పట్ల వారు వర్షం వ్యక్తం చేస్తూ వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మజీద్ కమిటీ అద్యక్షులు షేక్ నాగుల్‌మీరా, కమిటీ సభ్యులు అబ్దుల్ పాషామెయిన్, మాజీ సర్పంచ్ నువ్వు నవత, లాల్‌సింగ్, మొలనా సద్దాం, తదితరులు పాల్గొన్నారు.

## ట్రాన్స్‌కో రూరల్ ఏఈకి సన్మానం



*మధిరరూరల్, అక్టోబర్ 15, ప్రభాతవార్త:*

విద్యుత్ శాఖలో మధిర రూరల్ సెక్షన్ ఏఈగా సుదీర్ఘకాలం పనిచేసి ఖమ్మం అర్బన్ సెక్షన్‌కి బదిలీపై వెళ్తున్న కె.నాగేశ్వరరావును సిబ్బంది ఘనంగా సన్మానించారు. మంగళవారం జరిగిన సన్మాన సభలో వైరా డివిజన్ డీఈ హీరాలాల్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ వినియోగదారులకు అన్నివేళలా అందుబాటులో ఉండి నిరంతరం విద్యుత్ సరఫరాకు ఎక్కడా లోటు లేకుండా విధి నిర్వహణలో నాగేశ్వరరావు అందరి మన్ననలు పొందారని పేర్కొన్నారు. అనంతరం నాగేశ్వరరావు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ట్రాన్స్‌కో ఏడీఈ అనురాధ, సిబ్బంది పాల్గొన్నారు.

## అక్రమంగా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు

*మధిరరూరల్, అక్టోబర్ 15, ప్రభాతవార్త:*




ఎవరైనా అక్రమంగా ఇసుకను రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని మధిర టౌన్ ఎస్ఐ ఎన్.సంధ్య హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇసుక రవాణాను పూర్తిగా నిషేధించామని, అనుమతులు లేకుండా నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవన్నారు. ఎటువంటి కూపన్లు అనుమతుల కింద పరిగణలోకి తీసుకోబడవని, ఎవరైనా ఇసుకతో పట్టుబడితే కేసు నమోదు చేసి వాహనాన్ని సీజ్ చేయటం జరుగుతుందన్నారు.

## పత్తి కొనుగోలుకు ఏర్పాటుకు సన్నహాలు

*కారేపల్లి, అక్టోబర్ 15, ప్రభాతవార్త :*

కారేపల్లిలో శ్రీలక్ష్మీ ప్రియ కొటాక్ జిన్నింగ్ మిల్లులో వ్యవసాయ మార్కెట్ కమిటీ సీపీఐ ఆధ్వర్యంలో పత్తి కొనుగోలుకు అధికారులు సలహాలు చేస్తున్నారు. మంగళవారం జిన్నింగు మిల్లు వద్ద అధికారులు సమీక్ష నిర్వహించారు. గతంలో ఇదే మిల్లు ద్వారా పత్తి కొనుగోలు చేసిన అధికారులు ఈ ఏడాది కూడా పత్తి కొనుగోలుకు సన్నాహాలు చేస్తున్నారు. రైతులకు ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర రూ. 7521లు పత్తి కొనుగోలు చేసేందుకు ఏర్పాట్లు పూర్తిచేసినట్లు అధికారులు తెలిపారు.

## కోణార్క్ ఎక్స్‌ప్రెస్‌లో గంజాయి పట్టివేత



*మధిర అక్టోబర్ 15, ప్రభాతవార్త :*

భువనేశ్వర్ నుండి ముంబైకి వెళ్తున్న కోణార్క్ ఎక్స్‌ప్రెస్ రైల్లో మంగళవారం ఎక్సైజ్ శాఖ నిర్వహించిన తనిఖీలలో సుమారు 10 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు ఎక్సైజ్ సీఐ జంపాల రామ్మూర్తి తెలిపారు. ఈ మేరకు ఆయన తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో స్వాధీనం చేసుకున్న ఎండు గంజాయిని చూపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైలు మార్గం ద్వారా అంతరాష్ట్ర సరిహద్దులను దాటూతూ గంజాయిని అక్రమ రవాణా చేస్తున్న విషయమై కట్టుదిట్టమైన తనిఖీలను చేపడుతున్నట్లు తెలిపారు. ఆకస్మిక తనిఖీలలో భాగంగా జరుగుతున్న రైళ్లలో రైడ్స్‌లో లభ్యమవుతున్న గంజాయికి సంబంధించి నిందితులు ఎవరు పట్టుపడడం లేదని తెలిపారు. ఇప్పటి వరకు 42 కేసులను నమోదు చేయడం జరిగిందని ఇరువురు నిందితులను గతంలో ఒక కేసులో అదుపులోకి తీసుకోవడం జరిగిందని సీఐ వెల్లడించిరు. ప్రజలు విశ్వసనీయ సమాచారం తమకు అందిస్తే తప్పనిసరిగా దాడులు నిర్వహించి నిందితులను అదుపులోకి తీసుకుంటామని ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మధిర ఎక్సైజ్ సర్కిల్ ఎస్సైలు సిబ్బంది ఉన్నారు. ఈ రోజు ఎక్సైజ్ సీఐ రామ్మూర్తి ఆధ్వర్యంలో కోణార్క్ ఎక్స్‌ప్రెస్ లో ఆకస్మిక తనిఖీలు చేపట్టడం జరిగిందని ఈ తనిఖీల్లో సుమారు 10 కేజీలు గంజాయిని స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేయడం జరిగిందని ఎక్సైజ్ సీఐ రామ్మూర్తి తెలిపారు.

## మత్తు పదార్ధాలకు దూరంగా ఉండండి ఎక్సైజ్ సీఐ

*మధిర అక్టోబర్ 15, ప్రభాతవార్త :*



యువతతో పాటు సమాజంలోని కొందరు మత్తు పదార్ధాలకు బానిసలుగా మారుతున్నారని, మధిర ఎక్సైజ్ సీఐ జంపాల రామ్మూర్తి ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం మధిరలోని డ్రగ్ అడిక్షన్ సెంటర్లో నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మత్తు పదార్ధాలకు బానిసలుగా మారడం వలన అనారోగ్యంతో పాటు ప్రాణాపాయ పరిస్థితులు ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు. వీటిని విడనాడడంతోపాటు సమాజంలో తోటి వారికి వీటి వలన జరిగే దుష్ప్రభావాలను తెలపడం ద్వారా సమాజానికి హేతువుగా మారుతున్న పరిస్థితుల నుండి దూరం చేయాలని సీఐ కోరారు. ఈ సెంటర్లో స్వస్థత పొందుతున్న వివిధ ప్రాంతాలకు చెందిన వారికి అవగాహన కల్పించారు.

## కోట మైసమ్మ ఆలయం హుండీల లెక్కింపు

*కామేపల్లి, అక్టోబర్ 15 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం కొత్త లింగాల కోట మైసమ్మ ఆలయం హుండీలను మంగళవారం లెక్కించారు.దేవాదాయ, ధర్మాధాయ శాఖ ఆధ్వర్యంలో హుండీలను లెక్కించారు.ఖమ్మం విభాగం ఇన్సిపెక్టర్ ఎం.అనిల్‌కుమార్ పర్యవేక్షణలో ఆలయ నిర్వహణాధికారి ఎస్.శేషయ్య సమక్షంలో హుండీలను లెక్కించగా రూ.35,421లు రావడం జరిగిందని తెలిపారు.దసరా పండుగ రోజున పూజా టికెట్‌లపై రూ.13,850లు రావడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ బి.వరప్రసాద్, పూజారి బి.పుల్లయ్యశర్మ, సిబ్బంది, భక్తులు జి.నర్సింహారెడ్డి, మల్లెంపాటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలి

## మణుగూరు పీఎంహెచ్ హాస్టల్, ఆశ్రమ స్కూళ్లను పరిశీలించిన ఐటీడీఏ పీవో రాహుల్

<u>*మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్15 :*</u>

దసరా సెలవులకు ఇళ్లకు వెళ్లి తిరిగి వచ్చిన విద్యార్థుల ఆరోగ్య స్థితిగతలపట్ల ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని భద్రాచలం ఐటీడీఏ పీవో బి.రాహుల్ అన్నారు. ఆయన మంగళవారం మణుగూరు మండలంలోని పీహెచ్ఎం హాస్టల్, ఆశ్రమ స్కూళ్లను సందర్శించి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు సొంత గ్రామాలకు వెళ్లి చదువుకునే పాఠశాలలకు చేరుకున్నందున వాతావరణ మార్పుల వల్ల అనారోగ్యానికి గురయ్యే అవకాశం ఉన్నందున తప్పనిసరిగా వారి ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టాలని అన్నారు. విద్యార్థులు సెలవులకు ఇంటికి వెళ్లి స్కూల్‌కు రానిపక్షంలో వారి గ్రామాలకు ఉపాధ్యాయులు వెళ్లి విద్యార్థులు పాఠశాలకు వచ్చే విధంగా చూడాలన్నారు. మెను ప్రకారం భోజనం అందజేయాలన్నారు. ప్రత్యేకంగా ప్రతిరోజు డార్మెంటరీ, తరగతి గదులు, డైనింగ్ హాల్ శుభ్రం చేయాలని అందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీడీ ట్రైబల్ వెల్ఫేర్ మణెమ్మ, ఏటీడీవో అశోక్‌కుమార్, వార్డెన్లు, హెచ్ఎంలు పాల్గొన్నారు.





# జిల్లాలో బాణాసంచా దుకాణాలకు అనుమతి

## ఈ నెల 25వ తేదీ నాటికి దరఖాస్తులు

<u>**క్రైమ్ ఖమ్మం అక్టోబర్ 15, ప్రభాతవార్త :**</u> జిల్లా వ్యాప్తంగా బాణసంచా దుకాణాలు ఏర్పాటుకు అనుమతిస్తున్నట్లు జిల్లా పోలీస్ కమీషనర్ సునీల్‌దత్ తెలిపారు. మంగళవారం ఈ మేరకు పోలీస్ కమీషనరేట్ కార్యాలయం నుంచి ప్రకటన విడుదల చేశారు. ప్రతి ఏటా ఆనవాయితీగా వస్తున్న దీపావళి పండుగను దృష్టిలో పెట్టుకొని తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. పోలీస్ శాఖ నగరపాలక శాఖ అగ్నిమాపక శాఖల సమన్వయంతో ముందుకెళ్లాలని సూచించారు. జిల్లాలో అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో బాణసంచా దుకాణాలు పెట్టుకోవలసిన వ్యాపారులు తప్పనిసరిగా అనుమతి పొందాలని కోరారు. ఈ నెల 25వ తేదీ కల్లా పూర్తి చేసిన దరఖాస్తులను సంబంధిత పత్రాలతో దరఖాస్తు అందజేయాలని వివరించారు. దీపావళి పండుగను పురస్కరించుకొని ఏర్పాటుచేసే బాణసంచా దుకాణాల్లో నియమనిబంధనలు ఖచ్చితంగా పాటించాలన్నారు. ఈ మూడు శాఖల సమన్వయంతో నిర్దేశించిన ప్రదేశంలో మాత్రమే అనుమతితో దుకాణాలను ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. బాణసంచా విక్రయించే వ్యాపారులతో పాటు టపాకాయలు కాల్చే ప్రజలు కూడా తగిన జాగ్రత్తలు పాటించాలని ఎలాంటి ప్రమాదాలు చోటు చేసుకోకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. దుకాణాల కోసం దరఖాస్తు ఎఇ..5 ఫామ్ సెల్ఫ్ అఫిడవిట్, చలాన రశీదు, ఆధార్ కార్డు ఫోటోతో జతపరిచి పోలీస్ కమీషనర్ కార్యాలయంలో అందజేయాల్సి ఉంటుందని చెప్పారు. ఎవరైనా అనుమతి లేకుండా బాణాసంచా నిల్వచేసిన, తయారు చేసిన చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. దీపావళి సందర్భంగా ప్రశాంత వాతావరణంలో బాణాసంచ దారులు ముందస్తుగా ఎటువంటి ప్రమాదాలు సంభవించకుండా చూసుకోవాలన్నారు.

# కొత్త బొగ్గు గనులు ఏర్పాటు చేయాలి

## మంత్రి పొంగులేటికి ఐఎఫ్‌టీయూ నాయకుల వినతి

<u>*మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్15 :*</u>

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో కొత్త గనుల ఏర్పాటుకు, మణుగూరు ఓసీ, పీకేఓసీ గనుల విస్తరణకు అనుమతులు మంజూరు చేయాలని, మణుగూరు పట్టణ వరద ముంపు నివారణకు చర్యలు



చేపట్టాలని కోరుతూ ఏరియా ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో మంగళవారం రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, ఐఎఫ్‌టీయూ నాయకులు అంగోతు మంగీలాల్, ఎం.హత్తిరాం, రమేష్, అనూష, అలివేలి, మేరి, లక్ష్మీ, నిర్మల, సుశీల, ఉపేంద్ర, శ్రీరాములు, రామకృష్ణ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# విలేకరులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలి

## మంత్రి పొంగులేటికి టీయూడబ్ల్యూజే(ఐజేయూ) వినతి

<u>*మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్15 :*</u>

పినపాక నియోజకవర్గంలోని ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా విలేకరులకు ఇందిరమ్మ ఇళ్లు, ఇంటి స్థలాలు మంజూరు చేయాలని కోరుతూ టీయూడబ్ల్యూజే (ఐజేయూ) పినపాక నియోజకవర్గ అధ్యక్షులు పి.చంద్రశేఖర్ ఆధ్వర్యంలో మంగళవారం విలేకరులు రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, యూనియన్ సభ్యులు, జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా సేవలకు అడ్డుపడుతున్నారు..

## - వాటర్ ప్లాంట్ నిర్మాణం అడ్డుకోవడం సరికాదు
## - నిరసన దీక్ష చేపట్టిన వార్డు ప్రజలు
## - వెంటనే పనులు చేపట్టాలి : కౌన్సిలర్ శ్రీవల్లి

<u>*కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 15 - ప్రభాతవార్త*</u>

వార్డు ప్రజలకు ఉపయోగపడే పనులు చేస్తే కొంత మంది అడ్డుపడుతున్నారని, కావాలనే పనులను అడ్డుకొని జరగనీయడం లేదని, తాగునీటికి ఇబ్బందులు పడుతున్న వార్డు ప్రజలకు వాటర్ ప్లాంట్ నిర్మాణంతో తాగునీరు అందించాలనే ఆలోచనకు అడ్డుకోవడం అమానుషమని మున్సిపాలిటీ పరిధిలోని 36వ వార్డు కౌన్సిలర్ బీమా శ్రీవల్లి అన్నారు. మున్సిపల్ పరిధిలోని 36వ వార్డులో నిర్మాణం చేపడుతున్న వాటర్ ప్లాంట్ నిర్మాణం సింగరేణి, మున్సిపల్ అధికారులు అడ్డుకున్న తీరును తీవ్రంగా తప్పుబట్టారు. వెంటనే అనుమతి ఇవ్వాలని వార్డు కౌన్సిలర్ స్థానిక మహిళలతో కలిసి దీక్ష చేపట్టారు. కొత్తగూడెం రైతు బజార్ వద్ద నూతనంగా నిర్మిస్తున్న వాటర్ ప్లాంట్ విషయంలో అధికారులు అత్యుత్సాహం ప్రదర్శిస్తున్నారని తెలిపారు. మున్సిపల్ పరిధిలోని 36వ వార్డు కూలీలైన్ రైతు బజార్ ఏరియా వద్ద సింగరేణి స్థలంలో జరుగుతున్న వాటర్ ప్లాంట్ నిర్మాణాన్ని సింగరేణి రక్షణ సిబ్బంది అడ్డుకోవడాన్ని నిరసిస్తూ మంగళవారం ఈ దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడతూ... ప్రజల కోసం వాటర్ ప్లాంట్ నిర్మాణం చేపడితే సింగరేణి అధికారులు అడ్డుకుంటున్నారని, ఇది తగదని అన్నారు. వాటర్ ప్లాంట్ నిర్మాణం గత రెండు సంవత్సరాల క్రితం ప్రారంభమైన నాటి నుంచి కొంత మంది దీనిపై సింగరేణి అధికారులకు ఉద్దేశపూర్వకంగా ఫిర్యాదులు చేస్తున్నారని ఆరోపించారు. విషయ అవగాహన లేకుండా సింగరేణి రక్షణ సిబ్బంది అడ్డుపడుతున్నారని తెలిపారు. గతంలో జిల్లా కలెక్టర్‌గా పనిచేసిన అనుదీప్ వాటప్ ప్లాంట్ నిర్మాణానికి డీఎంఎఫ్ నిధులు కేటాయించారని, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర కొంత నిధులు అందజేశారని మొత్తం రూ.15 లక్షల వ్యయంతో ఈ పనులు జరుగుతున్నాయన్నారు. ప్రభుత్వ నిధులతో ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు పూనుకుంటే అడ్డుకుంటున్నారని వాపోయారు. వాటర్ ప్లాంట్ నిర్మాణ పనులు కొనసాగించేందుకు అనుమతి ఇవ్వాలని, లేకుంటే పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని హెచ్చరించారు. వార్డు ప్రరజలతో ఆందోళన చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సుమలత, లావణ్య, స్రవంతి, రాజేశ్వరి, నాగమణి, జయశ్రీ, సుజాత, రాంమూర్తి, మనోహర్, దామరకొండ మల్లయ్య, పవన్, గణేష్‌లు పాల్గొన్నారు.

**- అధికార పార్టీలోని వర్గ విబేధాలే నిర్మాణం నిలిచిపోవడానికి కారణమా.?**

అధికార పార్టీలోని అంతర్గతంగా నాయకుల మధ్య చోటు చేసుకున్న ఆదిపత్య పోరుతోనే వాటర్ ప్లాంట్ నిలిచిపోయినట్లుగా తెలుస్తోంది. ఇటీవల బీఆర్ఎస్ పార్టీ నుంచి గెలిచిన కొంత మంది కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీలో చేరారు. గతంలో పట్టణంలోని ఓ వార్డులో అనధికారికంగా అధికారుల అనుమతి లేకుండానే ఓ కౌన్సిలర్ భర్త గాజులరాజం బస్తీలో వాటర్ ప్లాంట్ నిర్మాణం చేపట్టారు. ఈ అంశంపై కొంత మంది నాయకులు కమీషనర్‌కు ఫజర్యాదు చేయగా అనుమతి లేకుండానే ప్రధాన రోడ్డు పక్కన నిర్మాణం చేయడం తగదని సదరు కౌన్సిలర్ భర్తను హెచ్చరించి నిర్మాణానిన కూల్చివేశారు. ఇతక ప్రస్తుతం అధికార పార్టీలో చేరిన కౌన్సిలర్ బీమా శ్రీవల్లి, కౌన్సిలర్ భర్త 36వ వార్డులోని రైతుబజార్ సమీపంలోని నాటి కలెక్టర్, గతంలో పనిచేసిన మంత్రి, ప్రస్తుత రాజ్యసభ సభ్యులకు విన్నవించి గతంలోనే నిధులు మంజూరు చేయించుకున్నారు. నిర్మాణం సైతం మొదలుపెట్టారు. దీనిపై ఇటీవల అధికార పార్టీలో చేరిన ఓ చోటా నాయకుడు రైతుబజార్‌లోని ఓ గల్లీని ఆక్రమించగా ఈ అంశంపై కలెక్టర్, మున్సిపల్ అధికారులకు సంబంధిత అధికార పార్టీ నాయకులే ఫిర్యాదు చేసినట్లు తెలుస్తోంది. దీంతో ఇటీవల అధికార పార్టీలో చేఉరిన వారి మధ్యనే సఖ్య లేక ఒకరిపై ఒకరు ఫజర్యాదు చేసుకున్నట్లు ప్రచారం జరుగుతోంది. ప్రస్తుతం 36వ వార్డులో నిర్మించే వాటర్ ప్లాంట్‌కు సింగరేణి ఎస్టేట్ అధికారి అనుమతి ఇచ్చినట్లుగా కౌన్సిలర్ భర్త ధృవపత్రం చూపిస్తున్నారు. అయినప్పటికీ కొంత మంది అధికార పార్టీకి చెందిన వారు ఉన్నతాధికారులపై ఒత్తిడి తేవడం వల్లనే ఈ ప్లాంట్ నిర్మాణం నిలిచిపోతోందని, ప్రజలకు ఉపయోగపడే పనులు చేయాల్సిన నాయకులే ఆదిపత్య పోరుతో ప్రజలను ఇబ్బందులకు గురి చేయడంపై ప్రజలు ఈసడించుకుంటున్నారు.





# విద్యతోనే అభివృద్ధి సాధ్యం

**రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళిశాఖా మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు**

**అన్ని వర్గాల వారు ఒకే చోట చదువుకునే దిశగా ఇంటిగ్రేటెడ్ విద్యా సంస్థల నిర్మాణం**

**ఖమ్మం నగరానికి నాలుగు దిక్కులా ఖబరస్థాన్‌ల ఏర్పాటుకు చర్యలు**

**వచ్చే సంవత్సరం నుంచి రంజాన్ పండుగకు ముందుగానే మసీదుల నిర్వహణ నిధులు విడుదల**

**షాదీఖానా అభివృద్దికి మరో రూ.50లక్షలు మంజూరు**

**మస్జీద్‌ల రిపేర్ కొరకు లక్ష చొప్పన 3మస్జిద్‌లకు చెక్కులను అందజేసిన మంత్రి తుమ్మల**

*ఖమ్మం, అక్టోబర్ 15, ప్రభాతవార్త:*

విద్యతో మాత్రమే అభివృద్ధి సాధ్యమవుతుందని, మన పిల్లలకు తప్పనిసరిగా మంచి విద్య అందించాలని రాష్ట్ర వ్యవసాయమార్కెటింగ్, సహకార,చేనేత, జౌళిశాఖామాత్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. మంగళవారం మంత్రి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్‌తో కలిసి ఖమ్మం ఉర్దూ షాదీఖానాలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని నియోజకవర్గంలో ఉన్న 63 మస్జిద్‌లకు, మస్జిద్ ఒక్కటికి లక్ష చొప్పున రిపేర్ కొరకు మంజూరు చేసి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ వరదలు పార్లమెంట్ ఎన్నికల కారణంగా మసీదుల నిర్వహణ నిధులు ఆలస్యం జరిగిందని పెద్దలు చెప్పినట్లుగా ఇక నుంచి ప్రతి సంవత్సరం రంజాన్ పండుగ ముందుగానే మసీదుల నిర్వహణ నిధులు వచ్చేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో సీఎం చంద్రబాబు సమయంలో ఇప్పుడున్న షాదీఖానా స్థలంలో ఫైర్ స్టేషన్ ఉండేదని, ముస్లీం సోదరులు షాదీఖానా అడిగితే ఇక్కడ ఏర్పాటు చేశామన్నారు. షాదీఖానా నిర్వహణ బాగా లేదని, షాదిఖానా నిర్వహణ కోసం మరో 50లక్షలు మంజూరు చేస్తామని, కలెక్టర్ ఆధ్వర్యంలో కమిటీ ఏర్పాటు చేసి పకడ్బందీగా షాదీఖానాను తీర్చిదిద్దడం జరుగుతుందన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం ఖమ్మం నగరం అన్ని వైపులా ఖబరస్థాన్‌ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు.

ఖమ్మం నగరంలో ఉన్న హిందువులు, ముస్లిం, క్రిస్టియన్ మొదలగు అన్ని వర్గాల వారు అన్నదమ్ముళ్ల కలిసి ఉండే చరిత్ర ఉందని, దానిని కొనసాగించాలని మంత్రి తెలిపారు. మన రెసిడెన్షియల్ పాఠశాలలో పిల్లలను చేర్పించి వారు చదువుకునే ఏర్పాట్లు చేయాలని, విద్యతోనే మన కుటుంబాలు బాగుపడతాయని మనకు ఎన్ని కష్టాలు ఉన్నా పిల్లల చదువులు ఆపవద్దన్నారు. ప్రభుత్వం ఇటీవలే ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణాన్ని ప్రారంభించిందని, అన్ని కులాలు వర్గాల వారు ఒకే చోట చదువుకునే ఏర్పాటు చేస్తున్నామని దాదాపు 300కోట్లు ఖర్చు చేసి అన్ని వసతులు కల్పిస్తున్నామన్నారు. ఖమ్మం జిల్లాను ఆదర్శవంతంగా తీర్చిదిద్దే విధంగా కష్టపడే కలెక్టర్ మనకు ఉన్నారని ముస్లిం కమ్యూనిటీకి ఏదైనా ఇబ్బందులు ఉంటే వెంటనే కలెక్టర్ దృష్టికి తీసుకుని వెళ్లాలని, శక్తి మేరకు కలెక్టర్ పూర్తి చేస్తారని, కానీ పక్షంలో ప్రభుత్వం తరపున ఆ పనులు పూర్తయ్యే విధంగా తాను చర్యలు తీసుకుంటానన్నారు. మంజూరైన షాదీఖానా నిర్మాణానికి అనువైన స్థలాన్ని పెద్దలందరూ కూర్చుని సూచించాలని, అందరికీ సౌకర్యం ఉండే విధంగా స్థలం చూపిస్తే అక్కడ షాధిఖానా నిర్మించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి కలెక్టర్‌కు సూచించారు. ముస్లిం కమ్యూనిటీ శాశ్వత అభివృద్ధి కోసం మనం పనిచేయాలని, ఎటువంటి విభేధాలు మనకు వద్దని, పార్కింగ్ సౌకర్యం బాగా ఉండాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ మాట్లాడుతూ మంత్రి సూచనల మేరకు నెలన్నర క్రితమే ఈ కార్యక్రమం జరగాలని, వరదలు, ఇతర సమస్యల కారణంగా కొంత ఆలస్యం జరిగిందన్నారు.63 మసీదుల నిర్వహణ కోసం లక్ష రూపాయల చొప్పున నిధులను అందించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం అందించే నిధులతో వజూఖాన, కరెంట్, లైట్, ఫ్యాన్ వంటి సదుపాయాలు, నమాజ్ చదివే వారికి అవసరమైన పూర్తి సౌకర్యాలు అందించాలనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమం చేపట్టారన్నారు. దీనితో పాటు దునియాపై కూడా దృష్టి పెట్టాలని, మసీదులు, షాదిఖానాలను ఎంత ఉత్సాహంతో మన పిల్లల చదువులపై కూడా దృష్టి ఉంచాలని, ఎటువంటి తేడా లేకుండా పిల్లలను బాగా చదివించాలని కలెక్టర్ కోరారు. మంజూరైన షాదీఖానా పనులు చేసే విధంగా టెండర్లు పిలిచామని, వాటిని త్వరలో పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఖమ్మంకార్పొరేషన్‌కు నలుదిక్కులా ఖబరస్తాన్‌లు ఏర్పాటు చేయాలని మంత్రి సూచించారని, ఆ సూచనల ప్రకారం 4 ఖబరస్థాన్‌ల ఏర్పాటుకు స్థలం గుర్తించామని, నెల రోజుల వ్యవదిలో స్థలాలను అప్పగించడం జరుగుతుందని అన్నారు. ఈద్‌గా కోసం ఒక స్థలం చూశామని, వచ్చే ఈద్ వరకు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.

ఈ కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం మంత్రి స్వయంగా చెక్కుల పంపిణీ కార్యక్రమానికి వచ్చారన్నారు. ఖమ్మం నగరాన్ని అందంగా తీర్చిదిద్దుతున్న మంత్రి, మసీదులు సైతం అందంగా ఉండాలనే ఉద్దేశ్యంతో వాటి మరమ్మత్తులకు నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, నగర పాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య, డిప్యూటీ మేయర్ ఫాతిమా, జోహారా, ఇంచార్జ్ జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి కె.సత్యనారాయణ, కార్పొరేటర్‌లు,ప్రజాప్రతినిధులు, అధికారులు మస్జిద్ కమిటీ సభ్యులు, ముస్లింలు తదితరులు పాల్గొన్నారు.



## టియుసిఐలో ఐఎఫ్‌టియు విలీన సభను జయప్రదం చేయండి

### జి.రామయ్య పిలుపు

*ఖమ్మం, అక్టోబర్ 15, ప్రభాతవార్త:*

ఈ నెల 20న హైద్రాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగే టియుసిఐలో ఐఎఫ్‌టియు విలీన సభను జయప్రదం చేయాలని ఐఎఫ్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రామయ్య కోరారు. పాలేరు, ఖమ్మం ఏరియా సంయుక్త సమావేశం రామనర్సయ్య విజ్ఞాన కేంద్రంలో మంగళవారం ములకలపల్లి లక్ష్మినారాయణ, గోస్ పుల్లయ్యల అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జి.రామయ్య మాట్లాడుతూ 1978సంవత్సరంలో మన రాష్ట్రంలో ఐఎఫ్‌టియు ఏర్పడింది. నాటి నుండి నేటి వరకు ఐఎఫ్‌టియు అనుబందంగా ఉన్న వివిధ కార్మిక సంఘాలను నిర్మాణం చేస్తున్నాము. 26 రంగాల కార్మికుల చట్టబద్ద యూనియన్లను అనుబంధం చేశాం. లక్ష మంది కార్మికులకు సభ్యత్వం ఇచ్చాం. మన రాష్ట్రంలో బలమైన కార్మిక ఉద్యమాని బీడి, భవన, ఆటో, మోటర్ కేజిబివి, హమాలీ, మిల్ గోదాం మున్సిపల్ సింగరేణి కాంట్రాక్టు కార్మకుల వర్కర్స్, గ్రామ పంచాయతీ తదితర రంగాల్లో నిర్మించే కృషి సాగుతున్న నేపథ్యంలో ఐఎఫ్‌టియు ఏర్పాటు నాటి దేశ వ్యవస్థ స్వభావం, రాజకీయ దృక్పదంపై అంతర్గతంగా చర్చ సాగుతుంది.మారుతున్న పరిస్థితులను అన్వయించుకోవడం ద్వారా పెట్టుబదిదారి వర్గాల దోపిడిపై పోరాటాలు చేయవల్సి ఉన్నది. వ్యాపిత కార్మిక సదేశ వ్యాపిత నిర్మాణంకై ఐఎఫ్‌టియును టియుసిఐలో విలీనం కావడం కోసం పునుకున్నాము.ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టియు కార్యదర్శి కె.శ్రీనివాస్, పాలేరు ఏరియా కార్యదర్శి పగిడి కత్తుల రామదాసు, నాయకులు శీలం లెనిన్, బి.రమేష్, సక్రు, జోగా కోటేశ్వరరావు, ప్రభాకర్, మాధవరావు, కందుల వెంకటేశ్వర్లు, అక్కి, నాగరాజు, శ్రీనివాస్, అంబేద్కర్ తదితరులు పాల్గొన్నారు.






## వేముల పూర్ణ కుమారుడుకు మాజీ ఎంపీ నామ ఆశీర్వాదం

*ఖమ్మం అర్బన్, అక్టోబర్ 15, ప్రభాతవార్త:*

నగరంలో ప్రముఖ గ్రానైట్ వ్యాపారి వేముల రవికుమార్ సోదరుడు వేముల పూర్ణ, మమత దంపతుల కుమారుడు నవీన్‌కుమార్ వివాహం నేడు జరగనుంది.మంగళవారం నాడు ఆయన నివాసానికి వెళ్లి బిఆర్ఎస్



మాజీ లోక్‌సభపక్ష నేత, ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు పెళ్లికుమారుడిని ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారి కుటుంబ సభ్యులతో మాజీ ఎంపీ నామ కొద్దిసేపు ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో పలువురు గ్రానైట్ వ్యాపారులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు బొమ్మెర రామ్మూర్తి, మొండితోక జయకర్, రావూరి శ్రీనివాసరావు, బాణాల వెంకటేశ్వర్లు, గొడ్డేటి మాధవరావు, రంగిశెట్టి కోటేశ్వరరావు, వాసిరెడ్డి నాగేశ్వరరావు, కనుమూరి వెంకటేశ్వరరావు, కర్నాటి శ్రీను, కోటూరి రాఘవరావు, ఉద్యమారులు దోకుపర్తి సుబ్బారావు, పగడాల నాగేంద్ర, మాజీ సర్పంచ్ శివాజీ పెద్దగోపవరం, రమేష్ నాయక్, వాకదాని కోటేశ్వరరావు, బిఆర్ఎస్ యువజన నాయకులు అబ్బూరి రామన్, నామ సేవా సమితి సభ్యులు పాల్వంచ రాజేష్, తాళ్లూరి హరీష్‌బాబు, రేగళ్ల కృష్ణప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## నూకల నరేష్‌రెడ్డి దశదిన కర్మకు హాజరైన తుంబూరి

*ఖమ్మం అర్బన్, అక్టోబర్ 15, ప్రభాతవార్త:*

కాంగ్రెస్‌పార్టీ రాష్ట్ర నాయకులు నూకల నరేష్‌రెడ్డి దశదిన కర్మలకు మంగళవారం హాజరై వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు



అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించి ప్రగాడ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు శివ రామకృష్ణ, తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## యువత భవిత కోసం తపించిన మహా తపస్వి అబ్దుల్ కలాం

*ఖమ్మం అర్బన్, అక్టోబర్ 15, ప్రభాతవార్త:*

మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపిజె అబ్దుల్‌కలాం జయంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళులు అర్పిస్తూ డాక్టర్ అన్నం సేవా ఫౌండేషన్ ఆనాథల ఆశ్రమంలో కదంబం మొక్కను నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో అన్నం సేవా ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ అన్నం శ్రీనివాసరావు, సామాజిక వేత్త పర్యావరణ మిత్ర జాతీయ ఆవార్డు గ్రహీత డాక్టర్ కడవెండి వేణుగోపాల్, కేశవపట్నం శ్రీనివాస్, గడ్డం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.






## ఆశ్రమ స్కూల్ అదనపు గదులకు శంకుస్థాపన చేసిన మంత్రి పొంగులేటి

మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్15 :



మణుగూరు మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ నందు నూతనంగా నిర్మించనున్న గిరిజన ఆశ్రమ బాలికల స్కూల్ అదనపు గదుల నిర్మాణ పనులను మంగళవారం పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుతో కలిసి రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పనులను వెంటనే ప్రారంభించి వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. స్కూల్ అదనపు గదులను రూ.1.80 కోట్ల వ్యయంతో నిర్మించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జితేష్‌విపాటిల్, జిల్లా ఎస్పీ రోహిత్‌రాజ్, ఐటీడీఏ పీవో రాహుల్, డీడీ ట్రైబల్‌వెల్ఫేర్ ఆఫీసర్ మణెమ్మ, ఏటీడీవో అశోక్‌కుమార్, డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య, మణుగూరు తహసీల్దార్ రాఘవరెడ్డి, ఎంపీడీవో శ్రీనివాసరావు, ఎంపీవో వెంకటేశ్వర్లు, ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయులు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## భద్రాద్రి రామయ్య సేవలో రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ కార్పొరేషన్ చైర్మన్

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారిని మంగళవారం తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివాసేనారెడ్డి దర్శించుకున్నారు. ఆలయం వద్దకు చేరుకున్న ఈయనకు దేవస్థాన పర్యవేక్షకుడు లింగాల సాయిబాబా మర్యాదపూర్వకంగా మేళతాళాలతో ఘనస్వాగతం పలికారు. ముందుగా బలిపీఠంను దర్శించుకుని అంతరాలయం చుట్టూ ప్రదక్షిణ గావించారు. ఈ సందర్భంగా అర్చకస్వాములు దేవస్థాన ప్రాశస్త్యాన్ని వివరించారు. అంతరాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాల అనంతరం దేవస్థానం ఆవరణలోని శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో దేవస్థానం అధికారులు శాలువాతో సత్కరించి, శ్రీస్వామి మెమోంటో, పట్టువస్త్రాలు, మహాలడ్డూప్రసాదం, కళ్యాణ అక్షింతలను బహూకరించారు. వేదపండితులు వేదాశీర్వచనం అందజేశారు. శివసేనారెడ్డి వెంట భద్రాద్రికొత్తగూడెం జిల్లాకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

## అక్రమ కలప పట్టివేత

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

దుమ్ముగూడెం అటవీ రేంజ్ పరిధి దుమ్ముగూడెం మండలంలోని పెద్దనల్లబెల్లి గ్రామ శివారులో అక్రమంగా దాచి ఉంచిన టేకు కలపను దుమ్ముగూడెం ఎఫ్ఆర్‌వో కమల ఆధ్వర్యంలో సిబ్బంది స్వాధీన పరుచుకున్నారు. పెద్దనల్లబెల్లి గ్రామశివారులో అక్రమంగా టేకు కలపను దాచి ఉంచారనే సమాచారంతో అటవీ శాఖ అధికారులు తనిఖీ నిర్వహించగా ... సుమారు రూ.40వేలు విలువ చేసే టేకు దిమ్మలను స్వాధీన పరుచుకుని దుమ్ముగూడెం అటవీ రేంజ్ కార్యాలయానికి తరలించారు. ఈ దాడుల్లో డీఆర్‌వో శ్రీనివాసరావు, ఎఫ్ఎస్‌వో నందు, ఎఫ్‌బీవో జోష్న, తదితరులు ఉన్నారు.

# దొరల పాలన పోయింది

**ప్రజాపాలనలో ఉన్నాం**

**అధికారుల తీరు మారాలి**

**ప్రజా సంక్షేమంపైనే ప్రత్యేక దృష్టి**

**పినపాక నియోజకవర్గంలో**

**పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేస్తాం**

**ఇంటిగ్రేటెడ్ పాఠశాలకు త్వరలో శంకుస్థాపన**

**రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్15 :

దొరల పాలనలో నిర్లక్ష్యంతో విధులు నిర్వహించిన అధికారులు ప్రజాపాలన వచ్చిన తర్వాత కూడా తీరు మార్చుకోకపోతే ఉపేక్షించేది లేదని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను హెచ్చరించారు. పినపాక నియోజకవర్గం పర్యటనలో భాగంగా పలు అభివృద్ధి పనులకు శంఖుస్థాపన చేసిన ఆయన మణుగూరు ఏరియా పీవీ కాలనీ కమ్యూనిటీ హాల్ నందు నిర్వహించిన పినపాక నియోజకవర్గ స్థాయి సమీక్ష సమావేశంలో పలు అభివృద్ధి పనులకు సంబంధించి అధికారుల వద్ద నుంచి సమాచారం సేకరించారు. అన్ని విభాగాల అధికారులతో సుమారు మూడు గంటల పాటు సమీక్ష నిర్వహించిన ఆయన ఇందుకు సంబంధించి విషయాలపై విలేకరులతో



సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సంక్షేమంపైనే ప్రత్యేక దృష్టి సారించిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలకు కట్టుబడి గడిచిన పది నెలల కాలంలో తెలంగాణ రాష్ట్రానికి, రాష్ట్ర ప్రజలకు సుపరిపాలన అందించామన్నారు. రైతాంగానికి పెద్దపీట వేసిందని, కాంగ్రెస్ ప్రభుత్వం గత పాలకుల హామీలకు బలైపోయిన రైతాంగాన్ని ఆదుకునే దిశగా రుణమాఫీపై ఇచ్చిన హామీని కేవలం 26 రోజుల వ్యవధిలో సమర్థవంతంగా రూ.18వేల కోట్ల రుణమాఫీ రైతులకు వర్తింపజేశామన్నారు. మరో రూ.13వేల కోట్లకు సంబంధించి రైతాంగానికి చేయాల్సిన రుణమాఫీపై కసరత్తు జరుగుతుందన్న మంత్రి పొంగులేటి అతిత్వరలో రైతులకు రుణమాఫీ అందుతుందన్నారు. ప్రత్యేకించి సీతారామా ప్రాజెక్టుపై దృష్టి సారించిన ప్రభుత్వం పనులు వేగంగా పూర్తి చేసే దిశగా అడుగులు వేస్తుందన్నారు. పులుసుబొంత ప్రాజెక్టు ఖచ్చితంగా ప్రారంభించి తీరుతామని నియోజకవర్గ ప్రజలకు హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇటీవల తెలంగాణ రాష్ట్రంలో ప్రతి నియోజకవర్గంలో రూ.125 కోట్ల వ్యయంతో



ఇంటిగ్రేటెడ్ పాఠశాలల సముదాయానికి శ్రీకారం చుట్టిన సంగతి అందరికి తెలిసిందేనని ఇందులో భాగంగా ఇప్పటికే 28 నియోజకవర్గాల్లో ప్రతిపాదనలు, శంకుస్థాపనలు పూర్తయ్యాయని పినపాక నియోజకవర్గంలో కూడా అతి త్వరలో ఒకే గూటికింద అన్ని వర్గాల విద్యార్థులు పూర్తి సదుపాయాలతో ఉన్నత విద్యతో వచ్చేలా ప్రభుత్వం సంకల్పించిన ఇంటిగ్రేటెడ్ పాఠశాలకు శంకుస్థాపన చేసుకోబోతు దన్నారు. ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా అసంపూర్తి డబుల్ బెడ్ రూం ఇళ్ల పూర్తి చేసి లబ్ధిదారులకు అందించడం జరిగిందని ఇందిరమ్మ ఇళ్ల పథకం కూడా రాష్ట్ర వ్యాప్తంగా ఏకకాలంలో ప్రారంభం అవుతుందని అందుకు అనుగుణంగా కమిటీల ఏర్పాటు వేగవంతమైందన్నారు. ప్రతి నియోజకవర్గానికి 3500 ఇళ్ల నుండి 4000 ఇళ్ల వరకు మంజూరు జరుగుతుందని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు, అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఎస్పీ రోహిత్‌రాజు, ఐటీడీఏ పీవో రాహుల్, ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు పార్టీ బలోపేతానికి సైనికుల్లా పని చేయాలి

**ప్రతి గ్రామాన సీపీఐ ఉత్సవాలు నిర్వహించాలి**

**సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కే షాబీర్‌పాషా**

మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్15 :

ప్రతి ఒక్క కార్యకర్త పార్టీ బలోపేతానికి సైనికుల్లా పని చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కే షాబీర్‌పాషా అన్నారు. ఆయన మంగళవారం మణుగూరు వేణు రెస్టారెంట్ ఫంక్షన్ హాల్ నందు నిర్వహించిన పార్టీ పినపాక నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. సీపీఐ వంద సంవత్సరాల ఉత్సవాలను గ్రామ గ్రామాన ఘనంగా నిర్వహించాలని పిలుపు ఇచ్చారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ప్రజాస్వామ్యబద్దంగా తమ హక్కుల కోసం పోరాటం కొనసాగించే



ఉద్యమకారులు, ప్రొఫెసర్లు మేధావులపై కక్ష్యపూరిత కేసులు బనాయిస్తు జైళ్లపాలు చేస్తుందన్నారు. అనంతరం సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొల్లోజు అయోధ్య మాట్లాడుతూ పినపాక నియోజకవర్గంలో సీపీఐ పార్టీ అనేక అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించిదన్నారు. అనేక మంది నాయకుల త్యాగాల స్ఫూర్తితో పార్టీ వంద సంవత్సరాల ఉత్సవాలు ఘనంగా నిర్వహించుకోవాలని ఇందుకు కార్యకర్తలు అందరూ శ్రమించాలన్నారు. ఈ ప్రాంత అభివృద్దిలో సీపీఐ పాత్ర మరువలేనిదని ప్రజలందరూ గమనించాలని కోరారు. సీపీఐ జిల్లా, నియోజకవర్గ, మండల కార్యదర్శి కమటం వెంకన్న, సరెడ్డిపుల్లారెడ్డి, ఎల్లయ్య, లక్ష్మీకుమారి, వై.రాంగోపాల్, లక్ష్మీనారాయణ, మోహన్‌రావు, సుధాకర్, సురేష్, పద్మనాభరాజు, సతీష్, సీతారాంరెడ్డి, రమేష్, మనోహరాచారి, మల్లికార్జున్, నాగేశ్వరరావు, కుటుంబరావు, శ్రీనివాస్, సర్వర్ తదితరులు పాల్గొన్నారు.

## పశువులకు ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు

**-కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు**

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన పశువులకు ఉచిత గాలికుంటు టీకాలు వేసే కార్యక్రమాన్ని మంగళవారం పట్టణంలోని శాంతినగర్ కాలనీలో ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు, జిల్లా పశువైద్యాధికారి డా.పురందరేల చేతులమీదుగా ప్రారంభించారు. నెల రోజుల పాటు పశువైద్య సిబ్బంది గ్రామాలలో ఉచితంగా గాలికుంటూ



నివారణ టీకాలు వేస్తారని, రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. అనంతరం జిల్లా పశువైద్యాధికారి మాట్లాడుతూ .. వ్యాధి సోకిన పశువులలో జ్వరం తీవ్రంగా ఉంటుందని, పాలు తగ్గిపోవడం, ఆకలి లేకపోవడం, కాలి గిట్టలలో మూతి వద్ద పుండ్లు ఏర్పడి రసికార్చుతూ మేతమేయక ఇబ్బంది పడి పాల దిగుబడి, సంతానోత్పత్తి తగ్గిపోవడం జరుగుతుందని, కావున రైతులు ముందస్తు చర్యగా ఉచిత గాలికుంటూ నివారణ టీకాలు వేయించుకోవాలని, తద్వారా రైతులు నష్టపోకుండా ఉంటారని, కావున రైతులు గమనించి ఈ కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని పేర్కొన్నారు.

## మత్స్య సహకార సంఘం అధ్యక్షుడిపై చర్యలు తీసుకోవాలి

### సభ్యత్వం కల్పించి న్యాయం చేయండి: బాధితుడు బాలకృష్ణ

*టేకులపల్లి, ప్రభాతవార్త, అక్టోబర్ 15:*




టేకులపల్లి మండలంలోని గిరిజన మత్స్య పారిశ్రామిక సహకార సంఘం బేతంపూడి (రోళ్ళపాడు) అధ్యక్షుడు చీమల రామయ్యపై చర్యలు తీసుకోవాలని కావలనే కక్షపూరితంగా మాకు సభ్యత్వ నమోదు కల్పించడం లేదని విలేకరులతో మంగళవారం బాధితుడు కోడెం బాలకృష్ణ ఆవేదన వ్యక్తం చేశాడు. ఈ సందర్భంగా బాలకృష్ణ మాట్లాడుతూ..గిరిజన మత్స్య పారిశ్రామిక సహకార సంఘం బేతంపూడి (రోళ్ళపాడు)లో సహకార సంఘంలో దాదాపు 17 మంది వరకు కోత్తగా వృత్తి నైపుణ్యత అర్హత సాధించి నెలలు గడుస్తున్న మాకు సభ్యత్వ నమోదు చేయలేదన్నారు. గతంలో అధ్యక్షుడు చీమల రామయ్య మత్స్యశాఖ అధికారులతో కుమ్మకై రోయ్యల లోడు కాజేశాడని, సహకార సంఘంలో ఎన్నో అవకతవకలు చేశాడని ఆరోపించారు. నాపై దొంగ తీర్మానం పెట్టి సహకార సంఘం నుంచి తొలగించాడని ఆవేధన వ్యక్తం చేశారు. గిరిజన మత్స్య పారిశ్రామిక సహకార సంఘం బేతంపూడి (రోళ్ళపాడు) అధ్యక్షుడు చీమల రామయ్యపై విచారణ జరిపి మాకు న్యాయం చేయాలని కోరారు. అర్హత పోందిన వారందరికి సహకార సంఘంలో సభ్యత్వ నమోదు కల్పించాలి అధికారులను కోరారు.

## జేపసీ పోరాట ఫలితమే కార్మికులకు బోనస్

*టేకులపల్లి, ప్రభాతవార్త, అక్టోబర్ 15:*

రాజకీయ, కార్మిక జేఏసీ చేసిన పోరాట ఫలితంగానే మంగళవారం కార్మికుల ఖాతాల్లో కోయగూడెం ఓసీలోని ఎల్ఎస్ఎన్ కంపెనీ ఓబీ కార్మికుల ఖాతాల్లో బోనస్ జమ చేసిందని జేఏసీ కన్వీనర్ లక్కినేని సురేందర్‌రావు అన్నారు. కోయగూడెమ ఓసీ ఎల్ఎస్ఎన్ కంపెనీ ఓబీ కార్మికులకుసింగరేణి యాజమాన్యం ప్రకటించినబోనస్ ఐదువేలు కార్మికుల ఖాతాల్లో తక్షణమే జమ చేయాలని, అధికారులకు వినతి పత్రలను ఇస్తు జేఏసీ పోరాట ఫలితంగానే జమ చేసిందని అన్నారు. వంద మాస్టర్లు ఉన్న ప్రతి కార్మికుడికి ఐదువేలుబోనస్ చెల్లించాలని,కార్మికుల పూర్తి వివరాలను తెలియజేయాలని, నోటిస్ బోర్డ్‌పై కార్మికుల లిస్టని ఉంచాలని అన్నారు. భవిషత్తులో ఓబీ కార్మికుల సమస్యలకై జేఏసీ ఆధ్వర్యంలో అనేక అందోళనలు చెపడుతామని, కార్మికుల పక్షాన చిత్తశుద్ధితో పోరాడుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు భూక్య దళ్‌సింగ్‌నాయక్, డీ ప్రసాద్, కల్తివెంకటేశ్వర్లు,ధర్మపురివీరబ్రహ్మాచారి,భూక్యహర్జ పాల్గొన్నారు.

## టేకులపల్లిలో మంత్రి పొంగులేటికి అభిమానులు సన్మానం



*టేకులపల్లి, ప్రభాతవార్త, అక్టోబర్ 15:*

తెలంగాణ రాష్ట్ర రెనెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లో పర్యటనలో భాగంగా మంగళవారం టేకులపల్లి మీదుగా వెళ్ళారు. ఈ క్రమంలో టేకులపల్లి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే కోరం కనకయ్య క్యాంప్ కార్యాలయం వద్ద కాసేపు అభిమానులతో మాట్లాడారు. టేకులపల్లి మండల కాంగ్రెస్ నాయకులు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో టేకులపల్లి కాంగ్రెస్ నాయకులు ఇస్లావత్ రెడ్యానాయక్, బోడ మంగీలాల్‌నాయక్, బోడ సరిత, గడ్డం మధురెడ్డి, బానోత్ భద్రు, బాబు లక్ష్మయ్య, నమోదర్‌నాయక్, బానోత్ సక్రు, గుడిపూడి కృష్ణయ్య, నగేష్, శ్రీకాంత్, నెహ్రూ పాల్గొన్నారు.

## అక్రమ ఇసుకకు అడ్డుకట్ట వేసిన అధికారులు

*ముదిగొండ అక్టోబర్ 15, ప్రభాతవార్త :*

నిత్యం రాత్రి పగలు అని తేడా లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్నారనే సమాచారం మేరకు మంగళవారం స్థానిక అధికారులు అక్రమ ఇసుకకు అడ్డుకట్టవేసేందుకు అడ్డంగా గాడి కొట్టించారు. ఈ అక్రమ ఇసుకకు పెద్దమండవ, గంధసిరిలో ఇసుక ర్యాంప్‌లకు అడ్డంగా జెసీబీతో గాడి కొట్టినట్లు తెలుస్తుంది. ఈ మేరకు ఈ అడ్డుకట్ట ప్రస్తుతానికా లేక అక్రమ ఇసుక రావాణాలపై నిత్యం వార్తలో, సోషల్ మీడియాలో వస్తున్న కథనాలపై స్పందించారా.. అనే అనుమానాలు కూడా మండల ప్రజల్లో లేకపోలేదు. ఇప్పటికైనా స్థానిక అధికారులు ఈ గాడిని మళ్ళీఅక్రమమార్కులు పూడ్చకుండా చూసి ప్రభుత్వం ఆదాయాన్ని కాపాడాలని మండల ప్రజలు అభిప్రాయ పడుతున్నారు.

## జెకె-5 ఓసికి అటవీశాఖ అనుమతి: జిఎం



*ఇల్లెందు అర్బన్, అక్టోబర్ 15 ప్రభాతవార్త*

ఇల్లె ందు ఏరియాలోని జెకె-5ఓసి, 21ఇంక్లైన్‌లను కలుపుతూ ఏర్పడబోయే నూతన జెకె ఓసి గనికి కేంద్ర పర్యావరణ, అటవి, వాతావరణ మార్పు శాఖలు సూత్రపాయ అనుమతులిస్తూ ఉత్తర్వ్యూలు జారి చేశారని జిఎం జాన్ ఆనంద్ తెలిపారు. మంగళవారం ఆయన కార్యాలయంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ గని ఏర్పాటు జరిగితే ఇక్కడ పనిచేసే ఉద్యోగులకు స్థానచలనం జరగదని, గని కాలపరిమితి 12సంవత్సరాలకు పైబడి ఉండబోతున్నదన్నారు. రానున్న రోజుల్లో ఇల్లెందుకు పూర్వవైభవం వసు ్తందని సంతోషం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో పలువురు అధికారులున్నారు.

## కేఓసీలో ఎల్ఎస్ఎన్ కంపెనీ కార్మికులపై నిర్లక్ష్యం వహిస్తుంది



*టేకులపల్లి, ప్రభాతవార్త, అక్టోబర్ 15:*

టేకులపల్లి మండలంలోని కోయగూడెం ఉపరితల గనిలో పనిచేస్తున్న ఎల్ఎస్ఎన్ ఓబీ కార్మికుల వేతనాలు సకాలంలో ఇవ్వడంలో నిర్లక్ష్యం వహిస్తుందని రాజకీయ, కార్మిక ప్రజాసంఘాల జేఏసీ కన్వీనర్ లక్కినేని సురేందర్‌రావు అన్నారు. రాజకీయ, కార్మిక ప్రజా సంఘాల జేఏసీ నాయకులు మంగళవారం టేకులపల్లి సీఐ తాటిపాముల సురేష్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భగా జేఏసీ కన్వీనర్ లక్కినేని సురేందర్‌రావు మాట్లాడుతూ... కార్మికులకు సకాలంలో వేతనాలు చెల్లించలేదని, ఎల్ఎస్ఎన్ కంపెనీని బ్లాక్ లిస్ట్‌లో పెట్టాలని డిమాండ్ చేశారు. ఎల్ఎస్ఎన్ కంపెనీలో కార్మికుల జీవితాలతో ఆడుకుంటుందని, వారిని మానసిక వేదనకు గురి చేస్తుందని అన్నారు. అనేక రకాల సమస్యల చిట్టా ఎల్ఎస్ఎన్ కంపెనీపై ఉందని అన్నారు. అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలోభూక్య దళ్‌సింగ్‌నాయక్, డీ ప్రసాద్, ధర్మపురి వీరబ్రహ్మాచారి,మాలోత్ శివ కల్తి వెంకటేశ్వర్లు, పాల్గొన్నారు.

## శ్రీ అభయాంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠ





*తల్లాడ, అక్టోబర్ 15, ప్రభాతవార్త*

తల్లాడలో మంగళవారం శ్రీ అభయాంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం ఘనంగా జరుపుకున్నారు. గత రెండు రోజుల నుండి పూజా కార్యక్రమాలు జరుగుతుండగా ముగింపు నాడు విగ్రహ ప్రతిష్ఠా కార్యక్రమానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, బిజేపి ఖమ్మం పార్లమెంటరీ ఇంఛార్జి నంబూరి తాండ్ర వినోదరావు, తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ సుదర్శన్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించగా వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## రాడార్‌తో పర్యావరణానికి ముప్పు



*ఇల్లెందు, అక్టోబర్ 15 ప్రభాతవార్త*

వికారాబాద్ జిల్లాలోని దామగుండంలో ఏర్పాటు చేస్తున్న రాడార్ స్టేషన్ మూలంగా 12లక్షల చెట్లుగల అడవి అంతరించిపోయి పర్యావరణానికి ముప్పు ఏర్పడుతుందని న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకుడు ఆవునూరి మధు అన్నారు. మంగళవారం ఆ పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాడార్ స్టేషన్ ఏర్పాటును వ్యతిరేకిస్తున్న తమ పార్టీ కార్యకర్తలను, నాయకులను ముందస్తుగా అరెస్ట్ చేయడాన్ని ఆయన ఖండించారు. ఇదే విధంగా ప్రభుత్వం వ్యవహరిస్తే బిఆర్ఎస్ పార్టీకి పట్టిన గతే కాంగ్రెస్ పార్టీకి పడుతుందని హెచ్చరించారు. తక్షణమే రాడార్ స్టేషన్ ఏర్పాటు నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నాయకులు గౌని నాగేశ్వరరావు, తుపాకుల నాగేశ్వరరావు, ఏనుగుల ప్రకాష్, జానకి, సారంగపాణి, నరసింహారావు, వెంకన్న తదితరులున్నారు.

## కంపెనీ స్థాయి క్రీడలను ప్రారంభించిన జిఎం జాన్



*ఇల్లెందు అర్బన్, అక్టోబర్ 15 ప్రభాతవార్త*

పట్టణంలోని 24ఏరియా, జెకె సింగరేణి స్కూల్ గ్రౌండ్, వైసిఓఎ క్లబ్‌లో కంపెనీ స్థాయి బాస్కెట్ బాల్, లాన్ టెన్నిస్ క్రీడా పోటీలను ఇల్లెందు ఏరియా సింగరేణి జిఎం జాన్ ఆనంద్ ప్రారంభించారు. మంగళవారం ఒలంపిక్ జెండాను ఎగురవేసి 6రిజీయన్‌ల నుండి వచ్చిన క్రీడాకారులను పరిచయం చేసికొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బొగ్గు ఉత్పత్తిలోనే కాకుండా పని ఒత్తిడిని దృష్టిలో ఉంచుకొని వారికి మానసిన ఉల్లాసం పెంపొందించేందుకు క్రీడాకారులను సంస్థ ప్రొత్సహిస్తున్నదన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని క్రీడల్లో సత్తా చాటాలని కోరారు. ఈ క్రీడల్లో గెలుపొందిన వారు కోల్ ఇండియా స్థాయిలో జరిగే పోటీలకు పంపుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు శివప్రసాద్, మోహన్‌రావు, కార్మిక సంఘ నాయకులు నజీర్, జె.వెంకటేశ్వర్లు, స్పోర్ట్స్ అసిస్టెంట్ సూపర్‌వైజర్ శ్రీనివాస్, పర్సనల్ అఫిసర్ స్వరూప్, అజయ్, రమేష్ సింగ్ తదితరులున్నారు.

## కలలు కనండి - కలామ్ స్పూర్తిని అనుకరించండి

*ముదిగొండ అక్టోబర్ 15, ప్రభాతవార్త :*

స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం క్షిపణి పితామహుడు, మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలామ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కళాశాల ఎన్‌యస్‌యస్ యూనిట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలు కళాశాల నుండి విద్యార్థిని విద్యార్థులు ర్యాలీగా బయలుదేరి ప్రభుత్వ ఉన్నత పాఠశాల దగ్గర ఉన్న ఎపిజె అబ్దుల్ కలామ్ విగ్రహం వరకు వెళ్లారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ వాసిరెడ్డి శ్రీనివాస్ అబ్దుల్ కలామ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ భారతదేశానికి 11వ రాష్ట్రపతిగా సేవలందించిన ఎపిజె అబ్దుల్ కలామ్ ఒక సామాన్య నిరుపేద కుటుంబంలో జన్మించారు. చదువు కునేందుకు చిన్నప్పటి నుండే కష్టపడి పని చేశారు. పేపర్‌బాయ్ నుండి భారత ప్రెసిడెంట్ వరకు ఎదిగిన వారి స్పూర్తి అందరికీ ఆదర్శం కావాలి. భారతదేశం గర్వించదగిన విధంగా పూర్తి స్వదేశ పరిజ్ఞానంతో క్షిపణిని తయారు చేసిన శాస్త్రవేత్తగా ఎదిగి, ఎన్నో అవార్డులు ,బిరుదులు పొందినాడు.

# రైతుకు ఏదీ భరోసా.?

## ఇంకా అందని పెట్టుబడి సాయం- ఆగ మాగం అవుతున్న రైతన్నలు పంటకాలం పూర్తికావస్తున్నా తప్పని ఎదురు చూపులు!!




***దమ్మపేట, అక్టోబర్ 15 ప్రభాతవార్త:***
తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు 11 నెలలు కావస్తున్నా రైతుల పంటలకు అందిస్తున్న పెట్టుబడి సాయం విషయంలో ఇస్తానన్న రైతుభరోసా అందని ద్రాక్షగానే మారింది. రేపు, మాపు అని ప్రకటనలు, ఏ భూములకు ఇవ్వాలని, ఎంత వరకూ ఇవ్వాలని అనే అంశాలపై రైతు సదస్సులు నిర్వహించి కాంగ్రెస్ ప్రభుత్వం రైతుభరోసా విధి విధానాల విషయంలో మాత్రం తాత్సారం చేస్తుండటంపై రైతన్నలు గుర్రుగా ఉన్నారు. ఎన్ని ఎకరాల వరకూ రైతు భరోసా ఇవ్వాలని, ఏఏ పంటలకు ఇవ్వాలి, కౌలు రైతుల పరిస్థితి తదితర అంశాలపై అధికార యంత్రాంగం రైతువేదికల్లో రైతులతో సభలు నిర్వహించి ప్రజాభిప్రాయ సేకరణ నివేదికను తయారు చేసి ఉన్నతాధికారులకు అందజేసింది. ప్రభుత్వం కూడా విధి విధానాల రూపకల్పన కోసం ప్రభుత్వం కమిటీని కూడా వేసింది. దీని ప్రకారం అధష్టానం కొన్ని మార్గదర్శకాలను కూడా ఖరారు చేసినట్లు సమాచారం.అక్కడ నుండి రైతుల ఖాతాల్లో రేపు డబ్బులు పడతాయి, ఎల్లుండి పడతాయి, పండుగకి పడతాయి అని ఇలా అధికారయంత్రాంగం, ప్రజాప్రతినిధులు చెబుతున్నారు. దీంతో రైతులు వాటికోసం ఎదురు చూస్తూనే ఉన్నారు. దసరాకు పంపిణీ చేస్తారని ఊరించినా చివరకి ఉసూరుమనిపించారు. ఈ క్రమంలో రైతుల్లో అసహనం నెలకొంది. ఇదే సొమ్మును రైతు రుణమాఫీకి జమచేసి పెట్టుబడి సాయాన్ని విస్మరించారనేది మరో ఆరోపణ వినిపిస్తుంది. రైతుభరోసా ఊసే ఎత్తక పోవడంతో రైతుల్లో ఆందోళన నెలకొంది. నిరుటి యాసంగికి ఎన్నికల సమయంలో ఆగిన రైతుభరోసా డిసెంబర్, జనవరిలో ఇవ్వాల్సిన పెట్టుబడి సాయాన్ని పంటలు కొతకొచ్చే సమయం అంటే నాలుగు ఐదు నెలల తరువాత అంతంతమాత్రంగా ఇచ్చారు. అనంతరం ఈ ఏడాది జూలైలో ఇవ్వాల్సిన వానాకాలం పెట్టుబడి సాయాన్ని అక్టోబర్ నెల సగం పూర్తయినప్పటికి ఇంకా ఇవ్వలేదు. ఈ క్రమంలో రైతుల్లో తీవ్ర నిరుత్సాహం నెలకొంది. మరె నెల గడిస్తే ఈ ఏడాది యాసంగి రైతుభరోసా సమయం వస్తుంది. ఇప్పటి వరకూ వానాకాలం సాయానికే దిక్కులేదు ఇక యాసంగిపై ఆశలు పెట్టుకోవడం అత్యాశే అవుతుందనేది విశ్లేషకుల వాదన. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి రైతుభరోసాపై కారుమబ్బులు కమ్ముకున్నాయనే విమర్శలు వినిపిస్తూనే ఉన్నాయి.

***ఆగమాగం అవుతున్న రైతన్నలు:***
ఒక పక్క ప్రకృతి విపత్తులు మరో పక్క రైతన్నలకు అందని పెట్టుబడి సాయం ఈ క్రమంలో రైతులు ఆగమాగం అవ్వాల్సిన పరిస్థితి నెలకొంది. రైతులు ఏ పంట వేసిన పెట్టుబడి అధికంగానే ఖర్చు అవుతుంది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ఇస్తానన్న పెట్టుబడి సాయం అందక అనేక మంది రైతన్నలు దళారీల వద్ద వడ్డీలకు నగదు తెచ్చి పంటలను సాగు చేస్తున్నారు. పెట్టుబడి సాయం వస్తుందని అప్పులు తీర్చుకోవచ్చు అనుకుంటున్న రైతన్నల ఆశలు అడియాశలు గానే మిగిలాయి. వడ్డీలు పెరిగిపోతుండటంతో బంగారం, ఆస్తులు అమ్ముకోవాల్సి వస్తుందని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఇదిలా ఉండగా వానాకాలం సీజన్‌లో రైతుభరోసా కింద రైతులకు పెట్టుబడి సాయం కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తాన్న రూ.15వేల సాయం ఇవ్వకపోవడంపై పలు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇటీవల ప్రభుత్వం రుణమాఫీ చేసిన నేపథ్యంలో రైతుభరోసాకు ఇవ్వాల్సిన నిధులతోనే రుణమాఫీ చేసిందా అనే అనుమానాలను పలువురు వ్యక్తం చేస్తున్నారు. అందుకే రైతుభరోసాను పక్కన పెట్టారనే చర్చకూడా జరుగుతుండటం కొసమెరుపు. ఏది ఏమైనా కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తానన్న రైతుభరోసా పెట్టుబడి సాయం ఇచ్చి రైతులను ఆదుకోవాలని పలువురు కోరుతున్నారు.

## బీజేపీ సభ్యత్వాల నమోదుకు స్పందన



***కామేపల్లి, అక్టోబర్ 15 ప్రభాతవార్త:***
కామేపల్లి మండలం మద్దులపల్లిలో బీజేపీ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంకు విశేష స్పందన లభిస్తుందని ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు జాలే శ్రీను యాదవ్ మంగళవారం తెలిపారు.అన్ని వర్గాల నుండి సభ్యత్వ నమోదు కార్యక్రమానికి స్పందన లభిస్తున్నట్లు తెలిపారు.ఇప్పటి వరకు 300ల మంది సభ్యత్వం పొందినట్లు తెలిపారు.ప్రధాని మోడి హాయాంలో జరుగుతున్న అభివృద్ధి,సంక్షేమానికి ఆకర్షితులై స్వచ్ఛందంగా ముందుకు వచ్చి పార్టీ సభ్యత్వాన్ని ప్రజలు స్వీకరిస్తున్నట్లు తెలిపారు.పాలనలో ఇటు సంక్షేమంలో అటు




అభివృద్ధికి సమ ప్రాధాన్యతనిస్తూ దేశానికి అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్తున్నారన్నారు.రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రూ.2లక్షలు రుణమాఫీ చేయకుండా రైతులను మోసం చేసిందని, జూన్ నెలలో ఇవ్వాల్సిన రైతు భరోసా డబ్బులు ఖరీఫ్ సీజన్ అయిపోతున్న కూడా ఇంత వరకు రైతులకు డబ్బులు ఇవ్వకుండా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలన్ని అమలు చేయకపోవడంతో బీజేపీ పార్టీ సభ్యత్వం పొందే అందుకు ముందుకు వస్తున్నారని,గ్రామ పంచాయితీలో బీజేపీకీ రాబోయే కాలంలో చాలా మంచి పరిణామం అని ప్రజలు బీజేపీ వైపు మొగ్గు చూపడం మోడీ పాలనకు నిదర్శనమని జాలే శ్రీను యాదవ్ ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

## ఐద్వా రాష్ట్ర బహిరంగ సభను జయప్రదం చేయండి

***సారపాక, ప్రభాతవార్త :***
ఐద్వా రాష్ట్ర సంఘం బహిరంగ సభను జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బత్తుల వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. సోమవారం సారపాక సుందరయ్యనగర్‌లో జరిగిన జనరల్ బాడీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ .. 21,22,23 తేదీలలో కొత్తగూడెంలో జరగనున్న మహాసభలకు మహిళలు వేలాదిగా తరలి రావాలని అన్నారు. మహిళా చట్టాల రక్షణకై, మహిళలకు కొరకు అనునిత్యం అందుబాటులో ఉండేది ఐద్వానే అని, అనేక మహిళా పోరాటాలు చేసిన ఘనత ఐద్వాకే దక్కుతుందని అన్నారు. సమావేశంలో ఐద్వా మహిళా సంఘం మండల కార్యదర్శి పాపినేని



సరోజన, వ్యకాస మండల అద్యక్షురాలు ఎస్కే అభిధా, కొవులూరి నాగమణి, కొప్పుల పుష్ప, సాధిక, పద్మ, రాధ, నూర్జాన్, రమాదేవి, రమణ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.




**అశ్వారావుపేట, దమ్మపేట, అన్నపురెడ్డిపల్లి**

## నేటి నుండి గాలికుంటు వ్యాధి టికాలు

***దమ్మపేట,ఏజెన్సీ,అక్టోబర్,15,ప్రభాతవార్త ;***



పశుసంవర్ధక శాఖ అధ్వర్యంలో దమ్మపేట మండలంలో నేటి నుండి పశువులకు గాలికుంటు వ్యాధి వేయడం జరుగుతుందని మండల పశువైద్యాధికారిణి ఎం.స్వప్న మంగళవారం తెలిపారు.మండలంలోని ఆవులు,గేదలు,ఎడ్లు,దూడలు మొదలైన పశువులకు పశువైద్యా బృందం అధ్వంర్యంలో టికాలు వేయనున్నట్లు తెలిపారు.గాలి కుంటు వ్యాధి వలన పశువులు మేత మేయక,పాలు దిగుబడి తగ్గుతుందని ,కుంటుతే నడుస్తాయని ఈ వ్యాధి వలన పశువులకు అపార నష్టం జరుగుతుంది కనుక వ్యాధిని నిరోధించే టికాలు తప్పని సరిగా వేయించుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు.కావున పశువర్ధక సిబ్బంది మీ గ్రామానికి వచ్చినప్పుడు మీ పశువులకు టికాలవేయించుకోవలసిందిగా తెలిపారు.

## ఉచితంగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు



***కామేపల్లి, అక్టోబర్ 15 ప్రభాతవార్త:***
కామేపల్లి మండల వ్యాప్తంగా పశువైద్య శాఖ ఆధ్వర్యంలో పశువులకు ఉచితంగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను వేయడం జరుగుతుందని మండల పశువైద్యాధికారి డాక్టర్ జి.నాగులు తెలిపారు.మండల కేంద్రమైన కామేపల్లిలోని పశు వైద్యశాలలో పశువులకు ఉచితంగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని మంగళవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా డాక్టర్ జి.నాగులు మాట్లాడుతూ....వచ్చే నెల 14వ,తేదీ వరకు మండలంలోని అన్ని గ్రామాల్లో షెడ్యూల్ ప్రకారం పశువులకు టీకాలను వేయడం జరుగుతుందన్నారు.పాడి రైతులు గాలికుంటు వ్యాధి సోకకుండా పశువులకు ముందుగానే టీకాలను వేయించాలని కోరారు.ఈ వ్యాధి సోకిన పశువులకునోట్లో పుండ్లు,కాలి గిట్టల మధ్యలో పుండ్లు ఏర్పడి పశువులలో ఉత్పత్తి సామర్థ్యం తగ్గిపోయి పాల దిగుబడి కూడా తగ్గిపోతుందన్నారు.వ్యాధి సోకిన దుక్కిటెద్దులు తర్వాత వ్యవసాయానికి పనికి రాకుండా పోతాయన్నారు.ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది రాంబాబు, శిరీష, కార్తీక్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రం, గ్రామపంచాయతీ భవనం ప్రారంభం

***సారపాక, ప్రభాతవార్త :***



సారపాకలో రూ.12లక్షల ఐటీసీ నిధులతో నిర్మించిన అంగన్‌వాడీ కేంద్రాన్ని, ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులు రూ.20లక్షలు వెచ్చించి నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని మంగళవారం రాష్ట్ర రెవెన్యూ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చేతులమీదుగా ప్రారంభించారు. సారపాక చేరుకున్న పొంగులేటికి అభిమానులు బ్రహ్మరథం పట్టారు. పొంగులేటి వెంట జిల్లా కలెక్టర్ జితేష్ వీ.పాటిల్, శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, తెల్లం వెంకట్రావు, కోరం కనకయ్య, జారే ఆదినారాయణ, డీసీసీబీ చైర్మన్ కొత్వాల శ్రీనివాస్, ఆర్డీవో దామోదర్, పాల్వంచ డీఎస్పీ సతీష్‌కుమార్,బూర్గంపహాడ్ తహసిల్దార్ ముజాహిద్, సీఐ నవీన్‌కుమార్, ఆర్తైలు నర్సింహారావు, ముత్తయ్య, సారపాక, తాళ్లగొమ్మూరు, కోయగూడెం పంచాయతీ కార్యదర్శులు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దుగ్గెంపూడి కృష్ణారెడ్డి, సీనియర్ నాయకులు బెల్లంకొండ రామారావు, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, వాసుదేవరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలతో మానసిక ఉల్లాసం

## ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలి
## ఫాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ

వైరా, అక్టోబర్15,(ప్రభాతవార్త): క్రీడలతో మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దారుఢ్యం పెరుగుతుందని ఫాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ అన్నారు. మంగళవారం వైరా లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో షిరిడి సాయిబాబా మందిరంలో గుంటూరులో జరుగుతున్న సౌత్ నేషనల్ అథ్లెటిక్స్ రన్నింగ్ పోటీలకు సెలెక్ట్ అయిన మడిపల్లి మనీషాకు ఐదో వార్డు కౌన్సిలర్ మాదినేని సునీత ప్రసాద్ దంపతులు మిత్రులు సహకారంతో కలిసి క్రీడా దుస్తులు బూట్లకు రూ.5వేలు అందించారు. అదేవిధంగా లయన్స్‌క్లబ్ అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వరరావు చొరవతో లయన్స్‌క్లబ్ సభ్యులు కిట్టీ పార్టీ రూ.20వేలను మనీషాకు అందించారు. ఈ సందర్భంగా మురళీకృష్ణ మాట్లాడుతూ అథ్లెటిక్స్ కోటాలో గురుకులంలో చదువుకుంటూ అథ్లెటిక్స్‌లో శిక్షణ పొంది సౌత్ నేషనల్ రన్నింగ్ పోటీలకు సెలెక్ట్ కావడం పట్ల మడిపల్లి మనీషాను అభినందించారు. ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగితే విజయం తథ్యం అని అన్నారు. గతంలో కూడా క్లబ్ నుండి అనేక మందికి క్రీడల పోటీలకు సహాయ సహకారాలు అందించామని తెలిపారు. మనీషా ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగి ధృఢ సంకల్పంతో విజయం సాధించాలని ఆకాంక్షించారు. అనంతరం భారతరత్న ఏపిజె అబ్దుల్‌కలాం జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వరరావు, క్లబ్ సెక్రటరీ అబ్బూరి రమేష్, కోశాధికారి మరికంటి రాంగోపాల్, ఐదో వార్డు కౌన్సిలర్ మాదినేని సునీత, జిల్లా క్యాబినెట్ జాయింట్ సెక్రటరీ లగడపాటి ప్రభాకర్‌రావు, జీఎస్టీ కోఆర్డినేటర్ వుండ్రు శ్యామ్‌బాబు, జోన్ చైర్మన్ పెనుగొండ ఉపేందర్‌రావు, క్లబ్ సభ్యులు చింతోజు నాగేశ్వరరావు, మాదినేని దుర్గాప్రసాద్, చెరుకూరి శ్రీనివాసరావు, కొమిరిశెట్టి శ్రీధర్, రాయపూడి నారాయణరావు, రంగా సత్యనారాయణ, వాసవి, గద్దె నీరజ, మడిపల్లి కృష్ణ పాల్గొన్నారు.








## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

### రంగారావును పరామర్శించిన కల్వ సుజాత



వైరా, అక్టోబర్15,(ప్రభాతవార్త): వైరాకు చెందిన ఆర్యవైశ్య ప్రముఖుడు వెంపటి రంగారావు 20 రోజుల క్రితం కారు యాక్సిడెంట్‌తో హైదరాబాద్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నాడు. మంగళవారం నిమ్స్ హాస్పిటల్‌లో వెంపటి రంగారావును తెలంగాణ ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాత గ్రంధి ప్రవీణ్‌కుమార్‌తో కలిసి ఆమె పరామర్శించారు. అనంతరం డాక్టర్లను కలిసి పరిస్థితిని తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. రంగారావు త్వరగా కోలుకోవాలని ఆమె ఆకాంక్షించారు. అనంతరం కుటుంబ సభ్యులతో మాట్లాడారు.

# జన జాతరకు నీరాజనం





కారేపల్లి,అక్టోబర్ 15, ప్రభాతవార్త : దసరా సందర్భంగా కారేపల్లి మండలం ఉసిరికాయలపల్లిలో కొలువై ఉన్న శ్రీ కోట మైసమ్మ తల్లి దేవాలయం వద్ద శనివారం ప్రారంభమైన జాతర 2వ రోజు ఆదివారం ఘనంగా కొనసాగింది. 3వ జాతర సోమవారం జాతరకు భక్తులు పోటెత్తారు. ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించుకోవడానికి భక్తులు క్యూ కట్టారు. తెలంగాణ రాష్ట్రంలోని పలు జిల్లాల నుండి ప్రతి ఏటా ఈ జాతరకు వేల సంఖ్యలో భక్తులు తరలివచ్చి శ్రీ కోట మైసమ్మ తల్లిని దర్శించుకొని, మొక్కులు చెల్లించుకోవడం ఆనవాయితీ. అదే విధంగా ఈ సంవత్సరం కూడా శని, ఆది, సోమవారాల్లో వేలాది మంది భక్తులు అమ్మవారిని దర్శించుకొని, ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. వాహనాల పూజలకు ఈ దేవాలయం ప్రసిద్ధి చెందింది. రాత్రింబవళ్ళు కొనసాగే ఈ జాతరలో వేలాది మంది భక్తులు ఇప్పటికే తమ వాహనాలకు పూజలు చేయించారు. జాతరకు వచ్చిన యువతీ యువకులు, పిల్లలు జాతర అంతా కలియ తిరుగుతూ, రకరకాల దుకాణాలలో తమకు నచ్చిన బూరెలు ఊదుకుంటూ జాతరలో ఏర్పాటు చేసిన రంగుల రాట్నాలపై కూర్చుని సరదాగా తిరుగుతూ సంతోషంతో జాలీగా గడిపారు. ఈ సందర్భంగా ఆలయ ట్రస్ట్ చైర్మన్ పర్సా పట్టాభి రామారావు మాట్లాడుతూ... జాతర ఇంకా 3రోజుల పాటు కొనసాగుతుందని,జాతరకు వచ్చే భక్తులకు అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు. కాగా జాతరలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా రూరల్ సీఐ బబి తిరుపతిరెడ్డి, కారేపల్లి ఎస్ఐ ఎన్ రాజారాంలు భద్రతా ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్నారు

### గొర్రెల సహకార సొసైటీ అధ్యక్షులుగా కంపసాటి శివ ఏకగ్రీవ ఎన్నిక



కొణిజర్ల,అక్టోబర్ 15,, ప్రభాతవార్త : మండల పరిధిలో గల చిన్న మునగాల గ్రామంలో శ్రీ వెంకటేశ్వర గొర్రెల సహకార సొసైటీ ఎన్నికలు జిల్లా గొర్రెల సహకారం సంఘం ఎన్నికల అధికారి శ్రీధర్ ఆధ్వర్యంలో మంగళవారం జరిగినవి. ఇట్టి ఎన్నికలలో సంఘం అధ్యక్షులుగా కంపసాటి శివ, ప్రధాన కార్యదర్శిగా పరిటాల భద్రయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకోగా, వారితో పాటు డైరెక్టర్స్‌గా గమిడి నరేష్, పురం శేషయ్య, మర్రి గోపయ్య, పగడాల లక్ష్మీ, మర్రి వెంకటమ్మలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా చిన్న మునగాల గొర్రెల సంఘం అధ్యక్షులుగా ఎన్నికైన కంపసాటి శివ మాట్లాడుతూ... యాదవులకు గత పాలకులు ఇచ్చిన హామీల అమలు కోసం యాదవులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటాలు చేస్తూ యాదవులను ఆర్థికంగా, రాజకీయంగా, విద్యాపరంగా చైతన్యాభివృద్ధి చెందేలా ఇతరత్రా ప్రజా సమస్యల పరిష్కారానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని నాపై నమ్మకం, ప్రేమతో ఎన్నుకున్న యాదవులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ యాదవులు, సంఘం నాయకులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### బాణాసంచా దుకాణాల అనుమతి కోసం ధరఖాస్తు చేసుకోవాలి...

కారేపల్లి,అక్టోబర్ 15, ప్రభాతవార్త : దీపావళి పండుగ సందర్భంగా సింగరేణి మండలంలో బాణాసంచా దుకాణాలు పెట్టుకోదలచిన వ్యాపారులు ఈ నెల 25వ తేదీ సాయంత్రం లోపు పోలీస్ కమిషనర్ కార్యాలయానికి సంబంధిత పత్రాలతో ధరఖాస్తు చేసుకొని అనుమతి పొందాలని కారేపల్లిర్ల రూరల్ సీఐ తిరుపతిరెడ్డి, ఎస్సై ఎన్ రాజారాంలు అన్నారు. కారేపల్లిలో మంగళవారం వారు మాట్లాడుతూ... దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేసే బాణాసంచా దుకాణాలలో వ్యాపారులు నియమ నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని పేర్కొన్నారు. పోలీస్ శాఖ, పంచాయితీ శాఖలు నిర్దేశించిన ప్రదేశంలో మాత్రమే అనుమతితో దుకాణాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. బాణాసంచా విక్రయించే వ్యాపారులతో పాటు, టపాకాయలు కాల్చే ప్రజలు కూడా తగిన జాగ్రత్తలు పాటించాలని తెలిపారు.



ధరఖాసఉతో పాటు ఎతః 5, ఫామ్, సెల్ఫ్ అఫిడవిట్, చలానా రిసిప్ట్, ఆధార్ కార్డు, ఫోటో జతపరచి పోలీస్ కమిషనర్ కార్యాలయంలో అందజేయాల్సి ఉంటుందన్నారు. అనుమతి లేకుండా బాణాసంచా నిల్వ చేసినా తయారు చేసిన చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. దీపావళి సందర్భంగా ఎటువంటి ప్రమాదాలు జరగకుండా బాణాసంచా విక్రయదారులు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

### 4వ రోజు ఘనంగా కొనసాగిన జాతర

కారేపల్లి, అక్టోబర్ 15, ప్రభాతవార్త : ఉసిరికాయలపల్లిలో కొలువై ఉన్న శ్రీ కోట మైసమ్మ తల్లి దేవాలయం వద్ద శనివారం ప్రారంభమైన జాతర 4వ రోజు మంగళవారం ఘనంగా కొనసాగింది. అమ్మవారిని దర్శించుకోవడానికి భక్తులు క్యూ కట్టారు. తెలంగాణ రాష్ట్రంలోని పలు జిల్లాల నుండి ప్రతి ఏటా ఈ జాతరకు వేల సంఖ్యలో భక్తులు తరలివచ్చి శ్రీ కోట మైసమ్మ తల్లిని దర్శించుకొని, మొక్కులు చెల్లించుకోవడం ఆనవాయితీ. అదే విధంగా ఈ సంవత్సరం కూడా శని, ఆది, సోమవారాల్లో వేలాది మంది భక్తులు అమ్మవారిని దర్శించుకొని, ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. వాహనాల పూజలకు ఈ దేవాలయం ప్రసిద్ధి చెందింది. రాత్రింబవళ్ళు కొనసాగే ఈ జాతరలో వేలాది మంది భక్తులు ఇప్పటికే తమ వాహనాలకు పూజలు చేయించారు. జాతరకు వచ్చిన యువతీ యువకులు, పిల్లలు జాతర అంతా కలియ తిరుగుతూ, రకరకాల దుకాణాలలో తమకు నచ్చిన బూరెలు ఊదుకుంటూ రంగుల రాట్నాలపై కూర్చుని సరదాగా తిరుగుతూ సంతోషంతో జాలీగా గడిపారు. ఆలయ ట్రస్ట్ చైర్మన్ పర్సా పట్టాభి రామారావు మాట్లాడుతూ... జాతర ఇంకా 3రోజుల పాటు కొనసాగుతుందని,జాతరకు వచ్చే భక్తులకు అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు. కాగా జాతరలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా రూరల్ సీఐ బబి తిరుపతిరెడ్డి, కారేపల్లి ఎస్ఐ ఎన్ రాజారాంలు భద్రతా ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్నారు.

### విద్యా వ్యవస్థను నిర్లక్ష్యం చేస్తున్న ప్రభుత్వం
#### ఫీజు రియంబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలి

తిరుమలగిరి 15 ప్రభాతవార్త విద్యా వ్యవస్థను రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేస్తుందని ప్రగతి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎర్ర నాగయ్య, కరస్పాండెంట్ కోట కొమురయ్య ఆరోపించారు. మంగళవారం పట్టణ కేంద్రంలోని కళాశాల గేట్‌కు తాళం వేసి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం కళాశాల డైరెక్టర్లు రావుల నర్సయ్య, సంకేపల్లి నరోత్తంరెడ్డితో కలిసి మాట్లాడారు. గత మూడేళ్లుగా కళాశాలలకు ప్రభుత్వం ఫీజు రియంబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించడం లేదన్నారు. దీంతో కళాశాల నిర్వహణ ఇబ్బందిగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. పెండింగ్‌లో ఉన్న ఫీజు రియంబర్స్‌మెంట్ బకాయిలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం నేటికి విద్యాశాఖ మంత్రిని నియమించకపోవడం సరికాదన్నారు. విద్యారంగ సమస్యల పరిష్కారంలో ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణి తగదని పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఫీజు రియంబర్స్‌మెంట్ బకాయిలు, విద్యార్థుల స్కాలర్‌షిప్‌లు విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు వెలుగు సైదులు, సత్యనారాయణ, శ్రీనివాస్, సుధాకర్, కిరణ్, ఓంకార్, కృష్ణ, యాకయ్య, వెంకన్న, సత్యం, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక సమస్యల పరిష్కారమే ధ్యేయం

### ఎన్నికల హామీల అమలుకు కృషి

**ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్**

*సత్తుపల్లి, అక్టోబర్ 15, ప్రభాతవార్త:*

కార్మిక సమస్యల పరిష్కారమే మా ధ్యేయమని, ఎన్నికల హామీల అమలుకు కృషి చేస్తానని కొత్తగూడెం సింగరేణి ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ అన్నారు. సత్తుపల్లిలోని జేవీఆర్ ఓసి నందు కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్‌అధ్యక్షతన ఫిట్ సెక్రటరీ రామారావు ఆధ్వర్యంలో మంగళవారం ఏర్పాటు చేసిన గేట్ మీటింగ్‌లో ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర కనీస వేతన సలహా మండలి చైర్మన్, ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐఎన్‌టియుసి హామీలను



రాష్ట్ర ప్రభుత్వం సహాయ, సహకారాలతో తప్పకుండా నెరవేరుస్తామని, త్వరలోనే ఉద్యోగులకు పెర్క్స్ మీద ఐ.టి మాఫీ మరియు సొంత ఇంటి పథకంపై ప్రభుత్వ పెద్దలలో మాట్లాడి సహకారం చేస్తామని తెలిపారు. 135 ఏళ్ల సింగరేణి చరిత్రలో ఎన్నడూ లేని విధంగా కాంగ్రెస్ ప్రజా పాలనలో ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఉప ముఖ్యమంత్రి వర్యులు భట్టి విక్రమార్క, రెవెన్యూ శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, మరియు ఐటి పరిశ్రమలశాఖ మంత్రి వర్యులు శ్రీధర్ బాబుల



కృషి ఫలితంగా మొట్ట మొదటిసారి సింగరేణి లాభాల్లో ఒప్పంద (కాంట్రాక్ట్) కార్మికులకు రూ. 5000 లు ఇవ్వాలని చారిత్రాత్మకమైన నిర్ణయం తీసుకుందని హర్షం వ్యక్తం చేశ్తారు. సింగరేణి కార్మిక హక్కుల కోసం నిరంతరం పోరాడుతామని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తప్పకుండా నెరవేర్చుతామన్నారు. నూతన బొగ్గు గనుల ప్రారంభం, ఉద్యోగ కల్పన, అనుబంధ సంస్థల ప్రారంభానికి ఐఎన్‌టియుసి ఎల్లప్పుడు కృషి చేస్తుందని, రాష్ట్రంలో వివిధ పరిశ్రమలలో ఉన్న కోటి ఇరవై లక్షల మంది కాంట్రాక్ట్ కార్మికుల వేతన పెంపు కోసం ఐ.ఎల్.ఓ తో పలు మార్లు సమావేశం నిర్వహించామని త్వరలోనే శాస్త్రీయ పరంగా కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ కార్మికుల వేతనాలను పెంచుతామన్నారు. అనంతరం ఆయన కార్మికుల సమస్యలపై సింగరేణి కొత్తగూడెం ఏరియా జనరల్ సెక్రటరీ ఎం. షాలెం రాజును కలిసి చర్చించారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టియుసి సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ నరసింహారెడ్డి, జనరల్ సెక్రటరీ ఆల్బర్ట్, క్యాంపెయిన్ ఇంచార్జి వికాస్‌కుమార్, కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ పీతంబరం, టిప్పర్స్ అండ్ లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు రావి నాగేశ్వరరావు, గౌస్, భూషణం, యూనియన్ నాయకులు చెన్నకేశవరావు, భట్టి విక్రమార్క, తీగల క్రాంతి కుమార్, నాగ ప్రకాష్,, బాలాజీ, నాగేశ్వరరావు, కాసర్ల సమ్మయ్య, ప్రసన్న, సీతారామరాజు, కోటి, పొట్టి, కిరణ్, రషీద్, లింగమూర్తి, సత్య కుమార్, రఫీ, అంబ్రోస్, అశోక్, గాలి వెంకటేశ్వర్లు, చంద్రశేఖర్, తిరుమలరావు, మున్వర్ ఖాన్, షక్రిబాబు, చాంద్, రాము, మురళీ, కట్ట కృష్ణ, కిషన్‌రావు, సుదర్శన్, ఐవిరెడ్డి, రాజు, రామేష్, బాలకృష్ణ, మోహన్, రవిబాబు, మిక్కిలి వెంకటేశ్వర్లు, రవి శంకర్, కిషన్‌రావు, రాజు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### జనక్ ప్రసాద్‌ను సన్మానించిన కార్మికులు :

కాంగ్రెస్ ప్రజా పాలనలో సింగరేణి చరిత్రలోనే ఎన్నడూ లేని విధంగా మొట్ట మొదటి సారి కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ కార్మికులకు లాభాల వాటా నుండి రూ. 5 వేలు బోనస్ ఇప్పించిన సందర్భంగా సత్తుపల్లి కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ కార్మికులు, సెక్యూరిటీ సిబ్బంది ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్‌ను శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు.

## పుల్లయ్య బంజర్‌లో కోలాహలంగా బతుకమ్మల ఊరేగింపు



*కల్లూరు, అక్టోబర్ 15, ప్రభాతవార్త*

మండల పరిధిలోని పుల్లయ్య బంజర్ గ్రామంలో మంగళవారం బతుకమ్మ వేడుకల ముగింపు సందర్భంగా ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున మహిళలు పాల్గొని గ్రామ పురవీధులలో కోలాట నృత్యాలతో, డప్పు వాయిద్యాలతో సందడి చేశారు. బతుకమ్మల ఊరేగింపుతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొనగా, ఊరేగింపును తిలకించేందుకు పెద్ద ఎత్తున గ్రామస్థులు తరలివచ్చారు. తెలంగాణ సిద్ధ గ్రూప్ స్వామి ఆధ్వర్యంలో జరిగిన ఈ కోలాట వేడుకల్లో మహిళలు రమ, కరుణ, లక్ష్మి, పి. వెంకటమ్మ, జక్క అంజమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మెట్ట ఆంజనేయ స్వామి ఆలయంలో పూజలు



*సత్తుపల్లి,, అక్టోబర్ 15, ప్రభాతవార్త:*

సత్తుపల్లి పట్టణంలోని ఎన్టీఆర్ నగర్ సమీపంలో వేంచేసి యున్న శ్రీ మెట్ట ఆంజనేయస్వామి ఆలయంలో ఆలయ కమిటీ అధ్యక్షులు మల్లూరి అంకం రాజు ఆధ్వర్యంలో మంగళవారం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. చుట్టు ప్రక్కల గ్రామాలవారు పెద్ద ఎత్తున హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా టీవిఎన్ ప్రదీప్‌కుమార్ రెడ్డి రజిత, మేఘన లు మహా అన్నదాన కార్యక్రమానికి ఆర్థిక సాయం అందజేయగా, కమిటీ అధ్యక్షులు, సభ్యుల ఆధ్వర్యంలో భక్తులకు అన్నప్రసాదాలను అందజేశారు.

# విద్యార్థులు అబ్దుల్ కలాంను ఆదర్శంగా తీసుకోవాలి

*నకిరేకల్ 15 ప్రభాతవార్త*

లక్ష్య సాధనకు పేదరికం అడ్డుకాదని సంకల్పం బలం ఉంటే దేశ అత్యున్నత పదవిని సైతం అధిష్టించవచ్చని ఇందుకు మాజీ రాష్ట్రపతి, భారత రత్న డా.ఏపిజె అబ్దుల్ కలాం జీవితమే ఉదాహరణ అని ప్రభుత్వ డిగ్రీ కళాశాల నకిరేకల్ ప్రధానాచార్యులు డా.బెల్లి యాదయ్య అన్నారు. మంగళవారం ప్రపంచ విద్యార్థి దినోత్సవం మరియు అబ్దుల్ కలాం జయంతిని పురస్కరించుకొని కళాశాల ఐక్యూఏసి విభాగం ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమానికి అధ్యక్షత వహించి డా.బెల్లి యాదయ్య మాట్లాడారు. ఆచార్యుడిగా, శాస్త్రవేత్తగా, రాష్ట్రపతిగా అబ్దుల్ కలాం విద్యార్థుల ఎదుగుదలే లక్ష్యం చేసుకున్నాడని విద్యార్థుల మేధాసంపత్తిని దేశం ఎదుర్కోంటున్న సమస్యలన్నిటికి పరిష్కారం చూపగలదని భావించాడని ప్రధానాచార్యులు అబ్దుల్ కలాం భావుకతను విద్యార్థులకు గుర్తు చేశారు. తను జీవించిన కాలంలో లౌకికవాద రాజకీయ వేత్తగా, వైజ్ఞానిక మూర్తిగా, వ్యక్తి వికాస గ్రంథం రచయితగా అబ్దుల్ కలాం ప్రపంచం చేత గుర్తింపబడడం వల్లనే ఆయన జన్మదినాన్ని ఐక్యరాజ్య సమితి విద్యార్థి దినోత్సవంగా పాటిస్తుందని కలాంను స్ఫూర్తిగా తీసుకొని చదువును కొనసాగిస్తామని విద్యార్థులు తమ స్పందనలో తెలిపారు.




**సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూర్**

## గ్రామ దీపికలకు శ్రీనిధి రికవరీలు,ఋణాలపై అవగాహన



*కల్లూరు, అక్టోబర్ 15, ప్రభాతవార్త*

కల్లూరు ఉపోదయ మండల మహిళా సమాఖ్య నందు ఎంవి. పురం క్లస్టర్ పరిధిలో గ్రామ దీపికలకు శ్రీనిధి రికవరీలు, శ్రీనిధి ఋణాలు మంజూరు గురించి శ్రీనిధి రీజనల్ మేనేజర్ రవీందర్ నాయక్, ఏపిఎం వెంకట రామారావు మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో గ్రామ దీపికలు, సీసీలు తదితరులు పాల్గొన్నారు.

## పడమట లోకవరంలో బతుకమ్మ సంబరాలు - పాల్గొన్న ఎమ్మెల్యే రాగమయి



*కల్లూరు, అక్టోబర్ 15, ప్రభాతవార్త*

కల్లూరు మండల పరిధిలోని పడమ లోకవరంలో మంగళవారం బతుకమ్మ సంబరాల ముగింపు సందర్భంగా ఊరేగింపు కార్యక్రమంలో సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాగమయి గ్రామ ప్రజలతో కలిసి ఊరేగింపు కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం కళ్యాణపు పెద్ద వెంకటేశ్వరరావు దంపతుల



గృహంలో ఎమ్మెల్యేను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గ్రామ నాయకులకు, కార్యకర్తలకు విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్లూరు ఎఎంసి చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, సీనియర్ నాయకులు పసుమర్తి చందర్‌రావు, కుసునూరి బాల నాగేశ్వరరావు, కళ్యాణపు వెంకటేశ్వర్‌రావు, వెంకటరెడ్డి, వై. వెంకటరెడ్డి, పుచ్చకాయల శ్రీనివాసరావు, తుమ్మలపల్లి వెంగళరావు, గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## 47 రోజులుగా బాటసారుల ఆకలిని తీరుస్తూ...

*నార్కట్‌పల్లి, అక్టోబర్ 15 ప్రభాతవార్త*

ఆనాథలకు, నిరుపేదలకు, బాటసారులకు ఆకలి తీర్చాలనే సంకల్పంతో ప్రారంభించిన పట్టణ కేంద్రానికి చెందిన మనం స్వచ్ఛంద జేవా సంస్థ గత 47 రోజులుగా ప్రతిరోజు మధ్యాహ్నం బాటసారులు, నిరుపేదల ఆకలిని తమ సొంత నిధులు, దాతల సహకారంతో తీరుస్తూ అందరి మన్నలను పొందుతుంది. మంగళవారం చిట్యాల రవిచంద్ర-ఉషల కుమార్తె చిట్యాల చైత్రిక పుట్టినరోజు సందర్భంగా 100 మంది నిరుపేదలకు నిస్సహాయులకు బాటసారులకు అన్నదానం చేశారు.

# వరిలో ఆకుఎండు తెగులుపట్ల అప్రమత్తంగా ఉండాలి

## వరిపొలాల క్షేత్ర పరిశీలనలో ఏవో వాణి

*కూసుమంచి, అక్టోబర్ 15 (ప్రభాతవార్త) :*

ప్రస్తుత వాతావరణ పరిస్థితులలో వరిపైరులో వస్తున్న బాక్టీరియా, ఆకుఎండు తెగులు నివారణపట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని మండల వ్యవసాయ అధికారిణి రామడుగు వాణి అన్నారు. మంగళవారం మండలంలోని దుబ్బతండా, ఎర్రగడ్డతండా, కొత్తూరు, గైగొళ్లపల్లి గ్రామాలలో వరి పంటలను ఆమె రైతులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మారుతున్న వాతావరణ పరిస్థితుల దృష్ట్యా, వర్షాలు కురవడం, పగటిపూట ఉబ్బ వాతావరణ కారణంగా వరిలో బ్యాక్టీరియా ఆకుఎండుతెగులు ఆశిస్తున్నట్లు గమనించడం జరిగిందన్నారు. ఈ తెగులు ఆశించినప్పుడు ఆకులపైన పసుపు రంగు మచ్చలు ఏర్పడి అంచులవెంబడి అలల మాదిరిగా ఎండిపోవడం జరుగుతుందన్నారు. ఈ తెగులు ఆశించడం గమనించిన వెంటనే రైతులు వరిలో నత్రజని ఎరువు వేయడం నిలిపివేయాలని సూచించారు. ఈ తెగులు పూర్తిగా





నివారించడానికి ఏమందులు లేవన్నారు. ఈ తెగులు లక్షణాలు తొలిదశలో గమనించినట్లయితే కొంతవ్యాప్తిని నివారించడానికి ప్లాంటమైసిన్ లేదా పోషమైసిన్ 0.2గ్రా,లేదా అగ్రిమైసిన్ 0.4గ్రా లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలని సూచించారు. పూతదశలో ఉన్నప్పుడు కాపర్ శిలీంద్రనాశినులను పిచికారీ చేయరాదనీ, ముఖ్యంగా ఈ తెగులు సమగ్ర యాజమాన్య చర్యలలో భాగంగా ఆఖరి దఫాగా పొటాష్ ఎరువును (15నుంచి 20 కిలోలు ఎకరానికి) వర్షాలు తగ్గిన తరువాత వేయాలన్నారు. పొలంలో పాతనీరు తీసి కొత్త నీరు పెట్టడం చేపట్టాలని, అలా చేస్తే ఈ తెగులు కొంత వరకు అరికట్టవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో పాలేరు క్లస్టర్ ఏఈవో మానస, రైతులు పాల్గొన్నారు.

# మత్స్యకారుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం: ఫిషరీస్ ఏడీఏ

## మండలపరిధి మత్స్యరైతులకు చేపపిల్లల పంపిణీ

*కూసుమంచి, అక్టోబర్ 15 (ప్రభాతవార్త) :*

తెలంగాణ ప్రభుత్వం మత్స్యకారుల సంక్షేమమే ధ్యేయమే లక్ష్యంగా పనిచేస్తుందని మత్స్యశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ శివప్రసాద్ అన్నారు. మంగళవారం కూసుమంచి మండల పరిధిలోని చెరువులు, కుంటలలో ప్రభుత్వం అందజేస్తున్న చేపపిల్లలను సొసైటీ సభ్యులకు సొసైటీ ప్రెసిడెంట్ మామిడి వెంకటేశ్వర్లు, ఎంపీడీవో, ఎంపీవోల సమక్షంలో మండలపరిషత్ కార్యాలయం ఆవరణంలో అందజేశారు. ఈ సందర్భంగా ఫిషరీస్ ఏడీఏ శివప్రసాద్ మాట్లాడుతూ మండల పరిధిలో చిన్న కుంటలు 31 గుర్తించామన్నారు. వాటికోసం





363000చేపపిల్లలు, పెద్ద చెరువులను 7 గుర్తించామని, వాటికోసం 3లక్షల పిల్లలను సొసైటీ సభ్యులకు అందజేశామన్నారు. రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా డీఎఫ్‌సీఎస్ ప్రెసిడెంట్ మామిడి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రభుత్వం మత్స్యరైతులకోసం ఎంతో కృషిచేస్తుందన్నారు. రైతులు, సొసైటీల సభ్యులు సమన్వయంతో చేపపిల్లలను చెరువులలో వదిలి మంచి దిగుబడి పొంది, ఆర్థిక వృద్ధి సాధించాలన్నారు. ఎంపీడీవో వేణుగోపాలరెడ్డి మాట్లాడుతూ మత్స్యరైతుల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. అనంతరం రైతులకు చేపపిల్లలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ చాముండేశ్వరి, సొసైటీ సభ్యులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# సూర్యనారాయణ జీవితం ఆదర్శం



*పెనుబల్లి, అక్టోబర్ 15, ప్రభాతవార్త*

తాను నమ్మిన సిద్ధాంతం కోసం కమ్యూనిజానికి కట్టుబడి, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషిచేసిన చలమాల సూర్యనారాయణ జీవితం ఆదర్శనీయమని సిపిఎం జిల్లా కమిటి కార్యదర్శి వర్గ సభ్యులు భూక్య వీరభద్రం అన్నారు. వీయం. బంజర్ సిపిఎం కార్యాలయంలో చలమాల సూర్యనారాయణ 42వ వర్ధంతి మండల కార్యదర్శి గాయం తిరుపతిరావు అధ్యక్షతన జరిగింది. ముందుగా చలమాల సూర్యనారాయణ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వీరభద్రం మాట్లాడుతూ కమ్యూనిజం, ఎర్రజెండా కనుమరుగవుతోందని, బూర్జువా శక్తుల, మతతత్వ శక్తుల ప్రచారాలను ఎండగడుతూ నేడు అనేక దేశాలలో కమ్యూనిస్టులు అధికారంలోకి వస్తున్నారని ఈ సందర్భంగా పేర్కొన్నారు. సమాజ మార్పు కోసం పేదల పట్ల అంకితభావంతో పనిచేసే వారిని అణిచివేసేందుకు పాలకులు పలు రకాలుగా వేధిస్తున్నారని, అందుకు ప్రొఫెసర్ సాయిబాబా జీవితమే నిదర్శనమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మన్మోహన్ సింగ్ ప్రధానిగా ఉన్న సందర్భంలో ప్రభుత్వం పదవుల్లో చేరాలని సిపిఎం కోరినందుకు వ్యతిరేకిస్తూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ఉమ్మడి ప్రణాళికలతో అటవీహక్కుల చట్టం, ఉపాధి హామీ చట్టం ఏర్పాటు చేసి అమలుచేయించామని సిపిఎం



జిల్లా కమిటి సభ్యులు మాదినేని రమేష్ అన్నారు. పోడు చేసుకుంటున్న గిరిజనులకు పది ఎకరాల వరకు పట్టాలు ఇవ్వాలని, అటవీహక్కుల చట్టంలో ఉన్నప్పటికీ ఆచరణలో అమలుచేయడం లేదన్నారు. గిరిజనేతరులకు పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ వర్ధంతి సభలో పౌరహక్కుల సంఘం జిల్లా నాయకులు కాటినేని శ్రీనివాసరావు, సిపిఎం జిల్లా కమిటి సభ్యులు చలమాల విఠల్‌రావు, రిటైర్డ్ ఉపాధ్యాయులు గోపిశెట్టి వెంకటేశ్వరరావు, తాండ్ర రాజేశ్వరరావు, వేముల రవికుమార్, సురేష్, పంతంగి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.




**నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం**

## నేటి మంత్రి పొంగులేటి పర్యటనను జయప్రదం చేయండి

*నేలకొండపల్లి, అక్టోబర్ 15 ప్రభాతవార్త:*



ఈ నెల 16వ తేదీన నేలకొండపల్లి పర్యటనకు విచ్చేయనున్న రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచారశాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పర్యటనను జయప్రదం చేయాలని నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు పిలుపు నిచ్చారు. మంగళవారం నేలకొండపల్లి నందు పత్రికా విలేకరులతో వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు మాట్లాడుతూ ఉదయం 10గంటలకు స్దానిక భక్తరామదాసు ఆడిటోరియం నందు లబ్దిదారులకు కళ్యాణలక్ష్మీ, సిఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులను మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అందచేస్తారని ఆయన చెప్పారు. అలాగే, గీతకార్మికులకు కాటమయ్య రక్ష కిట్లను మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పంపిణీ చేస్తారని ఆయన చెప్పారు. అంతేకాక, ప్రభుత్వ పాఠశాల విద్యార్థినులకు సైకిళ్ళను పంపిణీ చేస్తారని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో లబ్దిదారులు, ప్రజలు, కాంగ్రేస్ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## ప్రమాదవశాత్తు చెరువులో పడి బాలుడు మృతి



*నేలకొండపల్లి, అక్టోబర్ 15 ప్రభాతవార్త:*

చెరువుమాధారం గ్రామంకు చెందిన ధనావత్ గోపి (14) అనే బాలుడు మంగళవారం ప్రమాదవశాత్తు చెరువులో పడి మృతి చెందాడు. ఈ మృతి సమాచారం తెలుసుకున్న స్దానికులు చెరువులో గాలించి బాలుడి మృతదేహంను బయటకు తీసారు. నేలకొండపల్లి పోలీసులు కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నారు.

## 16 నుండి 19 వరకు సయ్యద్ లతీఫ్ ఉల్లా షా ఖాద్రి ఉర్సు ఉత్సవాలు

*నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త*

నల్గొండ పట్టణంలోని సయ్యద్ లతీఫ్ ఉల్లా షా ఖాద్రి ఉర్సు ఉత్సవాలపై మంగళవారం ఆయన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్‌తో కలిసి జిల్లా అధికారులతో కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో సమీక్షించారు. ఉర్సు ఉత్సవాలు గతంలో కంటే ఇంకా బాగా నిర్వహించేలా ప్రణాళికతో ముందుకెళ్లాలని జిల్లా కలెక్టర్ అన్నారు. ఉత్సవాల సందర్భంగా ప్రజలకు ఏలాంటి ఇబ్బంది కలగకూడదన్నారు. ఉత్సవాలకు వచ్చే ప్రజలకు అవసరమైన తాగునీరు, శానిటేషన్ వంటి అన్ని సౌకర్యాలు కల్పించాలన్నారు. 16న ఉర్సు ఉత్సవాలు ప్రారంభమవుతాయని 17న గంధం ఊరేగింపు ఉంటుందని చెప్పారు. ఉత్సవాల సందర్భంగా ఏలాంటి సంఘటనలు జరగకుండా శాంతియుతంగా ఉత్సవాలు జరిగేలా చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులతో కోరారు. ఆర్డివో డిఎస్పీలు ఉత్సవాలను పర్యవేక్షించాలని చెప్పారు. ఉర్సు ఉత్సవాలు జరిగే చోట తాగునీరు, శానిటేషన్‌ను నల్గొండ మున్సిపల్ కమిషనర్, జిల్లా పంచాయతీ అధికారి, మిషన్ భగీరథ ఎస్ఈలు ఏర్పాటు చేయాలని చెప్పారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ సయ్యద్ లతీఫ్ ఉల్లా షా ఖాద్రి ఉర్సు ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించేందుకు అవసరమైన బందోబస్తు ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఇందుకు గాను సంబంధిత అధికారులు అన్ని అంశాలపై సమగ్రంగా చర్చించి ఉత్సవాలను ప్రశాంతంగా, శాంతియుతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు.

# సాఫ్ట్ వేర్ ఉద్యోగాలు లేక మధనపడుతున్న యువత

## బెట్టింగ్‌లు, వ్యసనాలకు భానిసలవుతున్న వైనం

## నమ్మకంలేని చదువులతో మధ్యతరగతి కుటుంబాలు రోడ్లపాలు

## ఎడ్యుకేషన్ లోన్‌లకు అధికవడ్డీలు చెల్లించలేక ఇక్కట్లు

*దమ్మపేట రూరల్ ,అక్టోబర్ 15 ప్రభాతవార్త :*

" చదువురాని వాడవని దిగులుచెందకు – మనిషి మదిలోని మమతలేని చదువులెందుకు ..? " అన్నాడు ఆనాడు ఓ మహాకవి. అలాగే " చదువుకున్న చదువులకు తగిన ఉపాధి అవకాశాలు కల్పించలేనప్పుడు చదివిన చదువులు ఏమి కావాలి " అంటున్నారు ఈ నాటి యువత. అందరూ డిగ్రీలు, పిజిలు చదువకుంటూ పోతే సాఫ్ట్‌వేర్ లు పరిస్థితి బాగుందనే ఆలోచనలతో కరోనా కంటే ముందు అందరూ సాఫ్ట్‌వేర్ చదువులకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చారు. కరోనా పుణ్యమా అంటూ సాఫ్ట్‌వేర్ ఉద్యోగులందరిని సంబందిత కంపెనీలు వారి వారి స్వంత గ్రామాలకు పంపించి వేశారు. దీంతో సాఫ్ట్‌వేర్ కంపెనీలన్నీ ఖాళీలయ్యాయి. ఆ సమయంలో ప్రతి ఒక్కరూ వర్క్‌ఫ్రమ్ హోమ్ అంటూ ఇంటి దగ్గరనుండే తమ తమ విధులను నిర్వహించారు. ఆ తర్వాత విద్యాసంవత్సరం నుండి ఎక్కువగా సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలలో రిక్రూట్‌మెంట్ జరిగిందిలేదు. వందకు పదిశాతాన్నే ఉద్యోగులుగా తీసుకున్నారు. 2020లో కరోనా వచ్చిన తర్వాత విద్యాసంవత్సరంలో ఏ ఒక్కరూ కూడా సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలు చేపట్టలేదనే విమర్శలు యువతలో ఉన్నాయి. 2022-23 విద్యాసంవత్సరంలో సాఫ్ట్‌వేర్ లో డిగ్రీ పూర్తి చేసినవారికి స్థానికంగా ఉద్యోగ అవకాశాలు లేకపోవడంతో దాదాపుగా 10నుండి 15 లక్షల యువత విదేశాలకు ఎం.ఎస్ చేసేందుకు వెళ్ళినట్లు కొందరు యువత చర్చించుకుంటున్నారు. అరకొరగా విదేశాల్లో చదువుకుంటూ ఉపాధి అవకాశాలు పొందినవారు చాలా తక్కువగా ఉన్నారు. అక్కడ కూడా ఉద్యోగ అవకాశాలు లేక పార్ట్‌టైం ఉపాధి లభించకపోవడంతో స్వదేశానికి రాలేక విదేశాల్లో ఉండలేక, చేసిన అప్పులు ఎలా తీర్చాలో అర్ధగాక నానా అవస్థలు ఎదుర్కొంటున్నట్లు సమాచారం. విదేశాలకు ఎం ఎస్ చేయడానికి వెళ్ళాలంటే బ్యాంక్ బ్యాలెన్స్ తప్పనిసరిగ్గా 40 లక్షల రూపాయలు చూపాల్సి ఉంటుంది. అందుకోసం ఏదేని ప్రైవేట్ బ్యాంకులలో ఎడ్యుకేషన్ లోన్స్ తీసుకొని వెళతారు. తీరా అక్కడకు చేరుకున్నాక ఆ విద్యార్థి పరిస్థితి దారుణంగా గోచరిస్తుంది. ఇదిలా ఉంటే స్థానికంగా ఉన్న రాష్ట్రంలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగాల కోసం చదువులు పూర్తి చేసుకొని ఇంట్లోనే మ్రగ్గిపోతున్న యువత ఎందరో చెప్పనవసరం లేదు. ఒక్కో విద్యా సంవత్సరానికి అన్ని విద్యాసంస్థల నుండి దాదాపుగా లక్షల్లో యువత బయటకు వచ్చే పరిస్తితి. మరి ఎంతమంది యువతకు ఉద్యోగావకాశాలు సక్రమంగా వస్తున్నాయనేది ప్రశ్నార్ధకం. ప్రతి ఇంటిలో ఒక సాఫ్ట్‌వేర్ ఉండాలనేది ఆ తల్లిదండ్రుల గొప్ప కల. దానిని నెరవేర్చుకోవడానికి ఆ కుటుంభం ఎన్ని కష్టాలను భరిస్తూ, తన బిడ్డలు ఉన్నతంగా చదువుకోవాలనే ఆశయాన్ని చేరుకుంటుంది. అందుకోసం పేరున్న విద్యాసంస్థలు, యూనివర్శిటిలు ఇలా ఒక్కటేమిటి ఎన్నింటినో పరిశోధన చేసిన తర్వాత గాని అప్పులు చేసి సాఫ్ట్‌వేర్ చదువులకోసం పట్టణాలకు పంపించడం చూస్తుంటాము. చివరకు బిటెక్ పూర్తి చేసుకొని వస్తున్నాడనుకున్న యువత నిరాశతో ఇల్లు చేరితే ఏ తల్లిదండ్రులకైనా ఎంతటి నిరాశ మిగులుతుందో అనుభవించిన ఆ కుటుంభాలకే అర్ధమవుతుంది. ఒక ప్రక్కన పెరిగిపోతున్న బ్యాంకు అప్పులు, మరొక ప్రక్కన ఉద్యోగంలేని చేతికి వచ్చిన యువకులు నిరాశతో దర్శనమిస్తుంటే ఏమి చేయాలో తెలియని అయోమయ పరిస్థితి. అందుకే యువత చెడు వ్యసనాలకు భానిసలవుతున్నారని కొందరు తల్లిదండ్రులు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. ఒక్కసారిగా సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలు లేక , వచ్చినవాటిలో ఆర్డర్ కాఫీ ఇవ్వక యువత నరకయాతన అనుభవిస్తున్నారని తల్లిదండ్రులు గగ్గోలు పెడుతున్నారు.

**ప్రభుత్వం సాఫ్ట్‌వేర్ కంపెనీలను తీసుకు రావాలి:..........................**

సాఫ్ట్‌వేర్ రంగంలో అత్యున్నత స్థానం ప్రపంచ దేశాలలో అమెరికా సాధిస్తే, భారత దేశంలో మాత్రం మన హైదరాబాద్ కే ప్రథమస్థానం ఉన్నట్లు కొన్ని పరిశీలనలో తేటతెల్లమయ్యింది. అటువంటి హైదరాబాద్ మహానగరంలో తెలంగాణ బిడ్డలకే సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలు లేక విలవిల లాడుతుంటే ప్రజా పాలకులు ఏంచేస్తున్నారని యువత ప్రశ్నిస్తోంది. గతంలో ఉన్న కొన్ని ప్రభుత్వాలు అమెరికా వంటి సంపన్నదేశాలతో కమిట్‌మెంట్‌లు చేసుకొని మహానగరానికి సాఫ్ట్‌వేర్ లను తయారుచేసిందని గుర్తుంచుకోవాలని యువత కోరుతోంది. తాము చదువుకున్న చదువులకు, ఉద్యోగావకాశాలకు పొంతన లేనప్పటికీ ఏ ఉద్యోగమైనా పర్వాలేదు అని సరిపెట్టుకుంటున్నాగానీ అదికూడా లేక పోతే చదివిన చదువులకు ఎక్కడ విలువ ఉందని యువత ప్రశ్నిస్తుంది. జీవితంలో సగం వయస్సు చదువులకు గడిపితే మరికొంత సమయాన్ని ఐనా ఉద్యోగంతో గడపడానికి ప్రభుత్వం సహకరించడం లేదని యువత గందరగోళంలో ఉన్నారు. అందువల్ల చెడు వ్యసనాలకు భానిసలుగా మారుతున్నారు. దాంతో వారి వారి బంగారు భవిష్యత్తు చీకటి లో కమ్ముకుపోవాల్సిందేనా...? ఈ పర్యవసనాలకు కారకులెవరు..? యువతకు ఉద్యోగాలు కల్పించకుండా వీధిన పడేస్తుందెవరు...? ఈ ప్రశ్నలకు సమాధానం ఎవరు ఇస్తారు.ప్రభుత్వం సాఫ్ట్ వేర్ కంపెనీలను తీసుకురావాలని యువత కోరుతున్నారు.

# నియోజకవర్గంలో మరో డయాలసిస్ కేంద్రం


**- నేడు పాల్వంచ ప్రభుత్వ ఆస్పత్రిలో ప్రారంభించనున్న ఎమ్మెల్యే**

**- ఫలించిన కూనంనేని కృషి**

**- డయాలసిస్ రోగులకు తీరనున్న కష్టాలు**

*కొత్తగూడెం, అక్టోబర్ 15 - ప్రభాతవార్త:*

కొత్తగూడెం ప్రధాన ఆస్పత్రితో పాటు పాల్వంచ ప్రభుత్వ ఆస్పత్రిలో మరో డయాలసిస్ కేంద్రం ఏర్పాటుకు సిద్ధమైంది. కొత్తగూడెం ప్రభుత్వ





ఆస్పత్రిలో ఉన్న పది మిషన్లు అందుబాటులో ఉండగా పాల్వంచ ప్రభుత్వ ఆస్పత్రిలో మరో ఐదు మిషన్లు అందుబాటులోకి రానున్నాయి. రోగుల సంఖ్యకు అనుగుణంగా మిషన్లు అందుబాటులో లేకపోవడంతో రోగులు అత్యవసర డయాలసిస్ రోగులు ఇల్లెందు, భద్రాచలంతో పాటు ఇతర ప్రాంతాలకు వెళ్తూ ఆర్థికంగా ఇబ్బందులకు గురవుతుండటంతో పాటు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారన్నారు. కొందరు ప్రైవేట్ ఆస్పత్రులను ఆశ్రయించి పెద్ద మొత్తంలో నష్టపోతున్నారు.కొందరు ప్రైవేట్ ఆస్పత్రులను ఆశ్రయించి పెద్ద మొత్తంలో నష్టపోతున్నారు. రోగుల ఇబ్బందులకు గురవుతుండటంతో చలించిన స్థానిక కూనంనేని సాంబశివరావు ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి పాల్వంచకు డయాలసిస్ కేంద్రాన్ని సాధించి పెట్టారు. రూ.40 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన కేంద్రాన్ని బుధవారం కూనంనేని ప్రారంభించనున్నారు. నియోజకవర్గంలో రెండు డయాలసిస్ కేంద్రాలు అందుబాటులోకి రావడంతో రోగులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# జిల్లాకు చేరిన సీఎం కప్ క్రీడాజ్యోతి...

**- పాల్గొన్న ఎమ్మెల్యే, కలెక్టర్, ఎస్పీ, స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్**

*కొత్తగూడెం, అక్టోబర్ 15 - ప్రభాతవార్త:*

విద్యార్థులు, యువత దృష్టిని క్రీడల వైపు మళ్లించి క్రీడా తెలంగాణగా తీర్చిదిద్దడమే ఈ సీఎం కప్ ముఖ్య ఉద్దేశం అని తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి అన్నారు. సీఎంకప్ క్రీడోత్సవాలకు సంబంధించిన క్రీడాజ్యోతి ర్యాలీ మంగళవారం జిల్లాకు చేరుకుంది. ఈ క్రీడాజ్యోతి ర్యాలీకి స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఎస్పీ రోహిత్‌రాజు, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాస్, అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణలు కొత్తగూడెం చలమల శ్రీనివాసరావు మెమోరియల్ పార్కు వద్ద ఘన స్వాగతం పలికారు. అనంతరం జెండా ఊపి టార్చ్ రిలే ర్యాలీని ప్రారంభించారు. ఈ ర్యాలీలో విద్యార్థులు, యువత, క్రీడాకారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి మాట్లాడుతూ... ఈ ర్యాలీ ముఖ్య ఉద్దేశం విద్యార్థులు, యువత దృష్టి క్రీడలపై తీసుకెళ్లి క్రీడా తెలంగాణగా తీర్చిదిద్దడమే ఈ సీఎంకప్ లక్ష్యం అన్నారు. జిల్లాలో క్రీడాకారులకు కావాల్సిన అన్ని సదుపాయాలు కల్పిస్తామన్నారు. గతంలో పెండింగ్‌లో ఉన్న ఇండోర్ స్టేడియం పులన్నీ పూర్తి చేస్తామన్నారు. జిల్లాలో స్పోర్ట్స్ అథారిటీకి సంబంధించి అనువైన స్థలాలు సూచిస్తే క్రీడాకారులకు అన్ని సౌకర్యాలతో క్రీడా మైదానం రూపొందించడానికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తామన్నారు., ఈ సీఎం కప్ ద్వారా ఎంతో మంది మట్టిలో మాణిక్యాలు వెలుగులోకి వస్తారన్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంత క్రీడాకారులను ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టి ఈ అద్భుత అవకాశాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. క్రీడల పట్ల మానసిక ఉల్లాసంతో పాటు పరిపూర్ణ ఆరోగ్యాన్ని కలిగి ఉంటారని అన్నారు. మన జిల్లా నుంచి ప్రపంచ స్థాయిలో రాణించే విధంగా క్రీడాకారులు తయారు కావాలని, ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని యువత సద్వినియోగం చేసుకొని క్రీడల్లో మన రాష్ట్రానికి, మన జిల్లాకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని సూచించారు. జిల్లాలో ఏ మూల చూసినా మంచి అథ్లెటిక్స్ ఉన్నారు అని అన్నారు. ఒక వైపు ఇల్లెందు, భద్రాచలం పవర్ లిఫ్టింగ్‌కు హబ్‌లా ఉన్నాయన్నారు. మన జిల్లాలో మారుమూల ప్రాంతాల్లో కూడా మంచి రోడ్లు ఉన్నాయని, జిల్లాలోని విద్యార్థులు, యువత సైక్లింగ్‌పై కూడా దృష్టి సారించాలన్నారు. అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మాట్లాడుతూ... సీఎం రేవంత్‌రెడ్డి గొప్ప ఆలోచనతో రాష్ట్రాన్ని క్రీడా తెలంగాణగా మార్చేందుకు యువతను క్రీడా రంగం వైపు మళ్లించేందుకు, పాఠశాలలో వ్యాయామ విద్యను ఒక ప్రణాళిక బద్ధంగా తీసుకెళ్లా గ్రామీణ క్రీడలను వెలికి తీసే విధంగా ఈ సీఎం కప్‌ను రూపొందించడం జరిగిందన్నారు. జిల్లా అంటేనే క్రీడాకారుల జిల్లా అని, దేశంలో అత్యధికంగా క్రీడాకారులు ఈ ప్రాంతం నుంచి ఉన్నారని తెలిపారు. జిల్లాను క్రీడాకారంగంలో ముందుకు తీసుకెళ్లే బాధ్యత ఒక క్రీడా ఉపాధ్యాయుడిగా తనపై ఉందని అన్నారు. ఈ ర్యాలీలో డీఎస్పీ రెహమాన్, క్రీడా శాఖ అధికారి పరంధామరెడ్డి, వివిధ క్రీడా సంఘాల క్రీడాకారులు, విద్యార్థులు, ఉద్యోగులు పాల్గొన్నారు.





# రైతులు ఆయిల్ పామ్ పంట సాగు చేయాలి





**రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వరరావు**

**మండలంలోని డొంక రోడ్లు పూర్తి చేసేందుకు రూ.50కోట్లు మంజూరు చేయిస్తాం**

**రఘునాథపాలెం మండలంలోని పలు గ్రామాల్లో పర్యటించి అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల**

**రఘునాథపాలెం, అక్టోబర్ 15, ప్రభాతవార్త:**

గ్రామాల్లోని రైతులు ఆయిల్‌ఫామ్ పంట సాగు చేయాలని రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళిశాఖామాత్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. మంగళవారం మంత్రి రఘునాథపాలెం మండలంలోని గ్రామాల్లో పర్యటించి అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. రఘునాథపాలెం మండలంలో మంత్రి పర్యటించి ఎంజిఎన్ఆర్ఈజిఎస్ నిధులు అంచనా విలువ రూ.31.50లక్షలతో హర్యాతండాలో చేపట్టిన అంతర్గత (8)సి.సి.రోడ్లు, సిసి డ్రైన్ నిర్మాణ పనులకు రూ.33లక్షలతో బద్యాతండలో చేపట్టిన అంతర్గత 7, సిసిరోడ్లు, సిసిడ్రైన్ నిర్మాణ పనులకు రూ.38.50లక్షలతో రాంక్యాతండాలో చేపట్టిన అంతర్గత 10 సి.సి.రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా రాంక్యాతండాలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రజల కోరిక మేరకు హెల్త్ సెంటర్ మంజూరు చేశామని, మంచి స్థలం ఎంపిక చేసుకుని నిర్మాణ పనులు ప్రారంభించాలని తెలిపారు. రాంక్యాతండాలో ఇండ్లు లేని పేదలందరికి ఇందిరమ్మ ఇండ్లను అందిస్తామని, ప్రతి సంక్షేమ పథకాన్ని అర్హులందరికి అందజేస్తామని మంత్రి తెలిపారు. రాబోయే నెలలో మిగిలిన రైతులకు కూడా రుణమాఫీ పూర్తి చేస్తామని తెలిపారు. ప్రతి రైతుకు 2లక్షల రూపాయల రుణమాఫీ తప్పనిసరిగా చేస్తామని అన్నారు. ప్రకృతి వైపరీత్యాల, ఇతర కారణాల వల్ల పంట నష్టం వస్తే రైతులకు పరిహారం అందేలా పంటల భీమా పథకాన్ని ప్రవేశపెడతామన్నారు. రైతుల తరపున పూర్తి స్థాయిలో బీమా సొమ్మును ప్రభుత్వమే చెల్లిస్తుందని మంత్రి తెలిపారు. రఘునాథపాలెం మండలంలో రైతులంతా ఆయిల్‌ఫామ్ సాగు చేయాలని, కూరగాయలు, మిర్చి పంట వేసుకునే రైతులంతా వారి పోలాల్లో ఆయిల్ ఫామ్ మొక్కలు వేస్తే 50వేల రూపాయల సబ్సిడి క్రింద అందిస్తామని, ఆయిల్‌ఫామ్ మొక్కలు డ్రిప్ అంశంలో ప్రభుత్వం సబ్సిడి అందిస్తుందని అన్నారు. అంతర్ పంటల క్రింద కూరగాయలు, ఇతర పంటల సాగు వల్ల 3 సంవత్సరాల వరకు ఆదాయం వస్తుందన్నారు. సంవత్సర కాలంలో రాంక్యా తండాకు సాగర్ నీరు అందించే బాధ్యత తీసుకుంటామని గతంలో పుట్టకోట ప్రాజెక్టు నుంచి పైప్‌లైన్ వేసి మంచినీళ్ల అందించామని, రఘునాథపాలెం మండలంలో 25కోట్లతో నూతన రోడ్లు డ్రైన్లకు మంజూరు చేసామని, మండలంలో అడిగిన అన్ని డొంక రోడ్లకు 50కోట్లు తీసుకుని వస్తానని మంత్రి తెలిపారు. రఘునాథపాలెం మండలంలోనే ఇంటిగ్రేటెడ్ విద్యా సంస్థల నిర్మాణం చేస్తున్నామని అందరూ కలిసిమెలిసి ఉండాలని, పిల్లలను చదివించాలని, పిల్లల చదువుతో మన కుటుంబాలు పేదరికం నుండి శాశ్వతంగా బయటపడతాయని, పిల్లలపై ఎప్పుడూ ఒక కన్నువేసి ఉంచాలని, వాళ్లు ఏం చేస్తున్నారు గమనించాలని, గంజాయి వంటి చెడు అలవాట్లు బారిన పడకుండా కాపాడుకోవాలన్నారు. అనంతరం మంత్రి రాంక్యాతండాలో కల్లుగీత కార్మికులకు కాటమయ్య రక్షక కవచం భద్రత కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ విల్సన్, ఎంపిడిఒ ఆశోక్, పంచాయితీ రాజ్ డిఈయు మహేష్‌బాబు, ఏఈఓ చిరంజీవి, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు దుర్గాప్రసాద్, మార్కెట్ మాజీ చైర్మన్ మానుకొండ రాధాకిషోర్, మండల ఇంచార్జ్ మలీదు జగన్, రాంక్యతండా మాజీ ఎంపిటిసి వెంకన్న, భూక్య లాలు, భీమ, మాజీ ఆత్మ చైర్మన్ బోయినపల్లి లక్ష్మణ్, మల్లేపల్లి మాజీ సర్పంచ్ బండి వెంకన్న, ప్రజా ప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ప్రపంచ స్థాయి గుర్తింపు పొందాలి

**చదువుతో పాటు క్రీడల ప్రాముఖ్యత గుర్తించాలి**

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్**




**ఖమ్మం, అక్టోబర్ 15, ప్రభాతవార్త:**

సీఎం కప్ క్రీడోత్సవాలకు సంబంధించిన క్రీడాజ్యోతి ర్యాలీ మంగళవారం జిల్లాకు చేరుకుంది. ఈ క్రీడా జ్యోతి ర్యాలీని ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియం వద్ద స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డితో కలిసి ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ జెండా ఊపి టార్చ్ రిలే ర్యాలీని ప్రారంభించారు. ఈర్యాలీలో విద్యార్థులు, యువత, క్రీడాకారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు జిల్లా నుంచి ప్రపంచ స్థాయిలో రాణించే విధంగా క్రీడాకారులుగా తయారుకావాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంతో పాటు దేశానికి మంచిపేరు ప్రఖ్యాతులు తేవాలని కలెక్టర్ అన్నారు. గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించేదుకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అవకాశాన్ని అందిపుచ్చుకోవాలని ఆయన తెలిపారు. త్వరలో జరగబోయే సీఎం కప్ పోటీల్లో పట్టణ, మండలం, గ్రామీణ ప్రాంతాల నుంచి ఎక్కువ మంది క్రీడాకారులు పాల్గొనే విధంగా ప్రజల్లో అవగాహన కల్పించేదుకు ఈ క్రీడాజ్యోతి ర్యాలీ ఉపయోగపడుతుందని కలెక్టర్ అన్నారు. విద్యార్థులకు చదువతోపాటు క్రీడలు కూడా ముఖ్యమని క్రీడలపై మక్కువ పెంచుకోవాలని కలెక్టర్ సూచించారు. గ్రామాల్లో మంచి క్రీడా నైపుణ్యం కలవారికి కొదువలేదని, అలాంటి వారు సీఎం కప్ పోటీలను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ అన్నారు.స్పోర్ట్స్ అథారిటి చైర్మన్ శివసేనరెడ్డి మాట్లాడుతూ జిల్లాలో క్రీడాకారులకు అన్ని సౌకర్యాలతో క్రీడా వసతులు రూపొందించడానికి పూర్తి సహకారం అందిస్తామన్నారు. సీఎంకప్ ద్వారా ఎంతో మంది క్రీడాకారులు వెలుగులోకి వస్తారన్నారు. పల్లెల నుంచి ప్రపంచ విజేతలను తయారు చేయటమే లక్ష్యంగా పనిచేస్తామని చైర్మన్ తెలిపారు. తెలంగాణలో ప్రతి పల్లెకు క్రీడా సంస్కృతి వ్యాపించాలని ఆయన అన్నారు. గ్రామ, మండల, జిల్లా సహా రాష్ట్ర స్థాయిలో సీఎం కప్ పోటీలకు రంగం సిద్ధమైందని సీఎం కప్ పోటీల్లో విజేతలుగా నిలిచిన అథ్లెట్లకు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాల్లో క్రీడా రిజర్వేషన్ వర్తింపజేస్తున్నామని చైర్మన్ తెలిపారు. సీఎం కప్ క్రీడా జ్యోతిర్యాలీ 16 రోజుల్లో 33 జిల్లాలు సాగుతుందని, 2023 జాతీయ క్రీడల్లో పతకాలు సాధించిన తెలంగాణ క్రీడాకారులు, ఇటీవల జాతీయ స్థాయి ఫుట్‌బాల్ పోటీల్లో విజేతగా నిలిచిన తెలంగాణ జట్టుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నగదు ప్రోత్సాహకాలు అందించారని చైర్మన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడలు, యువజన అభివృద్ధి అధికారి సునీల్‌రెడ్డి, అధికారులు, కోచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

# సెలవుపై నీటిపారుదల శాఖ ఎస్ఈ

**ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త:**

సెలవుపై నీటి పారుదల శాఖ ఎస్ఈగా పనిచేస్తున్న నరసింహారావును ప్రభుత్వం సెలవుపై పంపినట్లు తెలిసింది. ఆయన స్థానంలో ఈఈగా పనిచేస్తున్న వెంకటేశ్వర్లకు అదనపు బాధ్యతలు అప్పగించారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పాలేరు రిజర్వాయర్ వద్ద ఉన్నఎన్ఎస్‌పికాలువకు గండిపడింది. ఈ గండిని సకాలంలో పూడ్చివడంలో విఫలమయ్యారనే ఆరోపణతో ఎస్ఈ సెలవుపై పంపి ఈఈగా పనిచేస్తున్న వెంకటేశ్వర్లకు అదనపు బాధ్యతలు అప్పగించారు.ఎస్ఈతో పాటు మరో ఇద్దరు అధికారులపై ఇదే విషయంలో వేటు పడే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

## దళిత బంధు యూనిట్లను సద్వినియోగం చేసుకోవాలి

**దళితబంధు యూనిట్ల స్థితిగతులపై సమీక్షించిన జిల్లా కలెక్టర్**

**ఖమ్మం, అక్టోబర్ 15, ప్రభాతవార్త:**






లబ్దిదారులు దళితబంధు యూనిట్లను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లోని ప్రజ్ఞ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మంజూరైన దళితబంధు యూనిట్ల స్థితిగతులపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా.పి.శ్రీజతో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ మాట్లాడుతూ చింతకాని మండలంలో స్యాచురేషన్ పద్ధతిలో 3వేలకు పైగా దళిత బంధు యూనిట్లు మంజూరు చేసుకుని గ్రౌండ్ చేశామని అన్నారు. 800 పైగా దళితబంధు యూనిట్‌లకు రెండో విడత యూనిట్ల గ్రౌండింగ్ త్వరలో చేయనున్నట్లు ఆయన అన్నారు. రెండవ విడతలో మంజూరు చేసిన దళితబంధు యూనిట్‌లను ప్రతి 15 రోజులకు ఒకసారి పరిశీలన చేయాలని, దీనికి సంబంధిత అధికారులకు బాధ్యతలు అప్పగించాలని కలెక్టర్ ఆదేశించారు. మొదటి విడతలో మంజూరు చేసిన దళితబంధు యూనిట్లలో పశు సంవర్ధకశాఖకు సంబంధించిన 492, వ్యవసాయ యంత్రాంగంకు సంబంధించి 223, వాహనాలు 430, ఇతర 242 యూనిట్‌లు డైవర్ట్ కావడం జరిగిందని ఇవి ఎక్కడికి డైవర్ట్ అయ్యాయో గమనించాలని దీనికి గల కారణాలను తెలుసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో ఇంచార్జి ఎస్సి కార్పొరేషన్ ఇడి నవీన్‌బాబు, జిల్లా పశుసంవర్ధక అధికారి డా.వేణు మనోహర్, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, జిల్లా రవాణాధికారి వెంకటరమణ, చింతకాని ఎంపిడిఒ రామయ్య అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల ఆరోగ్యానికి హాని కలిగించొద్దు..!

**మాజీ ఎంపిటీసీ రేవెళ్ళి మమత**

**భూపాలపల్లి రూరల్, అక్టోబర్ 15, ప్రభాతవార్త**

రెస్టారెంట్ నిర్వాహకులు ప్రజల ఆరోగ్యానికి హాని కలిగించడం సరికాదని కాళేశ్వరం గ్రామ మాజీ ఎంపీటీసీ రేవెల్లి మమత-నాగరాజు స్పష్టం చేశారు. జిల్లా కేంద్రంలోని ఫ్యామిలీ రెస్టారెంట్ పై ఫుడ్ స్పెక్టర్కు ఫిర్యాదు చేసినట్లు ఆమె పెర్కొన్నారు. ఈనెల 14వ తేదిన కటుంబ సమేతంగా ఫ్యామిలీ రెస్టారెంట్‌కి వెళితే బిర్యానీతో పాటు ఇచ్చిన సూపు బుడ్డిపోయి ఉందని ఇదేంటని ప్రశ్నిస్తే రెస్టారెంట్ నిర్వాహకులు దురుసుగా మాట్లాడారని మండిపడ్డారు. ఎవరికైనా చెప్పకుండానే అధికారులంతా తమకు అనుకూలంగానే ఉంటారంటూ హేళనగా మట్లాడరని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే లూజ్ వాటరన బాటిలన ఇవ్వకుండా సీల్ వాటర్ బాటిల్ తమ లోగో అమర్చి కస్టమర్లకు విక్రయిస్తూ అదనపు దోపిడి చేస్తున్నారని విమర్శించారు.